ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళ వారం, ఫిబ్రవరి **19, 2008**

నాలుగవ సమావేశము, సంపుటము **2**, సంబరు **1**

సర్వజిత్ నామ సంవత్సర మాఘ శు. **10.**

**TUESDAY, THE 19th FEBRUARY, 2008**

**FOURTH SESSION, VOLUME 2, NO.1**

**30 MAGH, 1929 SE**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – **500 004.**

**LEGISLATURE SECRETARIAT,
PUBLIC GARDENS,
HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| మార్షల్ | : | శ్రీ కె . సత్యనారాయణ రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎన్ . స్వతంత్ర కుమార్ |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
# అధికార నివేదిక

## మంగళ వారం, ఫిబ్రవరి 19, 2008
## విషయ సూచిక

1. సభా కార్యక్రమము :

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు :

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు :

4. సభా సమక్షంలో ఉంచిన పత్రములు :

5. నియమం 311 క్రింద ప్రస్తావించబడిన అంశము :
ఇటీవల కురిసిన వర్షాల మూలంగా రైతులకు కలిగిన భారీ నష్టాల గురించి.

6. గవర్నరు ప్రసంగంపై చర్చ (కొనసాగింపు) :

7. అనుబంధము.

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## మంగళవారం, తేది 19 ఫిబ్రవరి, 2008.

.....

( సభ ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

MR.CHAIRMAN: Question No. 61 (651) is postponed at the request of the Member.

### సభాకార్యక్రమము

శ్రీ కె. దిలీప్ కుమార్ : సార్. We have given Adjournment Motion.

MR.CHAIRMAN: చెరుకు గిట్టుబాటు ధర మీద మీ క్వశ్చనుంది. మీరు క్వశ్చన్ ఎందుకు వేశారు? Are you withdrawing your question or putting the question?

శ్రీ కె. దిలీప్ కుమార్ : ఆ హౌసులో కూడా జరిగింది.

MR.CHAIRMAN: They are not putting their question and the same is withdrawn. ఈ విధంగా హౌసును నడిపించడం కష్టం.

( శ్రీ కె. దిలీప్ కుమార్, హెచ్.ఎ. రెహమాన్, ఆర్. సత్యనారాయణ 'జై తెలంగాణా' అంటూ నినాదాలు ఇవ్వసాగేరు.)

మిస్టర్ ఛైర్మన్ : బయట జనం మన గురించి ఏమనుకుంటున్నారు? మీరు క్వశ్చన్ ఇచ్చారు. దానికి ఒక పద్ధతి ఉంటుంది. మీరు ఉదయం భోజనం చేసి వచ్చారు. ఏమిటి ప్రయారిటీ?

శ్రీ కె. దిలీప్ కుమార్ : ఒకాయన తెలంగాణా ఇష్యూని కాశ్మీర్‌తో పోల్చారు.

శ్రీ బి. కమలాకర రావు : తెలంగాణాలో కూడా చెరుకు సమస్య ఉంది చాలా ముఖ్యమైనది. ఈ చెరుకు గురించి కూడా చర్చించవలసిన అవసరం ఉంది. క్వశ్చనవరు తీసుకుని షుగర్ కేన్ గురించి చర్చించండి.

మిస్టర్ ఛైర్మన్ : చెరుకు మీద చర్చ కావాలంటున్నారు. I want to go ahead with the Question Hour.

శ్రీ గిడుగు పద్మరాజు : దయచేసి ప్రశ్నోత్తరాల సమయం వృథా అయిపోతోంది. రైతాంగ సమస్యల గురించి చర్చించండి.

డా. ఎం.వి. రావు : అనేక విషయాలు మాట్లాడవలసి ఉంది. ఇది పెద్దల సభ. రైతుల సమస్యల గురించి మాట్లాడాలి.

MR.CHAIRMAN: Nothing will go on record.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, సోదరులకు మంచి ఆపర్చ్యూనిటీ ఉంది. ఈవేళ కూడా గవర్నరు గారి ప్రసంగం మీద ధన్యవాదాలు చెప్పే అవకాశం ఉంది. దానిలో చెబితే బాగుంటుంది. వారి వెర్షన్ చక్కగా రికార్డుల్లోకి వెళ్లేలా చేస్తే బాగుంటుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి అనేక సమస్యలు ఉన్నాయి. మేము కూడా చాలా అడ్జర్నుమెంటు మోషన్సు ఇవ్వాల్సి ఉన్నా క్వశ్చనవరు జర గాలనే ఉద్దేశ్యంతో ఇవ్వలేదు. దయచేసి, టిఆర్ఎస్ సభ్యులు క్వశ్చనవరు కంటిన్యూ చేశాక, తర్వాత గవర్నరు గారి ప్రసంగంలో పార్టిసిపేట్ చేయండి. అధ్యక్షులు కూడా వారికి ఎక్కువ సమయం ఇవ్వాలని కోరుతున్నాను. దయచేసి, సభను నడిపించాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఏదైనా కొద్దిగా చెబితే విలువ ఉంటుంది. అందుకే అతి సర్వత్ర వర్జయేత్ అన్నారు.

ఉ. 10.10

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, మా అభిప్రాయంలతో సభ నడపాలని కాదు. ప్రభుత్వ అభిప్రాయం ఏమిటో చెప్పమనండి. మమ్మల్ని ఊరికే మీరు అభిప్రాయం చెప్పండని లేపారనుకోండి... సభ అన్ని అంశాలపైన చర్చ జరగాలి.

శ్రీ డి. రామిరెడ్డి : అధ్యక్షా, దాడి వీరభద్రరావు గారు చెప్పిన అంశాలతో నేను కూడా ఏకీభవి స్తున్నాను. ఈ రోజు గవర్నర్‌గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే అంశంపై మాట్లాడుతూ,ఈ రోజు మీ ఇష్టం వచ్చిన సమయాన్ని టి.ఆర్.ఎస్. సభ్యులకు ఇచ్చి వారిచే మాట్లాడించండి. వారు కో–ఆపరేట్ చేస్తే సభ జరుగుతుంది.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, నేను ప్రతిపక్ష పార్టీల వారిచ్చిన ఒపీనియన్‌ని అభినందిస్తున్నాను. వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మొన్న ఇదే అంశాన్ని వారు చెప్పినప్పుడు, నేను మనస్ఫూర్తిగా వారికి విజ్ఞప్తి చేశాను. తెలంగాణా అంశంలో డిస్‌ప్యూట్ లేదు. You have every right to raise the issue. మీరు ప్రాపర్ ఫోరంని, మంచి అవకాశాన్ని పోగొట్టుకొని, ఈ రకంగా చేయడం వల్ల తెలంగాణా ప్రజలకు న్యాయం చేసిన వారు కారు. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే సమయంలో.....

(అంతరాయం)

నేను మాట్లాడుతున్నాను. I am on my legs. మీ అంశం ఏమిటి, మీకు ఏ రకంగా ప్రభుత్వం ఎట్లా మోసం చేస్తోంది, కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా మోసం చేస్తోందన్న మాట చెప్పారు. Yes it is for the people to decide. ప్రజలకు చెప్పండి. ఇంత బ్రహ్మాండమైన అవకాశం ఇస్తే, ఇంత కంటే మంచి చర్చ ఏమి ఉంటుంది. అపోజిషన్ పార్టీలు మాట్లాడినా మాకు అభ్యంతరం లేదు. చర్చలో పార్టిసిపేట్ చేయండి. Unnecessary గా wasting time. ఛైర్మన్‌గారు మీ ద్వారా మా టి.ఆర్.ఎస్. మిత్రు లను అడుగుతున్నాను. మనం కలిసి పోటీ చేశాము. కండువాలు వేసుకొన్నాం. మీరు వేసుకొన్నారు, మేము కూడా వేసుకొన్నాము. అందరం వేసుకొన్నాం. దాంట్లో వేరే ఏమీ లేదు. ఆ ఇష్యూ మీద ఇంత బ్రహ్మాండమైన ఫోరంలో అవకాశం ఇస్తే మీరు ఇష్యూ మాట్లాడకుండా, ఇష్యూ లేనట్లుగా ఎందుకు బిహేవ్ చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. మీరు అంశం చెప్పుకొడానికి, మేము సైలెంట్ అయ్యా మని, మేము మోసం చేశామని చెప్పండి. You please participate in the discussion.

చెరకు మద్దతు ధర విషయమై రైతులుఈ రోజు ఎంతో ఆందోళనతో ఉన్నారు. మీరు క్వశ్చన్ వేశారు. Let us go into the minimum problems. తెలంగాణా గురించి ఏమి మాట్లాడదలచుకొన్నారో ఈ గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో చెప్పి సమయాన్ని సద్వినియోగం చేసు కోండి. మీరు దయచేసి మాట్లాడండి. Probably I am giving you a right advise and the People of Telangana will appreciate my advise. Kindly adhere to my advice. దయచేసి ఆ మంచి పని చేయండి. మీరు దేనికోసమైతే పోరాడుతున్నారో దానిని హైలైట్ చేసిన వారౌ తారని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. దిలీప్ కుమార్ : తెలంగాణా అంశం కంటే ముఖ్యమైన అంశం ఏమి ఉంది.

శ్రీ డి. శ్రీనివాస్ : దాని గురించే మాట్లాడండి.

MR.CHAIRMAN : I am taking up the Question Hour.

(అంతరాయం)

(జై తెలంగాణా, జై జై తెలంగాణా, We demand Telangana State అంటూ టి.ఆర్.ఎస్. సభ్యులు పలుమార్లు నినాదాలు చేశారు)

**ప్రభుత్వ ప్రతిపాదన**

**ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్ గురించి**

MR.CHAIRMAN ; I am naming these Members. I request the Government to move the motion to suspend them from the service of the House.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ఇది పెద్దల సభ. పెద్దల సభైనా సజావుగా జరుపుకొందాము. గవర్న ర్‌గారి ప్రసంగానికి సంబంధించి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా పలు మార్లు కోరినా, అన్ని పార్టీల అభిప్రాయాలను వారు పరిగణలోకి తీసుకోకుండా సభా కార్యక్రమాలకు అంత రాయం కల్గించే విధంగా తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు చేస్తున్న దానికి బాధపడుతూ, తప్పనిస రి పరిస్థితుల్లో ఈ రిజొల్యూషన్ మూవ్ చేయాల్సి రావడం దురదృష్టకరంగా భావిస్తున్నాను.

Sir I beg to move:

"That Under Sub Rule2 of Rule 308 of Adhoc Rules of procedure and conduct of business of the Andhra Pradesh Legislative Council the following Members named by the Hon'ble Chairman be suspended from the service of the House for two days i.e. to-day and tomorrow":

Sri K. Dileep Kumar, Sri H.A. Rahaman and Sri R. Satyanarayana"

MR.CHAIRMAN : Motion moved. The question is

"That Under Sub Rule2 of Rule 308 of Adhoc Rules of procedure and conduct of business of the Andhra Pradesh Legislative Council the following Members named by the Hon'ble Chairman be suspended from the service of the House for two days i.e. to-day and tomorrow":

Sri K. Dileep Kumar, Sri H.A. Rahaman and Sri R. Satyanarayana"

(Pause)

The motion was adopted and the Members names were suspended.

MR. CHAIRMAN : You are suspended. Please leave the House.

( జై తెలంగాణా, జై జై తెలంగాణా, We demand Telangana State అంటూ టి.ఆర్.ఎస్. సభ్యులు పలుమార్లు నినాదాలు చేశారు)

(As per the directions of the Hon'ble Chairman, the Secretary, Legislature Secretariat summoned the marshals into the House and they took the suspended members from the House.)

నక్షత్ర గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

Q.No. 61 (651) :

MR. CHAIRMAN : Q.NO. 615 postponed at the request of Member.

చెరుకుకు గిట్టుబాటు ధర

ప్రశ్న నెం. 62 (731)
సర్వశ్రీ ఆర్. సత్యనారాయణ, కపిలవాయి దిలీప్‌కుమార్

గౌ.భారీ పరిశ్రమల, చక్కెర, వాణిజ్య, ఎగుమతుల అభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలో చెరకు ధరను ఇతర రాష్ట్రాలతో అంటే ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, కర్నాటక రాష్ట్రాలతో పోల్చినపుడు చాలా తక్కువగా వున్న విషయం వాస్తవమేనా :

ఆ) అయితే, అందుకుగల కారణాలు ఏమిటి?

ఇ) చెరకుకు గిట్టుబాటు ధరను సమకూర్చేందుకు తీసుకొంటున్న చర్యలు ఏమిటి ?

భారీ పరిశ్రమల, చక్కెర, వాణిజ్య, ఎగుమతుల అభివృద్ధి శాఖ మంత్రి (డా. జె. గీతారెడ్డి )

అ) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, కర్నాటక వంటి ఇతర రాష్ట్రాలతో పోల్చి చూసినట్లయితే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో చెరకు ధర తక్కువగా లేదు.

తులనాత్మక పట్టిక ఈ క్రింది విధంగా ఉంది.

మెట్రిక్ టన్ను ఒక్కింటికి (మొత్తం రూ.లలో)

| వరుస సంఖ్య | రాష్ట్రం | 9 శాతం చక్కెర రికవరిపై ఎస్.ఎం.పి. | చెరకు ధర స్థాయి |
|---|---|---|---|
| 1. | ఆంధ్రప్రదేశ్ | 811.80 | 930 - 1230 |
| 2. | గుజరాత్ | 811.80 | 847.80-1063 |
| 3. | కర్నాటక | 811.80 | 811.80-1090 |
| 4. | మహారాష్ట్ర | 811.80 | 811.80-1189 |
| 5. | ఉత్తరప్రదేశ్ | 811.80 | 1250 - 1300* |

ఉ. 10.20

ఆ. మరియు ఇ. లకు సమాధానం చెరుకుకు గిట్టుబాటు ధరను సమకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కింది చర్యలు తీసుకుంది.

1. తేది. 16.07.2007 న జరిగిన సమావేశంలో చట్టపరమైన కనీస ధరను మెట్రిక్ టన్ను ఒకింటికి రూ. 1250 గా నిర్ణయించడానికి న్యూ ఢిల్లీలోని వ్యవసాయ పరమైన ఖర్చులు, ధరల కమిషన్‌కు సిఫారసు చేయడమయింది.
2. 1992007 తేదీ గల లేఖ ద్వారా మెట్రిక్ టన్ను ఒక్కింటికి కనీసం రూ.1250 లకు పెంచవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడమయింది.
3. మెట్రిక్ టన్ను ఒక్కింటికి రూ.60 ల కొనుగోలు పన్ను నంతటిని చెరకు రైతు లకు చెల్లించాలని ఉత్తర్వు చేయడమయింది. ఇది సుమారు రూ.90 కోట్ల వరకూ ఉంటుంది.
4. గత సంవత్సరం ధరను చెల్లించవలసిందిగా చక్కెర ఫ్యాక్టరీ యాజమాన్యాలకు సూచించబడింది.
5. రాష్ట్రంలోని సహకార చక్కెర ఫ్యాక్టరీలను పునరుద్ధరించడమయింది. రూ.266. 00 కోట్ల మొత్తంతో ఆధునికీకరణ, కో–జనరేషనుతో విస్తరణను చేప ట్టడమవుతున్నది.
6. చెరకు ధర బకాయిల చెల్లింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.62.00 కోట్లను విడు దల చేసింది.
7. ఒప్పందం లేని రైతుల శ్రేయస్సు కొరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.6.50 కోట్లను పంచదార దిగుబడి నష్టం నివారించడానికి చెరకు క్ర షింగు నిమిత్తం కేటా యించడమయింది.
8. బెల్లం రైతులకు కనీసం రాబడి పొందడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఏపి మార్క్ ఫెడ్ ద్వారా 34000 క్వింటాల్సు బెల్లంను కొనుగోలు చేసింది.
9. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా చెరకు రైతులు పండించిన చెరకు మొత్తాన్ని సకాలంలో గానుగాడవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం ఆదే శించింది.

ఆ విధంగా, రైతుల ప్రయోజనాలను సంరక్షించడానికి చెరకుకు గిట్టుబాటు ధరను చెల్లించడా నికి సాధ్యమైనన్ని చర్యలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్నది.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, చెరుకు రైతు చాలా ఇబ్బందులలో ఉన్నాడు. ఈ మధ్య ఫిబ్రవరి 1 వ తేదీన శంకరంపేట మండలంలో చెరుకు రైతు తోటకు నిప్పంటుకుని ఆ మండలంలో ఆత్మహత్య చేసుకోడానికి ప్రయత్నం చేసిన విషయం ప్రభుత్వానికి తెలుసు. ఈ రోజు మీరిచ్చిన సమా చారం ప్రకారం కొంచెం తేడాలు కనిపిస్తున్నాయని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. కర్ణాటక, గుజరా త్, మహారాష్ట్రలలో మాకు ఉన్నటువంటి సమాచారాన్ని బట్టి చెరుకు ధర రూ.1200 దాటి ఉంది. ఉత్తరప్రదేశ్‌లో రూ.1300 ఉంది. Of course, subject to the court litigation హర్యానాలో రూ.1350, పంజాబులో రూ.1100, గుజరాత్‌లో రూ.1400 నుంచి రూ.1600 వరకూ అమ్ముతు

న్నారు. అక్కడ బోర్డరులో రూ.1600 లకు ఇస్తున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి సమస్య కనీస ధర ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇంత వరకూ నిర్ణయించలేదు. హైకోర్టులో స్టే ఆర్డరు ఉందనే విషయం మీద ధర నిర్ణయించలేదు. కాని సుప్రీం కోర్టు సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ మినిమం ప్రైస్‌ను ఫిక్స్ చేయవలసి వచ్చిందనేటటువంటి ఉత్తర్వులు జారీ చేయడం కరక్టేనా? దాని ప్రకారంగా హైకోర్టులో ఉన్నటువంటి స్టేను వెకేట్ చేయించవచ్చు. దాని మీద ఆ స్టే వెకేట్ చేయడానికి మీరు ప్రయత్నం చేస్తారా? స్టేను వెకేట్ చేయించి, ధర ఇంత అని నిర్ణయం తీసుకున్నట్లయితే బాగుంటుంది. రైతును దృష్టిలో పెట్టుకుని స్వామినాథన్ కమిషను రిపోర్టు ప్రకారం సుమారుగా రూ.1500 కనీస మద్దతు ధరగా రికమెండ్ చేశారు కేంద్ర ప్రభుత్వానికి. రేపు దాని నిర్ణయం రావచ్చు. దాని ప్రకారం మీరు షుగర్ ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్లతో మాట్లాడినట్లయితే, చాలా సంతోషం. మిమ్మల్ని అభినందిస్తున్నాను. కాని ఉన్నదానిని మరి కొంచెం సీరియస్‌గా తీసుకుని, రైతుల ఇంట్రె స్టును దృష్టిలో పెట్టుకుని చేయాలి. షుగర్ ఫ్యాక్టరీల పరిస్థితి అప్పుడు బాగుంటుంది. స్పిరిట్, ఆల్కహాల్, విద్యుత్ ఉత్పాదన ద్వారా వారికి మేలు చేస్తాయి. వాటిని దృష్టిలో పెట్టుకుని రూ.1500 లకు ధర నిర్ణయించడానికి మీరు తగిన చర్యలు తీసుకుంటారా? అదే విధంగా కేంద్ర ప్రభుత్వం వారు రూ.811.80 నిర్ణయం చేసింది. కాని రికవరీ శాతం 8.05% గా ఉంటే దానిని 9% గా మార్చారు. దాని వల్ల రైతుకు టన్నుకు రూ.50 నష్టం తప్ప లాభం వచ్చే పరిస్థితి లేదు. కేంద్రం నిర్ణయించిన ధరలో డిఫెక్టు ఉంది. మీరు స్టే లెవెల్లో కేంద్ర ప్రభుత్వానికి రిప్రజెంట్ చేయాలి. ఆ రికవరీని మార్చమని చెప్పాలి. లేకపోతే, ఆ రేటు వచ్చే పరిస్థితి ఉండదు కాబట్టి, మంత్రి గారిని తమ ద్వారా ఆ విధంగా చేయవలసిందిగా అడుగుతున్నాను. ఇప్పుడు షుగర్ ఫ్యాక్టరీల మేనేజ్‌మెంట్సు అన్నిటితో మీరు కూర్చుని మాట్లాడి, రేటు రూ.1500 లకు ఫిక్సు చేయడానికి తగిన చర్యలు తీసుకుంటారా?

శ్రీమతి జె. గీతా రెడ్డి: చాలా సంతోషం. ఎందుకంటే ఇది చాలా ముఖ్యమైన విషయం. ప్రశ్నను నేను స్వాగతిస్తున్నాను. చిన్న శంకరం పేటను గురించి వారు చెప్పారు. మాకు అక్కడ నుంచి వచ్చిన ఇన్ఫర్మేషను ఏమిటంటే, రైతు బెల్లం కాచడం చేస్తున్నపుడు యాక్సిడెంటల్‌గా రైతు అందులో పడ్డాడు. గిజ్జిర్భిట్ట జ్భి ట్ఛుటౌ౩ , ఆయనకు 50 శాతం కాలింది. మేము ఆయనకు రూ.10 వేలు కాంపెన్సేషన్ ఇచ్చి, కమిటీ నిర్ధారణ చేశాక ఆయనకు ఇంకా ట్రీట్‌మెంటుకు కూడా డబ్బు ఇస్తాము. I hope he will be all right. కాబట్టి, ఇక్కడేమైనా సమస్యలు ఉంటే ఇమీడియెట్‌గా యాక్షను తీసుకుంటాము.

తర్వాత మరి రేట్సు డిఫరెంటుగా ఉన్నాయన్నారు. వారు ఎక్కడ నుంచి ఫిగర్సు తెచ్చారో తెలియజేయాలి. We are immediately taking action on the problems. నేను తెచ్చిన ఫిగర్సు మీకు తీసుకువచ్చి చూపించడం జరిగింది. ఇందులో డిఫరెన్సెస్ ఉన్నాయి అంటే, వాళ్లు అడిగిన స్టేట్‌మెంట్సు గురించి చెప్పడం జరిగింది. ఇందులో ఉన్నది గుజరాత్ రేటు. అది నేను వారికి చెప్పడం జరిగింది. This is an authenticated gazette. ఇందులో ఉన్నవి యాక్ట్యువల్ రేట్సు. మేమిక్కడ చూపించడం జరిగింది.

తర్వాత కనీస ధర గురించి మీరేమి చేస్తున్నారని అడిగేరు. దానిని కోర్టులో వెకేట్ చేయించాలి అని అన్నారు. Sir, I feel that these rates are very accurate and the same were shown. కనీస ధర అనగానే, it becomes statutory price of the MSP. అది కాలేదు. కనీస

ధర అని వారు అంటున్నారు. అర్ధం చేసుకుని, స్టేట్ ఎడ్వయిజరీ ప్రైస్ అని ఉంటుంది. ఇంకా స్టే ఇవ్వడం లేదు. This is a prerogative of the state. మన వద్ద గతంలో ముందు ఇచ్చారు. That is not a statutory right. కాబట్టి, ఆ రోజు కేసిపి షుగర్సు విషయం గవర్నమెంటు కోర్టుకు తీసుకు రావడం జరిగింది. కోర్టులో చాలా కాలం ఉంది. సుప్రీం కోర్టు నుంచి మళ్లీ హైకోర్టుకు వచ్చింది. అక్కడ వాళ్లు స్టే వెకేట్ చేయించాలి అన్నారు. మేము ఆ ప్రయత్నంలోనే ఉన్నాము. అడ్వకేట్ జనరల్ ఒపీనియన్ కూడా తీసుకోవడం జరిగింది. అది మేము వెకేట్ చేయించి, ఒకవేళ స్టేట్ ఎడ్వయిజరీ కమిటీ ప్రైస్ ఇచ్చిందనుకోండి, మళ్లీ వాళ్లు మనని కోర్టుకు తీసుకువెళ్లే అవకాశాలు ఉన్నాయి. Because statutory powers are not with us. స్టాట్యుటరి పవర్సు మనకు లేవు. ఆ పవర్సు మనకు కావాలంటే, We have to have an amendment of the act through the legislative body. ఆ విధంగా చేసిన తర్వాతనే మనం ఎడ్వయిజరీ కమిటీకి ఇచ్చి, డిక్లేర్ చేస్తే బాగుంటుంది. ఇంతకు ముందు చేస్తే, కేసు కథ ముందుకే వస్తుంది. మళ్లీ కెసిపి లాగా ఎవరో మమ్మల్ని కోర్టుకు తీసుకువెడతారు. So that is one of the answers to the question.

స్వామినాధన్ కమిటీ గురించి వారు అడుగుతున్నారు. ఆ విషయాలన్నీ మేము పరిశీలించవ లసి ఉంది. ఇంకో విషయం నేను చెబుతున్నాను. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు మేము ముందే లెటర్ రాశాము. మా వద్ద లెటర్సు కూడా ఉన్నాయి. అందులో మేము చెప్పిందేమిటంటే, రూ.1250 ఇవ్వాలని ఒకటి, కమిషనర్ ఫర్ అగ్రికల్చర్ కాస్ట్ వన్ ప్రైసెస్‌కు ఇచ్చాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండి యాకు రాయడం జరిగింది. వారికి తప్పకుండా రూ.1250 ఇవ్వాలని లిఖిత పూర్వకంగా ఇచ్చినా గానీ ఇంకా ఏమైనా మీకు ఆధారాలు కావాలంటే, నా వద్ద ఉన్నాయి. ఆ ప్రయత్నాలు ముందు నుంచే జరు గుతున్నాయి. రికవరీ రేటు 8.5% అన్నారు. రికవరీ రేటు 9% వచ్చింది. మీరు చెప్పిందీ అంతే వచ్చింది. అలాగే రూ.811.80 యాజమాన్యం ఇచ్చే విధంగా ప్రయత్నం ముమ్మరం ప్రభుత్వం చేసింది. క్రషింగ్ సీజన్ గురించి చాలా ముమ్మరంగా ప్రయత్నం చేస్తున్నాము. దాదాపు నవంబరు నుంచి ఈ ప్రయత్నాలు మొదలు పెట్టాము. వాళ్లే చేశారంటే ధరలు బాగా పడిపోయాయి, ఎందుకు, కారణాలు ఏమిటి? చెరుకు బాగా పండింది కదా అంటున్నారు. మళ్లీ ఒకసారి చెబుతున్నాను. ఇంతకు ముందు కూడా చెప్పడం జరిగింది. పంటలు బాగా పండేయి. ధరలు బాగా పెరిగాయి.

మ.10.30

ఈసారి వర్షాలు బాగా వచ్చాయి, పంటలు బాగా పండినాయి, ధరలు బాగా పెరిగినందుకు లాస్ట్‌టైమ్ ఒక 30 శాతం ఎక్కువ విస్తీర్ణంలో పంట వేసుకొని, దానికి ధర, గ్లట్ వచ్చేసి, ఇది రాష్ట్ర వ్యాప్తంగా కాదు, గౌరవసభ్యులకు బాగా తెలుసు. దేశవ్యాప్తంగా ఇదే సమస్య వుంది. ప్రపంచ వ్యాప్తంగా కూడా there is a glut from the Brazil side. బ్రెజిల్‌లో పండించిన షుగరంతా వరల్డ్ మార్కెట్‌లో కూడా గ్లట్ చేయించడం. ఇది ఒక్క మన ఆంధ్ర రాష్ట్రంలోనే జరుగుతున్న విషయం కాదని మరొకసారి ఈ సభకు తెలియజేస్తూ, అయినా కూడా అలాగని మేము ఊరుకోలేదు. మా ప్రయత్నాలు మేము చేస్తూ. ఎన్నో మీటింగ్స్ మేనేజ్‌మెంట్ వారితో పెట్టుకోవడం జరిగింది. మేనేజ్‌మెంట్ ఏమి చేసిందంటే, ధరలు పడిపోయినవని, మేము రూ.960 కంటే ఎక్కువ ఇవ్వలేమని వాళ్లందరూ చేతులెత్తేశారు. 21st నవంబర్‌న నేను మీటింగ్ పెట్టుకున్నాక రూ.50 పెంచుతామని, ఆ మీటింగ్‌లో తేలింది. అదే కాదు, మీరు ఇంకా పెంచాలని చెప్పి, మేము అందరినీ పట్టుబట్టి

మరొకసారి 27వ తేది నవంబర్‌లో, మరో మీటింగ్ పెట్టుకొని అప్పుడు ఏమి చేశారంటే, Last years price ఇవ్వమని చెప్పాము. Last year price ఇవ్వామంటే, ముఖ్యమంత్రిగారి ఆద్వార్యంలో కూడా డిసెంబర్ 08వ తేదీన మీటింగ్ జరిగితే, last years price ఇస్తామని చెప్పి, 85 percent almost ఒప్పుకున్నాయి.

అంటే మనకు ఉన్న 38 ఫ్యాక్టరీస్‌లో 31 ఫ్యాక్టరీస్ last year price ఇస్తామని ఒప్పుకోవడం జరిగింది. So, అంచెలంచెలుగా ఫేజ్‌మేనర్‌లో మేము కొంచెం సక్సస్ సాధిస్తునే వస్తున్నాం. ఆ తరువాత ఏవైతే ఇవ్వలేమనే పరిస్థితికి వచ్చాయో, అ 7 ఫాక్టరీస్ తెలంగాణ ప్రాంతానికి వర్తించేవి. So, వాళ్లని ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో తీసుకెళ్లి మాట్లాడించినా, మేము రూ.1050 కంటే ఎక్కువ ఇవ్వలేము అని తెలంగాణా ఫ్యాక్టరీస్ అని మొండెచేశాయి, చేతులెత్తేశారు. అందులో ఒక ఫ్యాక్టరీ మెదక్ జిల్లాలో ఉన్నటువంటి ట్రైడెంట్ రూ.907 మాత్రమే ఇస్తానని ఒప్పుకోవడం జరిగింది. 7 ఫ్యాక్టరీస్‌లో కొన్ని రూ.1050 అన్నాయి, ఒక ఫ్యాక్టరీ మాత్రం రూ.900 అన్నది.

ఇలాగా మళ్లీ, మళ్లీ కొంచెం ధరలు పెరిగినాయి, ఒక 15 రోజుల క్రితం రూ.1250 ఉండే ధర కొంచెం రూ.1370కి పెరిగింది. అలాగనిచెప్పి, మళ్లీ ఒకసారి వాళ్లను పిలిపించాం, పిలిపించి సభ్యులకు నేను చెప్పడం ఏమిటంటే, ఒక Marathon session meeting 4.00 గంటలకు మొదలుపెట్టి 9.00 గంటల రాత్రివరకు కూడా అందరినీ మాట్లాడించి, ముఖ్యంగా ఈ తెలంగాణా సైడు యాజమాన్యాలతో మాట్లాడిస్తే. ఒక ట్రైడెంట్ షుగర్ ఫ్యాక్టరీ ఏదైతే రూ.907 ఇస్తుందో, అది ఒక్కటి ఒప్పుకొని, నేను రూ.1050 ఇస్తానన్నది. అంటే ఒకటేసారి, రూ.143 పెంచడం జరిగింది, అక్కడ కూడా మేము కొంచెం సాధించాం. కాని మళ్లీ ఒకసారి ముఖ్యమంత్రిగారి చొరవతో, అన్ని ఫ్యాక్టరీస్‌తో నేను మాట్లాడి, అందరికీ తప్పకుండా మీరు లాస్ట్ ఇయర్ రేటు ఇవ్వాలని చెబితే, almost 6 factories ఒప్పుకున్నాయి. 7th factories కూడా ఒప్పుకుంటుదనే ఆశభావంతో మేము ఉన్నాం. ముఖ్యమంత్రిగారి ఇంటర్‌వెన్షతో తెలంగాణాలో ఉన్నటువంటి ఫాక్టరీస్ కూడా గత, కనీస ధర మేము ఇస్తామని వాళ్లు చెప్పడం జరిగింది.

దీనితోబాటు, మేము పర్చేస్ ట్యాక్స్ కూడా దాదాపు రూ.90 కోట్లు ప్రభుత్వం నుండి వాళ్లకే ఫార్మర్స్ ఇచ్చేటట్లు చేస్తున్నాం. ఇప్పుడు ఎందుకు సార్ ఇవి ఈ పరిస్థితికి దిగిపోయినాయి. రాజకీయం నేను చేయదలచుకోలేదు. రైతల మీద నేను రాజకీయం చేయదలచుకోలేదు. ఈ రోజు మా జిల్లాకే వెళ్లి మెదక్, సంగారెడ్డికి వెళ్లి పెద్ద మీటింగ్స్ పెట్టుకుంటామని చెప్పి. ఆ మీటింగ్ ఎంత సక్సస్ అయ్యిందో అందరికీ తెలుసు. హిందూ న్యూస్ పేపర్, అవన్నీ వ్రాసాయి. I would like to say, ఒకప్పుడు మీ హయాంలో ఉండగా, 9 సంవత్సరాలు పాలించి, మీరు చక్కెర ఫ్యాక్టరీస్‌ను నిర్వీర్యంచేసి, మెదక్ లో ఉన్నటువంటి నిజాం షుగర్స్‌నే ప్రయివేటీకరణ చేశారు. అమ్మేశారు, పల్లీ బటాణీలకు అమ్మేశారు సార్, పల్లీలు, బటాణీలు అమ్మినట్లు అమ్మినారు.

(టి.డి.పి నాయకుల నుండి అంతరాయం)

డాక్టర్ (శ్రీమతి) జె. గీతారెడ్డి: ఏమి చేశారు మీరు చెరుకు రైతులకి?

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెప్పడం లేదు, ఉపన్యాసం ఇస్తున్నారు. రైతుల సంగతి చెప్పండి. ఇంకా మా పేరు చెప్పి బ్రతకాలంటే ఏలాగండి. మీరు చేసేవేవో చెప్పండి.

(అంతరాయం)

డాక్టర్ (శ్రీమతి) జె. గీతారెడ్డిః నా ఆన్సర్ కంప్లీట్ కాలేదు. నేను మా జిల్లాకు వెళ్లినప్పుడు. నేను మాజిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రినండి. నేను చెరుకు మంత్రిని సార్.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డిః మీరు జిల్లాకు కాదమ్మా, మీరు రాష్ట్రానికి మంత్రి.

(అంతరాయం)

డాక్టర్ (శ్రీమతి) జె. గీతారెడ్డిః OK, నిజాం షుగర్స్‌ను అమ్మింది ఎవరు. నిజాం షుగర్స్ గురించి ఇంత పెద్ద హౌస్ కమిటీ పడింది, దాని గురించి ఇంత జరుగుతావుంది. I have to tell the facts.

(ప్రతిపక్షనాయకులచే అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావుః మీకు చేతనైతే రద్దు చేయండి. స్వాదీనం చేసుకోండి. మీకు చేతకాదు, మీరూ పొల్యూట్ అయిపోయారు. మీరు పొల్యూట్ అయిపోయారు కాబట్టే, దానిని స్వాదీనం చేసుకోలేకపోతున్నారు.

డాక్టర్ (శ్రీమతి) జె.గీతారెడ్డిః మీరు చేసినతప్పు, తప్పుకాదనడం చాలా పొరపాటది.

(ప్రతిపక్ష నాయకులచే అంతరాయం)

డాక్టర్ (శ్రీమతి) జె.గీతారెడ్డిః ఒక్క నిజాంషుగర్స్ కాదు, 7 ఫ్యాక్టరీలను అమ్మేశారు సార్.

(ప్రతిపక్ష నాయకులచే అంతరాయం)

డాక్టర్ (శ్రీమతి) జె.గీతారెడ్డి ః 7 ఫ్యాక్టరీలను అమ్మేసిన విషయం నేను చెపుతున్నాను. న్యాయపరంగా ఏది చేయాలో సభ్యులకు తప్పకుండా చేస్తాము. న్యాయపరంగా what ever the legal opinion తప్పకుండా చేస్తాం.

(అంతరాయం)

డాక్టర్ (శ్రీమతి) జె.గీతారెడ్డిః అధ్యక్షా, It is under legal opinion, లీగల్ ఒపీనియన్‌కి వెళ్లింది. లీగల్ ఒపీనియన్ వచ్చిన తరువాత ఏదైనా జవాబు చెప్పగలుగుతాము. మధ్యలో అడిగితే ఎలా సార్. ఇది పెద్దల సభ, పెద్దల సభలో గౌరవసభ్యులకు అన్నీ తెలుసు.

(అంతరాయం)

ఉ.10.40

సార్ ఇప్పుడు మేం ఏం చేశామంటే సైక్లికల్‌గా వీళ్లు ఇలాంటి సమస్యలు తట్టుకుంటారు అని చెప్పి మేం, ఏం చేశామంటే వీళ్ల సమస్యలు వచ్చినప్పుడు నిలదొక్కుకోవాలి అని మోడ్రనైజేషన్, కో-జనరేషన్ అండ్ ఎక్స్‌పాన్షన్‌కు వెళ్లి Government of India నుంచి నిధులు కేటాయించుకుంటున్నాం. అది వచ్చిందంటే వాళ్లు నిలుపుకుంటారు తప్ప ఇంక ఎకనామీకి వెళ్లమని చెబుతున్నాం, బిస్లరీస్ పెట్టుకోమని చెబుతున్నాము. Even గవర్నమెంటు ఫ్యాక్టరీస్‌ను కూడా ఆ విధంగా చేసుకోమని చెబుతున్నాం. So, Government is fully seized of the matter ఇది సైక్లికల్‌గా ఉంటుంది. రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దు, రోడ్డున పడొద్దు, వాళ్లను ఆదుకునే ప్రయత్నంలో ప్రభుత్వం ఉంది అని చెప్పి మీకు మరొక్కసారి తెలియజేస్తున్నాను.

శ్రీ డి. వీరభద్రరావు:- State Advisary price అనేది మ్యాండేటరీ కాకపోవడం వల్ల ఈ ప్రాబ్లమ్ వస్తుంది అని చాలా కరెక్టుగా చెప్పారు. దాన్ని మ్యాండేటరీ చేయాల్సిన నెసెసిటీ ఉంది. దాన్ని మ్యాండేటరీ చేయడానికి తగిన ఎనాక్ట్‌మెంటు మీరు తీసుకు వస్తారా?

రెండవది ఇప్పుడు అది మ్యాంఖేటరీ కాకపోవడం వల్ల హైకోర్టులో ఉండే స్టే వెకేట్ చేయడానికి పెద్ద అడ్డం కాదు. సుప్రీం కోర్టులో జడ్జిమెంటు ఉంది. స్టేట్ గవర్నమెంట్సు అడ్వయిజరీ ప్రైస్‌ను అనౌన్సు చెయ్యొచ్చు అనేటువంటి ఉత్త ర్వులు సుప్రీం కోర్టు వారు ఇచ్చారు. దాన్ని మీరు పరిశీలన చేసి ఆ ఉత్తర్వుల ప్రకారంగా ముందు హైకోర్టు తాలూకు స్టే ఆర్డర్సును వెకేట్ చేసుకోవచ్చు. దాన్ని ఎగ్జామిన్ చేసి దయచేసి మీరు తీసుకుంటారా? అదే విధంగా ఇప్పుడు షుగర్ ఫ్యాక్టరీస్‌తో మరొక్కసారి ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేస్తున్నారు, మంచిదే. మరొక్కసారి మీరు ప్రయత్నం చేసి రైతుల తాలూకు ఇంట్రస్టును దృష్టిలో పెట్టుకొని గత సంవత్సరం ఇచ్చినటువంటి రేటునే ఇప్పుడు ఇస్తాం, ఒప్పిస్తున్నాం అని చెబుతున్నారు. అది పెద్ద విశేషమేమీ కాదు. గత సంవత్సరం ఇచ్చినటువంటి రేటూ ఎలాగూ ఇవ్వాలి. అంతకంటే పెంచేటటువంటి ఏర్పాటు మీరు చేస్తారా?

శ్రీ చెన్నాడి సుధాకర్‌రావు :- సార్. కరీంనగర్‌లో ముత్తంపేట షుగర్ ఫ్యాక్టరీలో నిరాహార దీక్ష చేసినప్పుడు ముఖ్యమంత్రిగారి దగ్గరికి వెళ్లి రిప్రజెంటేషన్ ఇచ్చాం. Last year rate ఈ year రేటు ఈ ఇయర్‌లో consider చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు .

MR.CHAIRMAN :- What is your question? Irrespective to the court order whether the Advisory committee prices were fixed? That is the question.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి :- అధ్యక్షా, షుగర్ ఫ్యాక్టరీలు రైతులకు కనీస మద్దతు ధర అంటే లాభసాటి మద్దతు ధర ఇవ్వాలంటే కేవలం చక్కెర మీదనే కాకుండా మరి మన మంత్రిగారు మాట్లాడుతూ కొద్దిగా సబ్జెక్టు టచ్ చేశారు. ఈరోజు స్పిరిట్ తయారు చేయడం వల్ల స్పిరిట్‌ను ఈరోజు ఎథనాల్‌గా కన్వర్టు చేయడం వల్ల ధర పెరిగే అవకాశం ఉంటుంది కాబట్టి మన దగ్గర ఉండే ఎన్ని చక్కెర ఫ్యాక్టరీలలో ఈ యొక్క స్పిరిట్ తయారు చేసే ఏర్పాటు ఉంది . లేనటువంటి వాటిని మరి గుర్తించి ప్రత్యామ్నాయంగా వాటిని డెవలప్ చేయడం వల్లనే రాబోయే రోజులలో కనీసం రైతులు ఎప్పుడు కూడా ఆందోళన చేయకుండా ఉండటం కొరకు ఈ రకమైన ఏర్పాట్లు చేస్తేనే సాధ్యమౌతుంది. మహరాష్ట్రలో కానీ, గుజరాతులో కానీ, ఉత్తర్ ప్రదేశ్‌లో కానీ బాగా మరి ఈ రోజు విత్తనాలు రావడం వల్లనే ఈ రోజు అక్కడ ఉండేటటువంటి ఫ్యాక్టరీలన్నీ కూడా లాభసాటిగా నడుస్తున్నాయి కాబట్టి ఆ రకంగా కన్వర్షన్ చేస్తే బాగుంటుంది, చేయకపోయినా ఇప్పటికైనా ప్రభుత్వం వారితో చేయించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. కమలాకర్‌రావు :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఇచ్చిన జవాబులో రెండు సప్లిమెంటరీసు ఉత్పన్నం అవుతున్నాయి. (1) మనకు సర్టిఫికేటరీ పోరు కొరకు అమెండమెంటు అవసం ఉన్నది, ఆవశ్యకత ఉన్నది అన్నారు, అది తీసు వస్తారా? ఎప్పుడు తీసుకువస్తారు? (2) సెప్టెంబరు 22వ తేదీనాడు మనం రూ.1250/- కొరకు సెంట్రల్ గవర్నమెంటుకు వ్రాశాము. ఇది ఆరు నెలలు అవుతుంది. ఇంకొక సీజన్ వస్తుంది. ఈ ఆరు నెలల వ్యవధిలో మనం ఎలాంటి ప్రయత్నాలు చేశాం ? మనం సెంట్రల్ గవర్నమెంటు నుంచి ఎందుకు పర్మీషన్ తీసుకోలేదు? (3) రూ.1500/- అన్నది స్వామినాథన్‌గారు రికమండేషన్ ఇచ్చిన రికమండేషన్. It is a very very

valuable recommendation. వరి రైతులకు వెయ్యి రూపాయలు అంటున్నాము. చెరుకు6 రైతులకు రూ.1500/- కావలసిన ఆవశ్యకత ఉన్నది.

డా. జె.గీతారెడ్డి :- సార్, మరి గౌరవ సభ్యులు శ్రీ దాడి వీరభద్రరావు గారు మరోసారి అడిగారు . అది ఇందాక మీకు చెప్పానండీ, అది మీరు కూడా ఆక్సెప్ట్ చేస్తున్నారు. దీంట్లో statutary amendment తీసుకురావాలి, పవర్ కావాలని . రైట్ కోర్టులో లీగల్ ఒపీనియన్ తీసుకు వస్తే we can declare but as long as we take the statutary. దాని గురించి ఇప్పుడు మేము ఇప్పుడు ఎగ్జామినేషన్ ఉంది అని తెలియజేస్తున్నాను. మరి షుగర్ ప్రైసెస్ స్వామినాదన్ గారి కమిటీ as against 1500 లకన్నా మేం చెప్పాలంటే Sir, today the sugar prices in the market review also Rs. 1350 ఉన్నాయి. Last year ఇదే టైంలో రూ. 1800 ఉండేది. మరి షుగర్ ప్రైసెసే రూ.1350/- ఉంటే మనం ఏ విధంగా రూ.1500/- ఇప్పించగల్గుతాం. Even last year price ఇప్పించడం also it is a major achievement అని ముఖ్యంగా దాడి వీరభద్రరావు గారికి తెలియజేస్తున్నాను. మీకు నేను బుతాను సార్, మా ఫస్టు మీటింగులో వాళ్లందరు Rs.960/-సే ఇస్తామన్నారు. Rs.960/- నుంచి ఈ రోజు మేం Rs.1170/- కి తేగలిగినామంటే it is a great achievement. వాళ్లందరు తెలంగాణా సైడు కాకుండా అందరూ ముందు ఒప్పుకున్నారు. ఇప్పుడు తెలంగాణా సైడు కూడా ఒప్పుకున్నారు . ప్రైసెస్ పెరిగితే తప్పకుండా పెంచుతారు. ప్రైసెస్ మనకు Rs.1350/- కంటే పెరగడం లేదు. అది కూడా రీసెంటుగా వచ్చినటువంటిది. Cost of production కూడా ఉంటుంది అది కూడా మీరు తెలుసు కదా? తర్వాత అనకాపల్లి we should remember . తర్వాత ఇంకా గౌరవ సభ్యు లు అడిగారు సార్ ఎథనాల్ గురించి నేను చెప్పడం కూడా జరిగింది సార్. We are asking them శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి గారికి thst we are asking them to go for alternatives. అందుకనే ఆ విధంగా నిలదొక్కుకునేందుకే ఇప్పుడు expansion, co-generation and modernisation అంటున్నాం కదా . మన దగ్గర లిస్టు ఉంది. six factories are having ethnol . All factoriesకి ఎథనాల్ ఉంది . కొన్నింటికి కో-జనరేషన్ ఉంది . కో-జనరేషన్ ఒక పది క్యాపిటల్ డిస్టలరీస్ ఉన్నాయి . ఆరు ఎథనాల్ యూనిట్స్ ఉన్నాయి . I would also like to tell the House that I want the name of the company కానీ కొందరు మన దగ్గర వచ్చారు . ఈ యొక్క గవర్నమెంటు షుగర్ ఫ్యాక్టరీసును కూడా మేము బిస్‌లెరీస్ పెడతాము అని చెప్పి వారు వచ్చారు . అందువల్ల మేం మూడు రీజియన్సుకి మూడు బిస్‌లెరీస్ పెట్టే ఒక ఆలోచన కూడా ఉంది అని చెప్పి మీకందరికీ నేను తెలియజేస్తున్నాను. ఈ విధంగా చెరుకు రైతులు ఎలాంటి సమస్యలు వచ్చినా వారికి తట్టుకునే శక్తిని మేం ప్రయత్నం చేస్తున్నాం . సార్, చెరుకు రైతులకు ఏ ప్రభుత్వం చేయలేనిది ఈ ప్రభుత్వం చేస్తున్నాం .

శ్రీ దాడి వీరభద్రరావు :- చెరుకు రేటును పెంచడంలో ప్రభుత్వం విఫలం అయి ఉంది . అదే విధంగా కనీసం క్రిందటి సంవత్సరం కంటే ఎక్కువ రేటును రైతుకు రాబట్టడంలో కూడా విఫలం అయింది, తగినటువంటి హామీని మంత్రిగారు ఇవ్వలేకపోయారు . కాబట్టి అందుకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము .

డా.జె.గీతారెడ్డి :- అధ్యక్షా, నన్ను చెప్పనివ్వండి సార్ .వారు ప్రొటెస్టు చేయడం నాకు నిజంగా ఆశ్చర్యంగా ఉంది. ఎంత successfull గా మేం నడుపుతున్నాం సార్ actually వాళ్లు అమ్మేసిన

తర్వాత మేం మళ్లీ దాన్ని పునరుద్ధీకరణ చేసిన తర్వాత ఫస్టు సంవత్సరంలోనే రూ. 32 crores లాభంలోకి పోయాము. అంటే మేం revise చేసింది కరెక్టు అని నిరూపించుకున్నాం. తర్వాత రేటంతా తగ్గిపోయి ఎక్కువ విస్తీర్ణం చేసుకోవడం మూలాన these are the kind of things that are happening cyclically in sugar section. ఎవరైనా చెరుకును గురించి తెలిసినవారుంటేగా వారికి బాగా తెలుసు, Every 5 yearsకు ఇది జరుగుతూనే ఉంటుంది. 2003 సంవత్సరంలో కూడా ఇది జరిగింది. ఇలా జరుగుతుంది కాబట్టే మేం co-generation, expansion, moderanisation కు వెళ్లి రూ. 266 కోట్లు మేము తెప్పిస్తుంటే వాళ్లు చేసింది ఏమీ లేదు. బజారున పల్లీ బఠానీలకు అమ్మేసినటువంటి ఫ్యాక్టరీల గురించి వాళ్లా సార్ ఈ రోజు walk-out చేసేది?

ఉ.10.50

## హైదరాబాదు జిల్లా, తొకాట గ్రామం, కుమ్మరిగుట్టలో పట్టాలను ఇచ్చుట

ప్రశ్న నెం. 63(967) ః

శ్రీ కునికుల జనార్ధన రెడ్డి, శ్రీ రాజేశ్వరరావు, :

గౌరవనీయులైన రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) దాదాపు 50 కోట్ల విలువగల తిరుమలగిరి తహసీల్దార్ పరిధి క్రింద గల హైదరాబాద్ జిల్లా, కుమ్మరిగుట్ట తోకట్ట గ్రామం సర్వే నెం . 12 (పాత సర్వే నెం . 181, 182 ఇతరాలు)లో వున్న 4.19 ఎకరాల విస్తీర్ణంగల భూమి ప్రభుత్వానికి చెందిన విషయం వాస్తవమేనా;

(ఆ) స్వాధీన హక్కులపై ఆధారపడి చట్ట వ్యతిరేకంగా పట్టాలను జారీ చేసిన విషయం వాస్తవమేనా;

(ఇ) సదరు భూమికి సంబంధించిన కేసు కోర్టులో పెండింగులో వున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు) :

(అ) తిరుమల గిరి మండలం తోకట్ట గ్రామం పాత సర్వే నెం . 12లోని 4 ఎకరాల 38 గంటల విస్తీర్ణం, కొత్త సర్వే నెం . 185 లోని 1 ఎకర 0.3 గుంటలు. కొత్త సర్వే నెం . 170లోని 3 ఎకరాల 35 గుంటలు.

(ఆ) మొత్తం 4 ఎకరాల 38 గుంటల విస్తీర్ణంకు గాను ప్రభుత్వం 1 ఎకరం 11 గుంటల విస్తీర్ణాన్ని బహిరంగ వేలంలో విక్రయించింది. 1 ఎకరం 0.3 గుంటల విస్తీర్ణానికి గాను 1939లో రీసర్వే సందర్భంగా మాఫీ ఇనాంగా ప్రకటించినందున రాజా చందూలాల్ బహదూర్ న్యాయ వారసులకు ఓ.ఆర్.సి.ని జారీ చేయడమయింది.

(ఇ) మొత్తం 4 ఎకరాల 38 గుంటలకు గాను మిగిలిన 2 ఎకరాల 24 గుంటల విస్తీర్ణం ఆక్రమణకు గురైంది. ఇందుకోసం ప్రభుత్వం ఎల్.జి. కేసును దాఖలు చేసింది. ఈ

కేసులో తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చింది. ఎల్.జి. కోర్టు తీర్పుననుసరించి ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకుంది.

ఎల్.జి.కోర్టు తీర్పుపై శ్రీ కె. కృష్ణారెడ్డి డబ్ల్యు.పి. నెం . 14591/2002 ను దాఖలు చేశారు. ఈ రిట్ పిటీషన్‌ను హైకోర్టులో పెండింగులో ఉంది.

(ఈ) ఈ రిట్ పిటీషన్‌కు సంబంధించి కౌంటర్‌ను దాఖలు చేయడమయింది.

శ్రీ కునికుల జనార్ధన రెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ఏదైతే సర్వే నెంబరు చెప్పినాడో పాత సర్వే నెంబరు కాదని మీకు మనవి చేస్తున్నాను. సర్వే నెంబరు 12 క్రొత్త సర్వే నెంబరు, పాత సర్వే నెంబర్లు 185, 181, 184, 186. ఈ సర్వే నెంబరులు ఇప్పటివికాదు. నర్సాపూర్ తాలుకా వున్నప్పుడు షాబాద్ జిల్లా వున్నప్పుడు సర్వే నెంబర్లు ఇవి. ఈ రోజు మరి మంత్రి గారు 4 ఎకరాల 38 గుంటలలో 1 ఎకర 14 గుంటలు అని చెప్పారు. కాని, ఇక్కడ 1 ఎకర 03 గుంటలు మాత్రమే auctionలో జరిగిందని, 1 ఎకరం 11 గుంటలు, 1 ఎకరం 03 గుంటలు పట్టా ఇచ్చినట్లుగా 1 ఎకరం 11 గుంటలు జరిగినట్లుగా, ఇపుడు auctionలో జరిగినది, సర్వే నెంబరు 12 ఎ లో. ఈ గవర్నమెంటు extent ప్రకారంగా సర్వే నెంబరు 12 అది క్రొత్త సర్వే నెంబరు . దీంట్లో మరి 2 ఎకరాల 24 గుంటలు కబ్జాలో వుందని అంటున్నారు. కోర్టులో కేసు ఓడిపోయినారు. కేసు వుందని చెబుతున్నారు. కాని గత 60, 70 సంవత్సరాల నుండి కబ్జాలో వున్నదేమో గవర్నమెంటు ల్యాండ్ అంటున్నారు. మరి ఏదో చందులాల్ బహదూర్ అనే పేరుతో పిలువబడి, ఈ సర్వే నెంబరు లోని భూమిలో కుమ్మరి గుట్ట విలేజి. ఇది బోయినపల్లి గ్రామ బంధు. దీని విషయములో మరి 1939లో వీళ్లు ఏదైతే మాఫీ ఇనాం క్రింద ఇచ్చినారంటే, అప్పటి నుండి ఇప్పటి దాక రికార్డు పరిశీలించండి. మొత్తం గవర్నమెంటు అని రికార్డు వస్తున్నప్పుడు దాంట్లో కబ్జా ఉన్నోళ్లు మొత్తం కబ్జా సేధ్యం చేసి, ఏదో బీద వాళ్లు, బ్రతికేవాళ్లు, వాళ్లను సర్కార్ భూమి అని నానా బాధలు పెడుతున్నారు. ఇది ఎప్పుడో ఇనాం రైట్స్ అని, అబాలిష్ అయిపోయిన తరువాత కూడా 2003వ సంవత్సరంములో ఆకుపెషన్ రైట్స్ క్రింద ఇచ్చినారు.

మిస్టర్ ఛైర్మన్ : సమాధానం మీరు ఇస్తున్నారా, మినిష్టరు గారు ఇస్తున్నారా? You are giving more details.

శ్రీ కునికుల జనార్ధన రెడ్డి : అధ్యక్షా, ఇంకా వున్నది. దీంట్లో వున్నది కాబట్టి మేము చెబుతున్నాను. కాబట్టి దీని విషయంలో మీరు ఏమి నిర్ణయం తీసుకున్నారో అది చెప్పాలని మీతో మనవి చేస్తున్నాను. ఇదే కాకుండా మరి కంటోన్మెంటు ఏరియాలో రాష్ట్ర ప్రభుత్వం ల్యాండ్స్ అనేవి చాలా మటుకు కబ్జా అవుతున్నాయి. ఉదాహరణకు రామన్న చెరువు ఒకనాడు ఆరు ఎకరాలు వుంటే, అది ఇప్పుడు రెండు ఎకరాలు అయ్యింది. అదే విధంగా రసూల్‌పురాలో సర్వే నెంబరు 75/2, 75/2 సర్వే నెంబరు లేనే లేదు. దాన్ని మన తహసిల్దార్ వాళ్లు ఏదో certificate ఇస్తే, ఏదో cantonment lay out లో కూడా సర్వే నెంబరు 75/2లో sanction అయ్యింది. అదే మాదిరిగా 105, 110 సర్వే నెంబర్లు ...

మిస్టర్ ఛైర్మన్: మీరు ఇంకా సప్లిమెంటరీ రాలేదు. అన్ని డిటైల్స్, you are feeding the Minister.

శ్రీ కునికుల జనార్ధన రెడ్డి : అధ్యక్షా, మేము క్వశ్చన్స్ వేసేదే చాలా తక్కువ. ఐదు నిమిషాల టైంలో రెండు నిమిషాలు కోత విధిస్తే ఎట్లా సార్?

MR. CHAIRMAN : I will allow you half an hour for discussion when you come with all relevant subject, so that the Minister will find it easy to answer your question.

శ్రీ కునికుల జనార్ధన రెడ్డి : ఇప్పుడు వున్నదానిని ఓ.ఆర్.సి. క్రింద ఎట్లా పట్టా ఇవ్వడం జరిగిందని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : సార్, ఎప్పుడైనా గౌరవ సభ్యులు గమనించాల్సింది ఏంటంటే, ఈ భూములకు సంబంధించి వాళ్లు ఏదైనా ప్రశ్నలో స్పెసిఫిక్‌గా వుంటే దాని మేరకే సమాధానం నా దగ్గర వుంటుంది. ఒక particular survey mumber గురించి క్వశ్చన్‌లో అడిగారు. దానిమేరకే నేను ఇప్పుడు చెప్పగలను. ఇంకేమన్నా వుంటే ఏదన్న ప్రశ్న రూపకంగా రావాలి తప్ప ఇప్పుడే ఇంకొక ప్రాంతం గురించి అడిగితే దాని గురించి వివరంగా చెప్పడానికి నాకు అవకాశం వుండదు. ఎప్పుడైనా సభ్యులు దానిని దృష్టిలో పెట్టుకుని ప్రశ్నలువేస్తే, వీలైనంత ఎక్కువ సమాచారాన్ని ఇవ్వడానికి నాకు సాధ్యముంటుంది. దీనికి సంబంధించి రెండు, మూడు విషయాలు నా దృష్టికి తీసుకువచ్చారు. సర్వే నెంబర్లు confusionగా వున్నాయని చెప్పారు. ఈ particular revenue village 1939లో సర్వే జరిగింది. అప్పుడు new survey నెంబర్లు allot చేశారు. ఆ 1939లో జరిగినటువంటి సర్వే నెంబరుల మీదే ఇప్పుడు కేసులన్ని deal చేస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : పాత సర్వే నెంబర్లు అన్ని ట్యాలి కావడం లేదని అంటున్నారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : సర్వే నెంబర్లు పాతవి ట్యాలీ కావడం లేదని అంటున్నారు. ఇప్పటికి వున్న ఈ particular ఆక్రమణలన్ని ఎల్.జి.కోర్టులో 26 disputes నడిచింది. ఆ dispute ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చింది. ప్రభుత్వం ఆక్రమణదారులంటుంది. మళ్లీ వాళ్లు హైకోర్టుకు పోవడంతో ప్రస్తుతం dispute pendingలో వున్నది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం తన వాదనను హైకోర్టులో వినిపిస్తుండగానే ఇక్కడ నిర్వీర్యం చేసే పని చేయలేము. ఏదైనా సపరేట్‌గా వున్న బాధితులు ఎవరైనా వుంటే వాళ్లు ఒక representation ఇవ్వాలి. సభ్యులు చెప్పినదాన్ని బట్టి నాకు అర్ధమైంది ఏంటంటే, 70, 80 సంవత్సరాలుగా ఆక్రమణలో వున్నటువంటి వారిని ఆక్రమణదారులు అంటున్నారని. 70, 80 సంవత్సరాలైనా ఆక్రమణదారులే. అటువంటి వారికి ఏమి చేయలన్నది separate issue. మళ్లీ ప్రభుత్వం ఆలోచిస్తుంది. ప్రభుత్వం ఇటీవల regularization తీసుకువచ్చింది. ఈ issue దానిలో ఏమైనా feed అవుతుందేమో చూడండి. Cabinet approve అయ్యింది కనుక రేపో, మాపో అది వస్తుంది. అది ఆచరణలోకి వచ్చిన తరువాత ఇటువంటి వారిని regularize చేయడానికి scope వుంటే చూసి వారికి న్యాయం చేయడానికి అవకాశం వుంటుంది. But, re-survey అనేది 1939లో జరిగిన re-survey మీదనే నడుస్తుంది. తెలంగాణా ప్రాంతంలో తరువాత సర్వే ఇప్పుడు జరుగలేదు. ఇది హైకోర్టులో పెండింగ్‌లో వుంది. హైకోర్టులో మీకు చాలా opportunity వుంది. మీ సైడ్ నుండి అడ్వకేట్ ద్వారా చేతనైనంత వాదనలు చేయండి . బుజువు చేయడానికి వున్న అవకాశాలను మీరు ఉపయోగించండి. తదుపరి ప్రభుత్వం దగ్గరికి వస్తే నష్టపోయిన

వారికందరికి, genuine cases ఏమైనా వుంటే వాటిని పరిశీలించి తగు విధంగా న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తాం .

శ్రీ చుక్కా రామయ్య : అక్కడ వారు స్థలం మీద ఇండ్లు కట్టుకున్నారు. అక్కడ నివసిస్తున్నారు. మరి ఇప్పుడు ఉన్నటువంటి నిర్ణయం ప్రకారం ఆ ఇండ్లను ఉండనిస్తారా, లేకపోతే ఉన్నవాటిని పగులకొట్టిస్తారా?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఇది తెలంగాణా ప్రాంతంలోనేకాదు. రాష్ట్రములో కూడా చాలా చోట్ల ఇలాంటి సమస్యలు వున్నాయి. ప్రభుత్వ భూములు తెలిసో, తెలియకో ఒకళ్లు అమ్మడం, హక్కులు లేనటువంటి వారి దగ్గర కాని, తరువాత అది ప్రభుత్వ భూమి అని తెలిసిన తరువాత ఏమి చేయలే ని పరిస్థితిలో నిస్సహాయంగా వుండటం . ప్రభుత్వ భూమి అని తెలిసినప్పటికి కూడా ఆక్రమించి వారు నివాసం, ఇండ్లు ఏర్పరచుకొని ఆక్రమణలు సంస్థలు ప్రారంభించినాయి. ఇట్లాంటి వన్ని గడచిన కొన్ని సంవత్సరాలుగా observe చేసిన అనంతరం గవర్నమెంటు కొన్ని పాలసీలు తీసుకొచ్చింది. ఆ పాలసీలో ఇట్లాంటి కేసులను regularise చేయడానికి scope వుంది. పాలసీ Cabinet approve చేసింది. అమలు పరచమని జి.ఓ. కూడా విడుదల చేశారు. క్రింద తహసిల్దార్లు, జిల్లా కలెక్టర్ల లెవెల్‌లోనే ఇట్లాంటివన్ని జరుగుతాయి. ప్రభుత్వ భూములల్లో ఆక్రమణలు చేసినటువంటివారు, ఇండ్లు కట్టుకున్న వాళ్లు, బుజువు చేసుకుని దాంట్లో regularise చెసుకోవడానికి అవకాశం వుంది. దాంట్లో భూమిలేని, బాగా ఇండ్లు లేని నిరుపేదలు వుంటే వాళ్లకు freeగా ఇవ్వడానికి కూడా ఈ పాలసీ అనుమతిస్తుంది. అందుకోసం సభ్యులను దానిని study చేయమని కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : ఒక కాలనీ అక్కడ వచ్చింది. సంజీవయ్యనగర్ అని చాలా ఇండ్లు వచ్చాయి. మరి ఈ నిర్ణయం ప్రకారంగా మీ పాలసీ ఏమి అని నేను అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : పట్టాలు ఇచ్చినపుడు అసలు సమస్యే ఉత్పన్నం కాదు. పట్టాలు ఇస్తే అసలు ప్రభుత్వం అంగీకరించినట్లే కదా. పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వమే భూమిని ఆక్రమించుకున్నటువంటి వారికి regularise చేయడానికి పట్టాలు ఇచ్చినపుడు సమస్యే లేదు.

ఉ.11.00

శ్రీ కె. జనార్ధన్ రెడ్డి : ఈ ఓఆర్‌సి కింద ఇచ్చింది ఎప్పుడిచ్చారు? చందూలాల్ అనే అతను లేనే లేడు. మరి ఇచ్చామని చెపుతున్నారు. దీన్ని గురించి వివరాలు ఇవ్వాలి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : చందూలాల్ బహదూర్ అనే అతని వారసులకు ఒక ఎకరం మూడు కుంటలు ఇవ్వడం జరిగింది. ఓఆర్‌సి ఇవ్వడం జరిగింది. మిగతా భూమి ఒకే ఎకరం 3 కుంటలు పబ్లిక్ ఆక్యుపేషన్‌లో అమ్మడం జరిగింది. మిగిలింది గవర్నమెంటు ల్యాండ్ 2.24 ఎకరాలు. ఇదీ నా వద్ద ఉన్న సమాచారం.

శ్రీ కె. జనార్ధన్ రెడ్డి : ఒఆర్‌సి అంటే occupational rights. ఆక్యుపేషనే లేనపుడు వాళ్లకు పట్టాలు ఎలా ఇస్తారు ఇన్ని సంవత్సరాల నుంచి ?

Q. NO. 64 AND 65 :

MR. CHAIRMAN: This question requires representation and discussion, not here.

**ప్రభుత్వ భూముల, కొండ ప్రాంతాల అమ్మకం**

ప్రశ్న నెం. 66

సర్వశ్రీ దాడి వీరభద్రరావు, అనుముల రేవంత్ రెడ్డి, నిమ్మకాయల చిన రాజప్ప, మసాల పద్మజ, మల్లుల లక్ష్మీనారాయణ

గౌరవనీయులైన రెవిన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) రాష్ట్రంలోని ప్రభుత్వ భూములను, కొండ ప్రాంతాలను ప్రభుత్వం విక్రయించిన విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, విక్రయించిన ప్రభుత్వ భూములు, కొండ ప్రాంతాల వివరాలేమిటి? విక్రయించాలని ప్రతిపాదించిన భూముల వివరాలతో పాటు ఈ రెండింటి నుండి వచ్చిన ఆదాయం మొత్తం ఎంత; ఆశించిన ఆదాయ వివరాలను సభా సమక్షంలో ఉంచుతారా?

రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి ( శ్రీ ధర్మాన ప్రసాద రావు) :

అ, ఆ) ప్రభుత్వం సుమారు 3,511 ఎకరాల ప్రభుత్వ భూమిని వేలం వేసింది. వేలంలో అట్టి భూముల విక్రయాల నుండి రూ.5064.81 కోట్ల మొత్తం ఆదాయం వచ్చింది. అవసరం, లభ్యత, కార్యక్రమాలను ఆధారంగా చేసుకుని తదుపరి భూమి విక్రయాలు/ కేటాయింపులు జరుగు తాయి.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, గౌ. మంత్రి గారిని కోరేది, విశాఖపట్నం కొండప్రాంతాలలో వేలాది మంది పేదలు సంవత్సరాల తరబడి నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. ఆ ప్రాంతాలకు ఇప్పటి వరకూ పట్టాలు ఇవ్వలేదు. పరిసర ప్రాంతాలు అమ్ముతారని పత్రికలలో వార్తలు వస్తున్నాయి. వారంద రికీ పట్టాలిచ్చి అమ్మకుండా ప్రజల వినియోగానికి ఇస్తారా?

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : అధ్యక్షా, ప్రశ్నలు చాలా స్పష్టంగా అడిగాము. మంత్రి గారు మాత్రం అస్పష్టంగా సమాధానం చెప్పారు. విక్రయించిన ప్రభుత్వ భూములలో కొండ ప్రాంతాల వివరాలు ఏమి టని అడిగాము. బ్లాంక్‌గా 3,511 ఎకరాలని చెప్పారు. కొండ ప్రాంతాలు అమ్మేటప్పుడు 50 ఎకరాల పైన ఏదైనా ప్రాజెక్టు చేపట్టాలంటే దానిని పర్యావరణం అనుమతి తీసుకోవాలని సుప్రీం కోర్టు 2002 లో ఒక జడ్జిమెంటు ఇస్తూ ఏ రాష్ట్రంలోనూ ఎవరికి చెందినవి అయినప్పటికి కొండలను నాశనం చేయకూ డదు. అది జాతీయ సంపదగా పరిరక్షింపబడాలి. 2002 మే నెలలో సుప్రీం కోర్టు ఆరావళి పర్వతా లపై త్రవ్వకాలకు సంబంధించి గోడావర్మన్ కు కేంద్ర ప్రభుత్వానికి మధ్య నడిచిన కేసులో జస్టిస్ బి.ఎన్. కృపాల్ ఇచ్చిన తీర్పులో పేర్కొన్నారు. ఏవైనా కొండలుంటే వాటిని జాతీయ సంపదగా తీసు కుని, వాటిలో ఏ రకమైన లేఅవుట్స్ వేయడం గాని, ఫరదర్‌గా డెవలప్ చేయడం గాని చేయకూడదని, వాటిని తీసివేయకూడదని సుప్రీం కోర్టు గైడ్‌లైన్సు స్పష్టంగా ఇచ్చింది. విశాఖపట్నంలో దాదాపు కని

పించిన ప్రతి కొండనూ ఆక్షనులో ప్రభుత్వం అమ్మే కార్యక్రమం చేపట్టింది. అందుకోసమే ఏఏ కొండ లను, ప్రభుత్వ భూమిని విక్రయించారో చెప్పమని అడిగాము. మంత్రి గారు మాత్రం 3,511 ఎకరాలు అన్నారు. వాటి వివరాలు స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

డా.కె. నాగేశ్వర్ : అధ్యక్షా, హైదరాబాదు నగరంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల భూములను రాష్ట్ర ప్రభుత్వం ఎక్వయిర్ చేసి, వేలం వేస్తారని వార్తలొచ్చాయి. IDPL, HMT, NGRI, Survey of India ల భూములు. ఆశ్చర్యం ఏమిటంటే Survey of India లో సర్‌ప్లస్ ల్యాండ్ లో కొన్ని కొండలున్నాయి. అవి కొండలను కొని అమ్ముదామనుకుంటున్నారు. వాస్తవానికి సర్వే ఆఫ్ ఇండియా వారు సర్వే చేయడానికి భూమి ఎత్తు పల్లాలను కొలవడానికి అందులో ట్రైనింగ్ ఇస్తారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం భూములను ఎక్వయిర్ చేసి అమ్మాలని ఆలోచిస్తోందా? రెండవది, ఏ చట్టం ప్రకారమైనా ఏ ప్రభుత్వమైనా భూమికి యజమాని కాదు. ఒక ట్రస్టీ మాత్రమే. యజమాని కాకుండా ట్రస్టీగా ఉండి భూమిని అమ్మడానికి చట్టం ఆమోదిస్తుందా? గతంలో కోర్టు కూడా మీరిలా ఆంధ్రప్రదే శ్ని అమ్ముతారా అని ప్రశ్నించినట్లు మేము విన్నాము. అది ఎంతవరకూ నిజం? ఈ వేళ ప్రభుత్వం రూ.100 లకు అమ్మితే రేపు ప్రభుత్వ ప్రయోజనాల కోసం భూమిని కొనాలంటే రూ.200 ఖర్చు చేయాల్సి వస్తుంది. ఆచరణలో ప్రభుత్వానికి నష్టమే తప్ప లాభం లేదు. ప్రభుత్వం శాశ్వతం కనుక ప్రభుత్వం ఇలా అమ్మే పరిస్థితికి హేతుబద్ధత ఉందా? భవిష్యత్తులో పౌర ప్రయోజనాలకు, ప్రభుత్వ ప్రయోజనాలకు కావలసిన భూమిని అంచనా వేసి, మిగిలిన భూమిని అమ్ముతుందా?

మిస్టర్ ఛైర్మన్ : ప్రశ్న జనరల్‌గా ఉంది. ఇది జనరల్ క్వశ్చన్. స్పెసిఫిక్‌గా క్వశ్చన్‌ను వేయండి. I will allow.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, మీరు చెప్పినట్లు ఇది చాలా విశాలమైనది. ప్రభుత్వ పాల సీకి సంబంధించింది. గౌరవ నాగేశ్వర్ గారు చెప్పారు. గత ఫైనాన్షియల్ ఇయర్‌లో ఇట్లాంటి సేల్ ద్వారా వచ్చిన మొత్తాన్ని రెవిన్యూ ఇన్‌ఫ్లోస్ రూ. 8 వేల కోట్లు రావాలని పెట్టుకున్నాం. ఆ విధానాన్ని శాసన సభ ఆమోదించింది. తర్వాత మాత్రమే టేకప్ చేయడం జరిగింది. విధానం గురించి అడిగితే అది ప్రత్యేకంగా వేరేగా డిస్కస్ చేయాలి. ప్రభుత్వం నుంచి రిప్లయ్ వస్తుంది. ఈ సంవత్సరం కూడా కంటిన్యూ చేస్తున్నాం. భూముల విషయం కూడా చాలా విశాలమైన సబ్జెక్టు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అమ్మిన భూములా? ఈ పర్టిక్యులర్ పర్పస్ కోసం అమ్మినవా? ఇండస్ట్రీస్‌ను ప్రమోట్ చేయడా నికి ఇచ్చినవా? ఐటి పర్పస్‌కి ఇచ్చినవా? ఎన్ని సంవత్సరాలవి? గత ప్రభుత్వం చేసినవి కూడా ఉన్నాయా? చాలా విశాలమైన సబ్జెక్టు.

ప్రభుత్వం కొండ భూములను అమ్మివేస్తున్నారన్నారు. ఇప్పటి వరకూ ప్రభుత్వ నిబంధనల మేరకు అమ్మకూడదన్నది ఏదీ అమ్మిన సందర్భం లేదు. ఇది కూడా రెవిన్యూ డిపార్టుమెంటు నేరుగా చేసిన కార్యక్రమం కాదు. కొన్ని భూములను గుర్తించి ప్రభుత్వంలో ఉన్న ఇతర డిపార్టుమెంట్లు HUDA గాని, హౌసింగ్ బోర్డు గాని, APIIC కానీ ఈ సంస్థలకు కేటాయిస్తే in turn వారు అమ్మడం జరుగుతోంది. ట్రాన్స్‌పరెంట్ పద్ధతులలో చేస్తున్నారు. ఎక్కడైనా ఒక పద్ధతిని ప్రశ్నించదలచుకుంటే ప్రశ్న రూపంలో వస్తే సంబంధిత మంత్రి గారు, డిపార్టుమెంటు కలిసి ఎలాబొరేట్‌గా సమాధానం ఇవ్వడం జరుగుతుంది. రెవిన్యూ డిపార్టుమెంటు కొన్ని భూములను కేటాయించడం జరుగుతుంది. కొంత రెవిన్యూ ప్రభుత్వానికి చెల్లించే కార్యక్రమం పెట్టుకుంటుంది. దీనిలో కూడా ఒక విశాలమైన

లక్ష్యం ఉంది. కొన్ని పట్టణాలను వరల్డ్ క్లాస్ సిటీస్‌గా డెవలప్ చేయడానికి వీలవుతుంది. అలాగే కొన్ని ఇండస్ట్రియల్ ఏరియాలను, కమర్షియల్ ప్లేసెస్‌ను డెవలప్ చేసే కార్యక్రమం జరుగుతుంది. ఉభయ తారకంగా ఒక ప్రక్క ప్రభుత్వానికి రెవిన్యూ వస్తుంది. రెండో వైపు సిటీ స్టేటస్ పెంచడం జరుగుతుంది. గడచిన ప్రభుతవంలో కూడా ఇలా జరిగింది. హైటెక్ సిటీకి, ఐఎంజి భారత్‌కు కేటాయించింది. ఈ విధానం కొత్తది కాదు. చిన్న చిన్న మార్పులతో వచ్చింది.

అలాగే శర్మ గారు అడిగారు, విశాఖపట్నంలో ఆక్యుపై చేసుకున్నారని. అసలు ఇళ్లు లేని పేదల గురించి ఈ సభలో ప్రభుత్వ విధానం అనేక సార్లు మాట్లాడుకున్నాం. రాష్ట్రంలో ఉండే ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు ఇవ్వాలని ఒక నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. 3 సంవత్సరాల నుంచి అది అమలు జరుగుతోంది. మిగిలిన 3 వ వంతు ప్రాంతాన్ని కూడా అమలు చేసే కార్యక్రమం చేస్తున్నాం. విశాఖ పట్నానికి సంబంధించి మీరు చూస్తున్నారు. ఒక పర్టిక్యులర్ ప్రాంతంలో ఆక్యుపై చేసుకున్నంత మాత్రన ఆ ప్రాంతంలో ఇవ్వడం అన్నది కాదు.

ఉ. 11.10

దీని కోసం పెద్ద ఎత్తున లే అవుట్ చేస్తున్నారు. కొన్ని స్కీమ్స్ గురించి మళ్లీ కట్టే కార్యక్రమాలు చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వ నిధులతో భారీ ఎత్తున చేస్తున్నాము. ఇప్పటికే కొన్ని పూర్తి అయ్యాయి. భూములు లేకపోతే కొని కూడా చేస్తున్నాము. ఈ సంవత్సరం, గత సంవత్సర బడ్జెట్‌లో కూడా పెట్టాము. భూములను పెద్ద ఎత్తున కొనడం జరిగింది. రాష్ట్రంలో ఇళ్లు లేని నిరుపేదలు ఎవరు ఉన్నా, వారికి స్థలం లేకపోయినా, స్థలం ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాము. సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రాష్ట్రంలో ఇళ్ల లేని నిరుపేదలు ఉండరాదని చేస్తున్నాము. ఈ విషయాన్నే గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పడం జరిగింది.

డా. కె. నాగేశ్వర్ : ఇది ఎపిఐఐసి, ఎపి హౌసింగ్ ఒక నిర్దిష్టమైన పర్పస్‌తో పారిశ్రామికీకరణకు గానీ, హౌసింగ్‌కి గానీ భూములు సేకరిస్తున్నది. సేకరించిన ప్రయోజనానికి భిన్నంగా ఎట్లా అమ్ముతారు?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : దీనికి సంబంధించి సపరేట్ ప్రశ్న వేస్తే సమాధానం చెప్పడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూములకు సంబంధించిన ప్రశ్న అడిగారు. దానికి సమాధానం ఇవ్వగల్గుతాను. 1ంతకంటే ఎక్కువ చెప్పలేను.

మిస్టర్ ఛైర్మన్ : గౌరవ సభ్యులు అడుగుతోందేమంటే, కొండ ప్రాంతాలకు సంబంధించి సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఆదేశాలు, సూచనల విషయంలో ప్రభుత్వం ఎమి ఆలోచిస్తోంది.

శ్రీ అనుముల రేవంత్‌రెడ్డి : అధ్యక్షా, హై కోర్టు స్టే ఇచ్చింది.

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి కూర్చోండి. మంత్రి గారు చెపుతారు. మీకు స్పీచ్ ఇవ్వడంలోనే ఇంట్రస్ట్.

డా. కె. నాగేశ్వర్ : షార్ట్ డిస్కషన్‌లో అలా చేయండి.

MR.CHAIRMAN: You come with a proper notice, I shall allow.

శ్రీ దర్మాన ప్రసాదరావు : సుప్రీం కోర్టు ఆదేశాలను ధిక్కరించి ప్రభుత్వం చేయాల్సిన పని లేదు. బడ్జెట్‌లో 3700కోట్లు లక్ష్యంతో చేస్తున్నాము. సిటీస్ అప్‌గ్రేడ్ చేయడానికి కావాల్సిన ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ తెచ్చే స్ట్రాటజీ ఉంది. భవిష్యత్ అవసరాల కోసం సమాజ అవసరాల కోసం ప్రభుత్వం మినహా యిస్తుంది. సుప్రీం కోర్టు ఆదేశాలు దిక్కరించి చేయాలని లేదు. చేయము. విశాఖపట్టణానికి సంబంధించి ఒక పర్టిక్యులర్ అలాట్‌మెంట్‌పై పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ పడింది. కోర్టు తీర్పు ఉంది. కొండ ప్రాంతం అనడానికి నిర్వచనం డిఫరెంట్‌గా ఉన్నాయి. విశాఖపట్టణ ప్రాంత మంతా కొండ ప్రాంతమే. ఒక పర్టిక్యులర్ కొండ ఆపడమా లేదా అన్నదానిపై జరుగుతోంది. కోర్టు అవుట్‌కమ్ రానీ యండి. దానికి అనుగుణంగా ప్రభుత్వం ఉంటుంది. హెదరాబాద్‌లో చాలా ప్రాంతం కొండ ప్రాంతమే. ఎట్లా నిర్వచించగలం. ఫారెస్ట్ ప్రాంతాన్ని ఎవరం ఇవ్వము. రిజర్వు ఫారెస్ట్ ఇవ్వం. దానికి చట్టం ఉంది. ఇప్పుడు మేము వున్న ఇళ్లు కూడా కొండ ప్రాంతంలోనే ఉన్నాయి. మాదాపూర్ అంతా కొండ ప్రాంతమే. మినిస్టర్స్ క్వార్టర్స్ కూడా కొండ ప్రాంతంలోనే ఉన్నాయి. హైదరాబాద్‌లో ఉన్న చాలా ప్రాంతాలు కొండ ప్రాంతాలే. విశాఖపట్టణం గవర్నర్ బంగళా ఉన్నది కొండ ప్రాంతమే. విశాల మెన ఆలోచనతో ప్రభుత్వం చేస్తున్నది.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, అధ్యక్షా.

MR. CHAIRMAN : You come with a notice, I will allow. It seems to be very important. I will allow to discuss. We will take up under 311.

వీర భద్రరావు గారిది కొండ ప్రాంతమే. I am allowing for discussion.

శ్రీ దాడి వీరభద్రరావు : నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ : ఇంకా ఎందుకు డిస్కషన్‌కి వస్తుంది కదా. మీరు క్వశ్చన్ అడిగారు. మంత్రి గారు సమాధానం చెప్పారు.

శ్రీ దాడి వీరభద్రరావు : ఛైర్మన్ గారు కోపంగా ఉన్నారు. ఈ ప్రశ్నను నేను వేశాను. వారు చెప్పిన సమాధానం చూసి ఆశ్చర్యం నుండి కోలుకోడానికి కొంత సమయం పట్టింది. ప్రశ్నకు సంబంధించిన పూర్తి సమాచారం ఇవ్వలేదు. వక్రీకరించి చెపుతున్నారు. ప్రభుత్వ భూములు, కొండ ప్రాంతాలకు సంబంధించిన వివరాలు ఏమిటి అని మేము అడిగాము. దానికి సమాధానం ఇవ్వాలి. కానీ ఇవ్వలేదు. విక్రయించిన భూముల వివరాలు, వచ్చిన ఆదాయం గురించి అడిగాము. ఇంకా ఆశించిన వివరాలు ఏమిటని అడిగాము. దేనికీ కుడా సమాధానం ఇవ్వలేదు. మొదటి సమాధానంపై మాట్లా డారే తప్ప దేనికి సమాధానం చెప్పలేదు. ట్రాన్స్‌పరెంట్‌గా ఉండాలి. అమ్మిన వాటి వివరాలు ఇవ్వడం లేదు. ఇవ్వడంలో ఉన్న అభ్యంతరం ఏమిటి? మాకు ఆ వివరాలు సర్క్యులేట్ చేస్తే సంతోషిస్తాము. పి.వి. నర్సింహారావు గారు ప్రధానిగా ఉన్నప్పుడు విశాఖపట్టణం వచ్చారు. ఈ కొండలను చూసి, ఈ కొండలపై చిన్న చిన్న గృహాలు ఉంటే, వాటిని తీసివేసి, వారిని వేరేచోట రిహాబిలిటేషన్ చేసి పూర్తి స్థాయిలో కొండలను పరిరక్షించాలని ఆదేశించారు. కొండలను అలాగే ఉంచి పరిరక్షించండి అని,

వాటిని డిస్టర్బ్ చేయవద్దని జిల్లా కలెక్టర్స్‌కి ఆదేశాలు ఇచ్చారు. విశాఖపట్టణం జిల్లాలో నాలుగు వందల కొండలు ఉన్నాయి. అందులో రెండు వందల కొండలు అమ్మినట్లు సమాచారం అందింది. ఎప్పుడు చూసినా ఆక్షన్ వేయడం జరుగుతోంది. డైరెక్ట్ అలాట్‌మెంట్ ప్రభుత్వం చేస్తోందా. భీమిలి నుండి విశాఖపట్టణం వరకు ఉన్న కొండలను అమ్మడం జరుగుతోంది. పర్యావరణ వాతావరణం అంతా అక్కడ పాడైపోయే పరిస్థితి ఉంది. 913 జి.ఓ.లో టౌన్‌షిప్స్ నిర్మాణం కోసం కొండలను ఇవ్వవద్దని జి.ఓ. ఉంది. దానిని సవరించారో ఏమో మాకు తెలియదు. విశాఖపట్టణంలో చాలా భూములు ఉన్నాయి. వాటిని అమ్ముతున్నారు. అవే కాకుండా కొండలను కూడా అమ్ముతున్నారు. ఆ కొండల బ్యూటిని ఎందుకు ప్రిజర్వ్ చేయరు. కొండలను అమ్మే ప్రతిపాదనలు ఉన్నాయా. ఉంటే వాటిని విర మించుకొంటారా. భవిష్యత్తుల్లో కొండలను ప్రిజర్వ్ చేస్తారా? భూములను అవసరానికి అమ్మడం వేరే. కానీ, మీ బడ్జెట్ కోసం అమ్మడం అనేది చాలా అన్యాయం. ఆ పాలసీ మార్చుకొంటారా? సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, మొదట చెప్పింది పాలసీకి సంబంధించింది. భూములు అమ్మిడం అనేది, ఇంకొక ఆస్థిని రాష్ట్రంలో క్రియేట్ చేసే కార్యక్రమం జరుగుతోంది. ఒకొక్కరి అభి ప్రాయం ఒక్కోలాగా ఉండవచ్చు. ఈ రాష్ట్రంలో జీవించే ప్రతి పౌరుడు గౌరవంగా, భద్రతగా బ్రతకడా నికి అవసరమైన ప్రాజెక్టుకలు కట్టారు. మెడకు ఉరితాడు వేసుకొని చావకూడదు. వలసలకు ఆలోచన చేయారాదన్న ఉద్దేశ్యంతో, సెక్యూర్డ్‌గా ఉండాలన్న భావంతో ప్రభుత్వం ఒక స్ట్రాటజీ తయారు చేసింది. దానికి కావాల్సిన ప్రభుత్వ ఆస్థులను విక్రయించి,దానికి ఇన్‌వెస్ట్‌మెంట్ పెట్టే విధానంలో ప్రభుత్వం వెళు తోంది. ఇది చేయాలని చేస్తున్నాము. దీనితో కన్‌విన్స్ అయ్యాము. చాలా రాష్ట్రాల కంటే ముందుకు వెళుతున్నాము. ఇది కంటిన్యూ చేస్తాము. మీ అభిప్రాయాలు మీకు ఉండవచ్చు. ప్రశ్నించవచ్చు. పౌరుల అవసరాలకు సంబంధించింది, బ్యూటిఫికేషన్‌కి సంబంధించి ఈ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొంటోంది. ఎక్క డా అటువంటి ప్రాపర్టీస్ తీసుకొనే అవకాశం లేదు. అవి సరిదిద్దే ప్రయత్నం చేస్తాము. ఇతర సంబంధిత విషయాలు చెప్పాలంటే, చాలా ఎలాబరేటెడ్ సబ్జక్ట్ అవుతుంది. ఏ డిపార్ట్ మెంటైనా నేరుగా ఆక్షన్ వేసే కార్యక్రమం ఉండదు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్ కొనిన భూములను ఒక్కో డిపార్ట్‌మెంట్‌కి కేటాయిస్తుంది. ఆ డిపార్ట్‌మెంట్స్ మళ్లీ ఆక్షన్ వేసె పద్ధతిని, ప్రొసీజర్‌ని అడాప్ట్ చేస్తాయి. ట్రాన్స్‌పరెంట్ వే లో చేస్తున్నాము. పర్టిక్యులర్ ఆక్షన్ లో ఏదైనా పొరపాటు జరిగిందంటే, దాని గురించి వేరె ప్రశ్న రూపంలో వస్తే, సమగ్రమైన సమాధానంతో వస్తాము. భూములు ఎన్ని కేటా యించారు. ఏ ఏ తేదీల్లో కేటాయించారు. అన్న విషయాల్లో మేము ఇవ్వడానికి అభ్యంతరం లేదు. ఏ ఏ డిపార్ట్‌మెంట్స్‌కి కేటాయించారన్నది జి.ఓ.ల రూపంలో వస్తుంది కాబట్టి పంపించడానికి అభ్యంతరం లేదు. పంపిస్తాను. ట్రాన్స్‌పరెంట్ వే లోనే జరుగుతుంది.

ఉ.11.20

**ఫాం హౌస్‌లపై నిఘా**

ప్రశ్న నెం. 67 (835)
శ్రీ కందుల లక్ష్మీదుర్గేష్ ప్రసాద్

హోం శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

అ. రాష్ట్రంలోని పలు ఫాం హౌసులు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలుగా మారుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చినదా;

ఆ. అయినచో, వాటిపై పోలీసు నిఘాను పెంచే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

హోం శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి) :

అ ) లేదండీ. 2007 సంవత్సరంలో నల్గొండ జిల్లాలో ఒకే ఒక్క కేసు రిపోర్టు అయింది. 2005 సంవత్సరంలో సైబరాబాదులో మూడు కేసులు మాత్రమే రిపోర్టు అయ్యాయి.

ఆ) ఫాం హౌస్‌లపై పోలీసుల నిఘా వుంచడమయింది.

- ఫామ్ హౌస్‌లు నెలకొని వున్న ప్రదేశాలను సందర్శించి, అనుమానం వున్న చోట్ల సమర్థ వంతమైన నైట్ పెట్రోలింగ్ నిర్వహించడమవుతున్నది.
- ఫామ్ హౌజ్‌లలో కనుగొన్న అసాంఘిక శక్తులను అరెస్టు చేసేందుకోసం స్పెషల్ టీము లను ఏర్పాటు చేయడమయింది.
- ఫామ్ హౌజ్ ఓనర్లు వారి ఫామ్ హౌజులలో అసాంఘిక కార్యకలాపాలను అనుమతించిన ట్లయితే వారిపై కఠిన చర్య తీసుకొంటామని వారిని తీవ్రంగా హెచ్చరించడమయింది.
- నిఘాను వుంచడం కోసం ఫామ్ హౌజ్‌లను తరచుగా సంద ర్శించవలసిందని స్టేషను హౌజ్ అధికారులను ఆదేశించడమయింది.
- అంతేగాక, ఫాం హౌజ్‌ల ఓనర్‌షిప్ వివరాలు, ఓనర్ల యాంటిసిడెంట్సు వివరాలను డేటా బేస్‌గా ఫామ్ హౌజుల జాబితాలో చేర్చేందు కోసం పోలీసులు కృషి చేస్తున్నారు.
- ఈ అంశాలపై పరిజ్ఞానం కలిగి వుండవలసిందని ఎస్‌హెచ్‌ఓలకు కొన్ని ఆదేశాలను జారీ చేయడమయింది.
  -- ఫామ్ హౌజ్‌లను వినియోగిస్తున్న కారణం
  -- ఎకరాలు/ ప్రదేశం
  -- జాతీయ రహదారి/మెయిన్ రోడ్డుకు ఎంత దూరంలో ఉంది.
- బీటు పుస్తకాలను ఫామ్ హౌజ్ లన్నింటి వద్ద వుంచడమయింది. అవసరమైన చోట్ల ఫామ్ హౌజ్‌లను తనిఖీ చేయడానికి మాత్రమే ప్రత్యేక గస్తీ పార్టీలను ఏర్పాటు చేయడ మయింది.
- శీఘ్రగతిన పట్టణీకరణ చెందుతుండటంతో ఫామ్ హౌజ్ లలోని కార్యకలాపాలపై కట్టుది ట్టమైన పర్యవేక్షణ కలిగి వుండేందు కోసం సంబంధిత ఎస్‌హెచ్‌ఓలు రెగ్యులర్‌గా సమావే శాలను నిర్వహించాలి.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, మంత్రి గారు చాలా వివరంగా సమాధానం చెప్పిన ప్పటికీ కూడా ఇక్కడ కేసులు రిపోర్టు అయినవి ఒకటీ అరా ఉండవచ్చు గానీ, పత్రికలలో నిత్యం మనం

చూస్తున్నాము. ప్రతి ఫాం హౌసులో అసాంఘిక కార్యక్రమాలు నిత్యం జరుగుతూనే ఉన్నాయన్నది. మరొకటి, ముఖ్యంగా గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో యథేచ్ఛగా మధుశాలల్లో అశ్లీల నృత్యం సాగినట్లు ఆ రోజు రాష్ట్రంలో చెప్పుకుంటూ వుండే విధంగా, ఈనాడు ప్రభుత్వం కట్టడి చేసినా కూడా ఇలాంటి ఫాం హౌసుల్లో అశ్లీల నృత్యాలు ఇంకా సాగుతున్నాయన్న మాట మనం నిత్యం న్యూస్ పేపర్లలో చూస్తూనే ఉన్నాం. దానితో బాటు మంత్రి గారు ఎంత చక్కటి ప్లానింగ్ అని చెప్పినప్పటికీ కూడా ప్రతి ఒక్కరూ ఎదుర్కొంటున్న సమస్య ఏమిటంటే, క్రింది స్థాయి పోలీసు అధికారులు ఎవరైతే ఉన్నారో వారు కూడా కొంతమంది ఫాం హౌసుల్లో ఓనర్సుతో కుమ్మక్కై ఈ రకమైన కార్యక్రమాలు కొన సాగడానికి దోహదపడుతున్నారు అనేది అందరిలో ఉన్న అభిప్రాయం. వీటిని మనం పూర్తిగా నిష్పక్ష పాతంగా చాలా ఎఫెక్టివ్‌గా కంట్రోలు చేయడం జరగడం లేదన్నది మాత్రం ప్రత్యేకంగా మనకు అర్థమ వుతోంది. పూర్తి స్థాయిలో చేయవలసిన అవసరాన్ని గుర్తించాలని కోరుతున్నాను.

శ్రీ బి. కమలాకర రావు : అధ్యక్షా, ఫాం హౌసుల గురించి, వాటి రికగ్నిషను గురించి, విధివిధానాల గురించి రూపకల్పన ఢిల్లీ ప్రయత్నం చేసింది అలాంటి ప్రయత్నం మన ఆంధ్రప్రదేశ్‌లో ఏదైనా ఉందా? ఢిల్లీ సిటీలో సైనిక్ ఫామ్స్ అన్నది గవర్నమెంటు ఏరియాలో బాగా ఉండి, యాంటీ సోషల్ ఎలిమెంట్సు పెరిగిన సందర్భంలో వాటిని ప్రభుత్వం వెంటనే వాటికి విధివిధానాలను ఏర్పాటు చేసే ప్రక్రియ స్థాపించింది. ఆంధ్రప్రదేశ్‌లో దాని అవసరం ఉంది. ఎందుకంటే, పట్టణాలలో చాలా ఫామ్సు వస్తున్నాయి. అక్కడ ఏమేమి జరుగుతున్నాయో ఎవరికీ ఏమీ తెలియడం లేదు. కనస్ట్ర క్షన్సు కూడా ఎలాంటి అనుమతి లేకుండా పెద్ద పెద్దవి జరుగుతున్నాయి. స్విమ్మింగ్ పూల్సు, క్లబ్స్ వంటి రకరకాల ప్రక్రియలతో మనకు ఒక విధి విధానం అవసరం ఉంది. మీ ద్వారా మంత్రి గారిని నేను ఈ విషయంలో ఒక విధివిధానాన్ని ఏర్పాటు చేయాలని అర్థిస్తున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, మేము తీసుకుంటున్న చర్యలు గౌ. సభ్యులకు తెలియజేయడం జరిగింది. కాని, అక్కడక్కడ ఆందోళనకరమైన సంఘటనలు జరుగుతున్నాయని ప్రజలు అభిప్రాయ పడుతున్నారని గౌ. సభ్యులు చెబుతున్నారో, దానికి సంబంధించి మాకు తెలిసి, మేము ఇచ్చిన ఆదే శాల ప్రకారం అక్కడ సక్రమంగా జరుగుతున్నా జరగడం లేదనే అభిప్రాయం కొంతమందికి ఉన్న పుడు మాకు అటువంటి సమాచారం అందినా, ఎవరైనా మాకు రిపోర్టు చేసినా, ఆ రిపోర్టు అందిన వెంటనే within hours అక్కడికి చేరి, తగిన విధంగా యాక్షను తీసుకోడానికి ప్రయత్నం చేస్తున్నా మని ఈ సందర్భంగా ప్రజలకు గాని, ఇతరులకు గాని, వెంటనే సమాచారం అందించవలసిందిగా కోరుతున్నాము. దానికి తోడు మీరు వ్యక్తపరచిన అభిప్రాయం ఎంతవరకూ సూమోటోగా మా వాళ్లు అందరూ కృషి చేయవలసిన అవసరం ఉంది. ఇకపై అధికారులను బి.జి స్థాయి నుంచి, సమావేశాలు ఏర్పాటు చేసి, ఫ్రీక్వెంటుగా ఆదేశాలు అమలు జరపడంతో బాటు వారిపై ఇంకా సూపర్ విజన్ వేసి, చెక్ చేయడానికి ఈ ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలియజేస్తున్నాను. ఫాం హౌసుల కన్‌స్ట్ర క్షను విషయంలో విధివిధానాలు నిర్ణయించడం గాని, లేదా ఉన్న పద్ధతి గాని, గౌరవ సభ్యులు మాకు తెలియజేశారు. కన్‌స్ట్రక్షనుకు సంబంధించి, పంచాయతీ బోర్డులో గాని, మునిసిపాలిటీలో గాని, కార్పొ రేషనులో గాని, వెళ్లి వాటికి సంబంధించిన పర్మిషన్సు ఇవ్వాలి. ఇప్పటి వరకూ వున్న పద్ధతి అది. అయినా ఆ పర్మిషను ఇవ్వలేదు. కాని ఇందులో ఢిల్లీ పోలీసులు గాని, ఢిల్లీలో నిర్ణయించిన విధివిధా నాలు ఏమిటో కూడా తెప్పించుకుని, పోలీసు డిపార్టుమెంటు కూడా ఏదైనా రిజిస్ట్రేషనులో ఇన్‌వాల్వు

చేయడానికి అవకాశం ఉంటే చట్టాన్ని పరిశీలించి, ఆ పద్ధతిలో తీసుకురావడానికి ప్రభుత్వం తప్పకుండా ఆలోచిస్తుంది, పరిశీలిస్తుంది.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : మోస్టు కమిటెడ్ క్రిమినల్సుకి ఈ ఫాం హౌసెస్ అడ్డాగా మారాయన్న విషయాన్ని నెల క్రితం ఒక న్యూస్ పేపరులో ప్రముఖంగా వచ్చింది. అక్రమాలను పట్టించుకోని పోలీసులు – అడ్డాలుగా ఫాం హౌసులు అని అక్కడ ఉటంకించారు కాబట్టి దానిని ఏ దృష్టితో చూసి, మన రాష్ట్ర స్థాయిలో ఎటువంటి విధివిధానాలు నిర్ణయం చేసినప్పటికీ కూడా unless it is percolated down to the grass roots దాని వల్ల ఏం ప్రయోజనం ఉంటుంది? క్రింది స్థాయి అధికారులపై సరైన యాక్షను తీసుకోవడం గాని, క్రిందిస్థాయి పోలీసు అధికారులను సెన్సిటైజు చేయడంలో మనం సఫలీకృతం అవుతున్నామనే మాటను గుర్తించి, ఆ విధంగా చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. జానా రెడ్డి: అధ్యక్షా, న్యూస్‌పేపర్లలో రావడం చూసి, ఇక్కడ మనం మాట్లాడటం ఇదొక సాంప్రదాయం అయింది. ఇక్కడ వచ్చినటువంటి ప్రతి వార్తను కూడా డిపార్టుమెంటులో పరిశీలించి జాగ్రత్త వహిస్తోంది. ఇప్పటికే కొన్ని డ్యూటీస్ ఉన్నాయి. అడ్డాలుగా మారిన ఫాం హౌసులు ఉంటే ఉండవచ్చు. గార్డెన్లు ఉండవచ్చు. గోడచాటున వుండ వచ్చు. ప్రతిరోజూ వారు ఏదో ఒక విధంగా ఒక చోటును అడ్డా చేసుకోవచ్చు. వీరందరినీ కనిపెట్టడానికి దొంగతనం చేసే, నేర ప్రవృత్తి కలవారందరిని. వీరందరినీ కనిపెట్టడానికి పోలీసులకు కొన్ని విధివిధానాలు ఉన్నాయి. పరిధులు ఉన్నాయి. అవి పని చేస్తూనే ఉన్నాయి. కాని అడ్డాలు అన్న పరిస్థితి గురించి మా వద్ద యాక్షను ప్లాను ఉంది. ఇంకా సభ్యులు అడిగిన ప్రశ్నలను గమనించి, ఆ విషయాలన్నీ యాక్షను ఫాంలో మార్క్ చేసుకుంటాము. ఈ సందర్భంలో వ్యక్తుల నుంచి కూడా మాకు సమాచారం అందించడానికి సహకరించడానికి మేము కోరుతున్నాము. అందుకు గాను పటిష్టమైన చర్యలు తీసుకుంటామని సభ్యులకు తెలియజేస్తున్నాను.

**ఎస్.జి.టి. ఉపాధ్యాయులు**

**Q. No. 68 (989)**

MR.CHAIRMAN: Question No. 68 (989) is withdrawn by the Members.

**గుంటూరు జిల్లాలోని పి.హెచ్.సి.లలో ఖాళీగా ఉన్న పదవులు**

ప్రశ్న నెం. 69 (765)

సర్వశ్రీ డా. రాయపాటి శ్రీనివాస్, కె.ఎస్. లక్ష్మణ రావు

గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) గుంటూరు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఖాళీగా వున్న వైద్య అధికారి పదవుల సంఖ్య ఎంత?

ఆ) ఆ పదవులను భర్తీ చేయకపోవడానికి గల కారణాలు ఏమిటి?

ఇ) సదరు పదవులను ఎప్పటిలోగా భర్తీ చేయడం జరుగుతుంది?

ఈ) గుంటూరు జిల్లాలో 24 గంటల పాటు పని చేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సంఖ్య ఎంత?

ఉ) 24 గంటల క్లినిక్కులలో పని చేయడానికి అదనపు మెడికల్, పారామెడికల్ సిబ్బందిని నియమించడం జరుగుతుందా?

ఊ) జిల్లాలోని అన్ని పిహెచ్‌సి లకూ ఈ సదుపాయాన్ని విస్తరించే ప్రతిపాదనలు ఏవైనా వున్నాయా?

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ సంబాని చంద్రశేఖర్) :

అ) 15 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పదవులు ఖాళీగా ఉన్నాయి.

ఆ. 01.02.2008 నుండి 06.02.2008 వరకు జరిగిన కౌన్సిలింగులో 55 ఖాళీలను భర్తీ చేయడం జరిగింది. మిగిలిన 15 పదవులలో చేరడానికి అభ్యర్థులు ఆసక్తి చూపని కారణంగా అవి ఖాళీగా ఉన్నాయి.

ఇ. భవిష్యత్తులో జరిపే నియామకాల ద్వారా ఖాళీలను భర్తీ చేయడమవుతుంది.

ఈ. 32 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు.

ఉ. కాంట్రాక్టు ప్రాతిపదికపై అదనంగా 52 మంది స్టాఫ్ నర్సులను 10 మంది స్పెషలిస్టులను నియమించడమయింది.

ఊ. లేదండి.

డా. రాయపాటి శ్రీనివాస్ : అధ్యక్షా, గుంటూరు జిల్లాలో పిహెచ్‌సిలలో 70 దాకా పోస్టులు చాలా కాలంగా ఖాళీగా ఉండి, గౌరవ మంత్రిగారు చెప్పినట్లు ఈ మధ్య జరిగిన రిక్రూట్‌మెంట్సులో 55 మందిని రిక్రూట్ చేశామన్నారు. సంతోషం. ఇప్పుడు ఈ 70 ఖాళీలన్నది ఆల్‌రెడీ ఎగ్జిస్టింగ్ పిహెచ్‌సిలలో ఉన్న పోస్టులా? ఇప్పుడు కొన్ని 24 గంటల పిహెచ్‌సిలు కూడా చేశారు. దానిలో స్టాఫ్ పేట్రన్ ఉంటుందా? ఆ పేట్రన్‌కు సంబంధించిన స్టాఫ్‌ను కూడా కలిపి వచ్చే ఖాళీలా అని తెలియజేయవలసిందిగా మంత్రి గారిని అడుగుతున్నాను. అదే విధంగా డాక్టర్సుతో బాటుగా 24 గంటల పిహెచ్‌సిలు అనేసరికి జనరల్‌గా స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్సు, హెల్తు అసిస్టెంట్సు, ఫార్మాసిస్టులు, హెల్తు సూపర్‌వైజర్సు రిక్వయిర్‌మెంటు ఉంటుంది. అది ఏ స్టేజ్‌లో ఉందో తెలియజేయవలసిందిగా మంత్రి గారిని అడుగుతున్నాను.

మ.11.30

అదేవిధంగా నేరుగా దీనికి సంబంధం లేకపోయినప్పటికీ మంత్రివర్యులను అడిగేది. గుంటూరు జిల్లాలో సమారు 15 వెహికల్స్ జీబులు కానివ్వండి, యాంబులెన్స్ కానివ్వండి, మెడికల్ అండ్ హెల్త్ వాళ్ల దగ్గర నాలుగు సంవత్సరాల క్రితం అవి పనికి రావని, వెహికల్స్ ట్రాన్సిపోర్టబుల్‌గా లేవని రిప్రజెంటేషన్ ఇచ్చినా కూడా అవి అట్లాగే ఉన్నాయి, వాడుకోవడం లేదు, డిస్పోస్ చేయడం లేదు, వాటన్నింటిని డిస్పోస్ చేసి, క్రొత్త వెహికల్స్ ఇచ్చే ప్రతిపాదన ఏమైనా వుందా అని గౌరవ మంత్రిగారిని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ కె.యస్.లక్ష్మణరావు : అధ్యక్షా, 15 ఖాళీలు ఉన్నాయి అన్నారు. ఈ రిక్రూట్ చేసిన 55 మందిలో కూడా ఎంతమంది చేరతారో డౌటే, అయితే, ఈ 15 ఖాళీలు ఉన్న పి.హెచ్.సిలు అన్నీ కూడా పల్నాడు ప్రాంతంలోనివే, మీకు తెలుసు మీరు కూడా ఇటీవల పల్నాడు ఉత్సవాలకు పల్నాడు వచ్చారు.

మిస్టర్ ఛైర్మన్: చాలా సార్లు వచ్చాను.

శ్రీ కె.యస్.లక్ష్మణరావు: ఇటీవల లేటెస్ట్‌గా వచ్చారు. ఆ పల్నాడులో 9 మండలాలు ఉన్నాయి. అక్కడ ఉన్న, పి.హెచ్.సిల అన్నింటిలో కూడా డాక్టర్స్ లేరు. మంత్రివర్యులు ఏమంటున్నారంటే, భవిష్యత్ రిక్రూట్‌మెంట్‌లో వాళ్లు వస్తారంటున్నారు. అది ఎప్పుడు జరుగుతుందో, వాళ్లు ఎప్పుడు వస్తారో తెలియదు. ఈ లోపు అక్కడున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏమి చేయబోతున్నారు, తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ యస్.చంద్రశేఖర్: అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగినట్లు 24 హవర్స్ హాస్పటల్స్‌లో, పి.హెచ్.సిలలో కూడా రిక్రూట్‌మెంట్ పేట్రన్ జరుగుతుంది. మొదట ఈ నెల ఫిబ్రవరి 1 నుండి 6 వరకు కౌన్సిలింగ్ చేయడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ ద్వారా 1015 వేకెన్సీలను నింపడం జరిగింది. పల్నాడు ప్రాంతమే కాదు, రాష్ట్రం మొత్తం మీద 444 వేకెన్సీలు ఉన్నాయి. అవి 22వ తేది తరువాత 2nd కౌన్సిలింగ్ ద్వారా ఈ 444 వేకెన్సిలను నింపడం జరుగుతుందని గౌరవ సభ్యులకు సవినయంగా తెలియజేస్తున్నాను. అదేకాకుండా ముఖ్యంగా డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో ఇప్పటివరకు రెగ్యులర్ వెకెన్సీను, 3 వేల డాక్టర్ పోస్టులు నింపిన ఘనత కూడా ఈ ప్రభుత్వానికి దక్కుతుందని సవినయంగా మనవిచేస్తున్నాను.

శ్రీ టి.జి.వి.క్రిష్ణారెడ్డి: అధ్యక్షా, నేను వేయలనుకున్న అనుబంధ ప్రశ్న వారు వేశారు. నేను పల్నాడు ప్రాంతానికి చెందిన వాడిని కాబట్టి, మీ ద్వారా మినిస్టర్‌గారిని అడిగేదేమిటంటే, వాటి దుస్థితి తెలుసుకోవడానికి వారు ఒక పర్యటన కార్యక్రమాన్ని ఏమైనా చేట్టనున్నారా?

**ఇ.పి.సి. విధానం క్రింద ప్రాజెక్టుల నిర్మాణం**

ప్రశ్న నెం. 70 (1139)
సర్వ శ్రీ అనుముల రేవంత్ రెడ్డి, పల్లె రఘునాథ రెడ్డి

గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో ఇపిసి పద్ధతిపై నిర్మించాలని ప్రతిపాదించిన ప్రాజెక్టుల సంఖ్య ఎంత:

ఆ) కాంట్రాక్టర్లు డిపిఆర్‌లను సమర్పించి ప్రాజెక్టుల సంఖ్య ఎంత:

ఇ) చెల్లించిన మొత్తాలతో సహా కాంట్రాక్టర్ల నుండి డిపిఆర్‌లు పొందకుండా మొత్తాలను చెల్లించిన ప్రాజెక్టుల సంఖ్య ఎంత?

**భారీ, మధ్యతరహా సాగునీటి మంత్రి (శ్రీ పున్నాల లక్ష్మయ్య)**

అ) రాష్ట్రంలో ఇపిసి పద్ధతిపై 58 సాగునీటి ప్రాజెక్టులను నిర్మించాలని ప్రతిపాదించడమయింది.

ఆ) ఒప్పందంలోని మినహాయింపు నిబంధన ప్రకారం, కాంట్రాక్టర్లు డిపిఆర్‌లను సమర్పించాల్సిన అవసరం లేదు.

ఇ) ఒప్పందపు షరతుల ప్రకారం మాత్రమే పనులకు మొత్తాలను తెల్లించడమవుతున్నది.

శ్రీ అనుముల రేవంత్ రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు సభకు సమధానం చెప్పేటప్పుడు మొత్తం టెండర్ షెడ్యూల్‌లోని కండీషన్స్ మొత్తం చూసారో లేదో. చాలా స్పష్టంగా ఇ.పి.సి అంటే Engineering Procurement Construction, అంటే టెండర్ షెడ్యూల్ గవర్నమెంట్ పిలిచేటప్పుడే, ఇక్కడ నుంచే నీళ్లను అక్కడ ప్రాంతానికి తీసుకువెళ్లాలి, అంటే ఇంత కెపాసిటి, ఇంత వాటర్ కావాలని, తీసుకువెళాలని టెండర్ పిలుస్తున్నారు. కాంట్రక్టర్లు ఇ.పి.సిలో, కంప్లీట్‌గా detailed survey report చేసి, దానితోబాటు రేట్లు కోడ్‌చేసి దేనికెంత చేస్తున్నారో, అది స్పష్టంగా ప్రభుత్నానికి సమర్పించిన తరువాతనే, వాటిని యస్.ఇ గారు పరిశీలించి వాటిలో ప్రభుత్వానికి అవసరం లేనివి, ఒక వేళ్ల ఎక్కడైనా సంపులు కట్టాలన్నా, రిజర్వాయర్లు కట్టాలన్నా, కాలువలు తీయాలన్నా, ఏదైనా వుంటే ఒక వేళ అడిషనల్ అనుకంటే, గవర్నమెంట్ వాటిని డిలేట్ చేసి, ఏదైతే కాంట్రాక్టర్ సబ్‌మిట్ చేశాడో, దానిలో రేట్లేమయినా తగ్గించేది ఉంటే, వాటి విలువలు త గ్గించి, ఫైనలైజ్ చేసిన తరువాతనే కాంట్రాక్టర్‌కు అగ్రిమెంట్ చేయాలి.

రెండవది, కాంట్రాక్టర్ ఏదైతే ఇచ్చాడో ఎంత టైమ్‌లో ఏ వర్క్ కంప్లీట్ చేస్తాడో, ఏ టైమ్‌లో ఎక్కడ నుండి ఎక్కడకు కంప్లీట్ చేస్తాడో కూడా డి.పి.ఆర్‌లో స్పష్టంగా పొందుపరచాలి. ఇవన్నీ ఇచ్చిన తరువాతనే ప్రభుత్వం పేమెంట్ సెటిల్ చేయాలి. కాని మంత్రిగారు చెప్పినట్లు 58 ప్రాజెక్టులలో ఇంతవరకు నాలుగు సంవత్సరాలైంది. ఒక్క కంపెనీ కూడా, ఒక్క వర్క్ విషయంలో కూడా detailed project report submit చేయలేదు.

ఈ రోజు ప్రభుత్వం, కాంట్రాక్టర్ సబ్‌మిట్ చేసిన రిపోర్టు కరెక్ట్‌గా వుందో లేదో, చూసుకోవడానికి ఒక ఐ.బి.యం అంటే Internal Bench Mark, అనే ఒక సర్వే చేసి, ఒక డాక్యుమెంట్ రెడిగా పెట్టుకుంటుంది. అది ఎందుకంటే, contractor detailed project report ఎప్పుడైతే సబ్‌మిట్ చేసి టెండర్ వేస్తాడో, కాంట్రాక్టర్ వేసిన దానికి, ప్రభుత్వం దగ్గర ఉన్న దానికి, కంపేర్ చేసుకునేదానికోసం Internal Bench Mark report ఉంటుంది. అంటే దానిని basic

para meters అంటారు. ఈ రోజు ప్రభుత్వం ఏమిచేస్తుందంటే, కాంట్రాక్టర్ అడిగిన విధంగా పేమెంట్‌లు ఇవ్వడం లేదు. Internal Bench Mark ప్రకారం adhoc payments చేసుకుంటూ పోతుంది. నాలుగు సంవత్సరాలైంది, మంత్రిగారు ఇప్పుడు చెపుతున్నారు అసలు నిబంధన ప్రకారం డి.పి.ఆర్ ఇవ్వాల్సిన అవసరం లేదంటున్నారు. అది చాలా తప్పు. దీని మీద మంత్రిగారు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి. ఎందుకంటే, జనరల్‌గా మొత్తం కండీషన్స్ ఏవైతే ఉన్నాయే అన్నీ మంత్రిగారికి చూపిస్తారు. డి.పి.ఆర్ ఇవ్వాల్సిందేనని దాంట్లో స్పష్టంగా ఉన్నది. దాని మీద స్పష్టంగా చెప్పమని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇ.పి.సి టర్న్ కీ సిస్టంలో కాంట్రాక్టర్లకు ఏఏ అర్హత, అనుభవను బట్టి ఎంపిక చేశారు. నిజంగా ఎంపిక చేసిన కంపెనీలకు నిజమైన infrastructure, financial abilities వుంటే, ఎందుకు సబ్-కాంట్రాక్టర్లకు అందజేస్తున్నారు. ఈ సబ్-కాంట్రాక్టర్లు చేయడంవల్ల, నాసిరకం పనులు జరుగుతున్నాయి. కోట్లాది రూపాయల ప్రజల సొమ్ము దుర్వినియోగం అవుతావుంది. ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా అడుగుతున్నాను. ఎవరికైతే కాంట్రాక్ట్‌లు ఇచ్చారో, వాళ్లే చేసేటట్లు ఈ ప్రభుత్వం ఏమైనా ఆదేశాలు జారీచేసే అవకాశం వుందా?

రెండవది, కాంట్రాక్టర్లు సకాలంలో పనులు జరపకపోతే లిక్విడేషన్ చార్జీలు కలెక్ట్ చేస్తామని ప్రభుత్వం చెప్పింది. ఇన్ని ప్రాజెక్టులలో ఎంతమంది దగ్గర ఆ లిక్విడేషన్ చార్జీలు కలెక్ట్ చేసింది. మూడవది, నాణ్యతా ప్రమాణాలను పరిశీలన చేసేదానికి, 3rd party control Agencyని 18 మందితో ఏర్పాటు చేశారు. వీళ్లేవ్వరూ కూడా చేయాల్సిన పరీక్షలుగాని, తనిఖీలు గాని చేయలేదు. కాంట్రక్టర్లతో వీళ్లు అనుకూలమైపోయి బిల్లులుచెల్లించాలని ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తున్న మాట వాస్తమేనా? నాలుగవది, ఇ.పి.సి కాంట్రాక్ట్ డిజైన్ మార్చితే వచ్చే సొమ్ము కాంట్రాక్టర్లకే చెందుతుందని ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు వార్త వచ్చింది. కాదూ, రాష్ట్ర ప్రభుత్వానికి చెందాలని విజిలెన్స్ కమీషన్ వాళ్లు ఇచ్చారు. ఈ సొమ్ము రాష్ట్ర ప్రభుత్వానికి చెందుతుందా? కాంట్రాక్టర్లకు చెందుతుందా? రాష్ట్ర ప్రభుత్వానికి చెందితే, ఎంత ఇంతవరకు ఖజానాకు చేరింది?

మ.11.40

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- అధ్యక్షా, స్పష్టంగా చెప్పాలంటే నా ఛాంబర్‌కు పిలిపించుకుంటాను. ఎంత సమయానికి అన్నది చెప్పలేను. మేము వాస్తవమే చెబుతున్నాము. తప్పులు గాని, తప్పుడు సమాచారం గాని చెప్పడం లేనే లేదు. ఇ.పి.సి లో డి.పి.ఆర్ అనేది డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు సబ్‌మిట్ చేయాల్సిన అవసరం లేదు అని చాలా స్పష్టంగా చెబుతున్నాను కానీ ఈ విధానం లోపట నిర్మాణ సంస్థలు కాంట్రాక్ట్ పొందిన తర్వాత , ఇన్‌వెస్టిగేషన్, డిజైన్ చేయాల్సిన బాధ్యత వుంది . మెన్ అండ్ మెటీరియల్ ప్రొక్యూర్ చేయాల్సిన అవసరం వుంది, తర్వాత నిర్మాణ కార్యక్రమాలు చేయాల్సిన అవసరం వుంది. ఈ నిర్మాణ సంస్థ డిజైన్స్ మన డిపార్టుమెంటుకి సబ్‌మిట్ చేయాల్సిన అవసరం వుంది . డిజైన్ సబ్‌మిట్ చేసిన తర్వాత దాని అనుమతి పొందిన తర్వాత దానికి కావలసిన డీటైల్డ్ క్వాంటిటీసు, ఎస్టిమేట్సు కేవలం సీవరేజు మరియు అదర్ టాక్సెస్ కోసం మాత్రమే సబ్‌మిట్ చేయాల్సిన అవసరం ఉంటుంది . డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు సాధారణంగా లైన్ ఎస్టిమేట్‌లతో

అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ చేస్తారు . డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్సు ప్రభుత్వమే గత విధానాలకు అనుగుణంగా తయారు చేయించిన దాఖలాలు ఉన్నాయి . కానీ ఇప్పుడు కొత్త సిస్టమ్‌లో డీపీఆర్‌లు తయారు చేయాల్సిన అవసరం లేదు . తర్వాత ఏదైతే ఏజన్సీ డీటైల్ ఎస్టిమేట్ చేస్తుందో ప్రతి 20 మీటర్ల చొప్పున డీటైల్స్ లిస్టు చేయాల్సిన అవసరం ఉంది . ఇది చాలా వివరంగా చెప్పాల్సిన అవసరం ఉంది . ఈ కొత్త విధానం లోపట డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్సు సబ్‌మిట్ చేయాల్సిన అవసరం లేదని మరోసారి స్పష్టంగా చెబుతున్నాను . ఇక మిగతా అవసరాలు ఏవైతే ఉన్నాయో గౌరవ సభ్యులు అడిగిన దానికి ఈ కాంట్రాక్టింగ్ ఏజన్సీస్ ఎలా చేశారు అనేది ముఖ్యం . క్యాటగిరీ-I లో వందకోట్లు పై చిలుకు పనులకు సంబంధించిన ఏజన్సీలను పందొమ్మిది మందిని, రెండవ క్యాటగిరీలో దాదాపు 65 ఏజన్సీలను ఈ రెండూ కాకుండా మిగతా ఓపెన్ క్యాటగిరీలో క్వాలిఫికేషన్ క్రైటేరియా ఓపెన్ కాంపిటీషన్ మాదిరిగా చేశాము .

తర్వాత రెండవ ప్రశ్న లిక్విడేటెడ్ డ్యామేజెస్ వసూలు చేస్తున్నారన్న విషయం . కాంట్రాక్టర్లు ఈ ఒప్పందాలలో 49 శాతం మేరకు పనులు అప్పగించే అవకాశాన్ని ఈ యొక్క ఇ.పి.సి విధానంలో పొందుపర్చడం జరిగింది . మిగతా పనులన్నీ వాళ్లే చేయాలి . ఎవరైతే సబ్ కాంట్రాక్టు చేస్తారో అది ప్రభుత్వ అనుమతి తీసుకోవలసిన అవసరం ఉంది . కరప్షన్ గురించి మీ దృష్టికి ఏదైనా ఉంటే మాకు సమాచారం ఇవ్వండి . ఈ విధానం లోపట 49 శాతం మేరకే సబ్ కాంట్రాక్టు ఇచ్చే అవకాశం ఎంపిక కాబడ్డ కాంట్రాక్టు పొందిన నిర్మాణ సంస్థలకే ఆ 49% మందికే ఆ అవకాశం ఉంది .

ఇక లిక్విడేటెడ్ డ్యామేజెస్ ఎప్పుడైతే నిర్మాణ సంస్థలు మైలు స్టోన్సు ప్రకారం తర్వాత వాళ్ల ఒప్పందాల మేరకు నిర్మాణం చేపట్టడం వాటి మీద లిక్విడేటెడ్ డ్యామేజెస్ వసూలు చేస్తున్నాం . వివరాలు కావాలంటే ప్రత్యేకించి వేరే ప్రశ్న వేసినా పరవా లేదు . లేకుంటే లిక్విడేటెడ్ డ్యామేజెస్ లిస్టు స్వయంగా మీ అడ్రస్‌కు పంపిస్తాము .

మూడవది క్వాలిటీ కంట్రోల్ థర్డ్ పార్టీ అంటున్నారు . మొట్ట మొదటి సారిగా రాష్ట్రంలో నాణ్యతే ప్రధానంగా భావించి కల కాలం ఈ ప్రాజెక్టులు మనగాలి అనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ నీటిపారుదల శాఖ ద్వారా ఇంజనీర్లు ఏదైతే క్వాలిటీ పరీక్షిస్తారో ఇది కాకుండా there is a Quality Control Department in the A.P., ఆ క్వాలిటీ కంట్రోల్ పర్యవేక్షణే కాకుండా ఇప్పుడు నిర్మాణ సంస్థలు కూడా ఆయా ప్రాంతాల నిర్మాణ స్థలాలలో కూడా ల్యాబరేటరీస్ ఏర్పాటు చేసి వాళ్లు కూడా క్వాలిటీ కంట్రోల్ పరిరక్షించాల్సిన అవసరం ఉంది . ఈ మూడు విధానాలే కాకుండా మరో కొత్త విధానం వీళ్లందరికీ సంబంధం లేకుండా థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వమే ఈ దేశంలో మొట్టమొదటి సారిగా ప్రవేశ పెట్టింది . దీనికి అనుగుణంగా వారి అనుమతి లభించిన తర్వాతనే ఆ మెటీరియల్ కానీ ఆ పద్దతి కానీ కొనసాగించే అవకాశం ఈ థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్‌లో పొందుపర్చ బడింది . ఈ విధంగా అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చాను.

ఇ.పి.సి విధానంలో the amout is fixed, the quoted value is fixed. There will not be any change. Whether there will be any change in the quantities or otherwise that is to the account of the contractor alone. Time and quantity is fixed and there is no change in that and no deviation in that. Fixed time and fixed amount.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి :-మంత్రిగారు డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు ఎస్టిమేషను అంటున్నారు అధ్యక్షా, డీటైల్డ్ ఎస్టిమేషను ఇవ్వకుండా పేమెంటు షెడ్యూలు ఇవ్వడానికి లేదు అధ్యక్షా . మంత్రిగారు ఆ పాయింట్‌ను డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు లేదు, కాకపోతే డీటైల్డ్ ఎస్టిమేటు ఉంటుందంటున్నారు అధ్యక్షా . ఏ వర్కు అయినా టెండరు వేసే ముందు కాంట్రాక్టరు డీటైల్డ్ ఎస్టిమేట్సు వేయాలి. That is called detailed project report అధ్యక్షా . కాబట్టి కాంపిటీషన్ జరిగినప్పుడు దానిప్రకారమే టెండరు వేయాలి . కాబట్టి మంత్రిగారు ఏ ప్రకారంగా పేమెంట్లు ఇస్తున్నారు . ఈ రోజు కాంట్రాక్టర్లు ఏ ప్రకారంగా పని చేస్తున్నారు, వాళ్లకి ఏ ప్రకారంగా పేమెంట్లు ఇస్తున్నారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- అధ్యక్షా, ఇది ఒక విధానానికి సంబంధించిన అంశం . చాలా స్పష్టంగా ఒప్పందాల మేరకే చెల్లింపులు చేస్తున్నాము . ఒప్పందాల మేరకు చెల్లింపు చేయనట్లయితే తప్పనిసరిగా ఆ అధికారుల మీద చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది . అదే విధంగా ఈ విధానంలో అటువంటి పద్ధతి లేకపోతే సభ దృష్టికి కానీ నా దృష్టికి కానీ మీరు తీసుకు వచ్చినట్లయితే ఆ ప్రత్యేక అంశాలలో చాలా స్పష్టమైన సమాధానం వస్తుంది . కానీ నేను ఒకటే అడుగుతున్నాను ఈ విధానం ప్రపంచంలో మొట్ట మొదటి సారిగా కొన్ని దేశాలలో జరుగుతున్నప్పటికీ ఈ విధానం ఇరిగేషన్ శాఖలో మొదటిసారిగా తీసుకు రావడం జరిగింది . దీంట్లో మార్పులు కూడా చేయడం జరిగింది. గతంలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శాఖ లోపట ఉన్నత స్థాయిలో ఈ సమావేశం ఏర్పాటు చేసి దీన్ని క్రోడల్ సిస్టంగా ప్రవేశ పెట్టబడింది . మీకు ఈ విషయం మీద అవగాహన కల్పించడానికి పవర్ పాయింట్ ప్రజెంటేషను కానీ లేకపోతే నేను ప్రత్యేకంగా ఈ సమాచారం అంతా నేను చెబుతాను . మీ అందరి సలహాలు మాకు అవసరం అని నేను కోరుతున్నాను . మా దగ్గర ఉన్న సమాచారం నేను అందజేస్తాను . ఆ తర్వాత చర్చిద్దామని చెబుతున్నాను . We have not closed our doors. We are opene for good suggestions.. However it is good, it is debatable Once you go through this, we will look into it.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## ఇంటర్‌మీడియట్ కోర్సు పుస్తకాల ముద్రణ

ప్రశ్న నెం .8-ఎ,(70-A) శ్రీ నాగపూరి రాజలింగం,

గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) 2007-08 సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సర కోర్సుల, భాషా పుస్తకాల ముద్రణను ప్రైవేట్ పార్టీలకు అప్పగించిన విషయం వాస్తవమేనా;

ఆ) ఇంగ్లీషు-I, ఇంగ్లీషు-II ముద్రణ, పంపిణీని తెలుగు అకాడమీకి అప్పగించడానికి బదులుగా, సీఫెల్ పేరిట ప్రైవేట్ పబ్లిషర్లకు అప్పగించిన విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, అందుకు గల కారణాలేమిటి;

ఈ) ఈ విషయంలో బోర్డుకు అందిన హనరోరియమ్ మొత్తం ఎంత;

ఉ) 2008-09 సంవత్సరానికి గాను భాషా పుస్తకాల ముద్రణ పంపిణీని తెలుగు అకాడమీకి అప్పగిస్తారా?

**ఉన్నత విద్యా శాఖ మంత్రి (డి . శ్రీనివాస్)**

అ) లేదండీ

ఆ) 2007-08 విద్యా సంవత్సరం నుంచి ఇంగ్లీషు భాషా పాఠ్య పుస్తకాల లేఖనం, ముద్రణ సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీషు, ఫారన్ ల్యాంగ్వేజెస్(సీఫెల్)కు అప్పగించడమయింది . సీఫెల్ ఒక డీమ్‌డ్ విశ్వవిద్యాలయం . ప్రైవేట్ పబ్లిషరు కాదు .

ఇ) సీఫెల్‌కు పనిని అప్పగించడానిక కారణం, మొదటిగా తగినంత భాషా నైపుణ్యం, పేరు పొందిన ప్రొఫెషనల్ సంస్థ ద్వారా ఇంగ్లీషు పాఠ్య పుస్తకం నాణ్యతలను మెరుగుపరచడం . రెండవదిగా భాషా పాఠ్య పుస్తకం, నాన్ డిటేల్, గ్రామర్ అర్థవంతమైన విధానం ద్వారా ఏకీకృతపరచడం .

ఈ) ఇంగ్లీషు భాషా పాఠ్య పుస్తకాలపై ఇప్పటి వరకు ఎటువరి రాయల్టీ మొత్తం అందలేదు .

ఉ) అవునండి . ఇంగ్లీషు భాషా పుస్తకాలు తప్ప ఇతర పుస్తకాలు అన్ని తెలుగు అకాడమీకి అప్పగించడం జరుగుతుంది .

శ్రీ ఎన్.రాజలింగం :- అధ్యక్షా, తెలుగు భాష మీద ఉన్న అభిమానంతోని మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలను గౌరవించుకున్న మన పెద్దలు మనకు తెలుగు అకాడమీనే సృష్టించారు . అది నడపడానికి ఒక సంస్థ ఈ పుస్తకాల ప్రింటు మీద వచ్చే ఆదాయాలతో ఆ సంస్థ నడపడానికి ఆధారంగా ఉండే పరిస్థితి . దురదృష్టం గత కొన్ని సంవత్సరాల నుంచి ఉన్నత విద్యా శాఖ అనుమతితో ఈ కార్యక్రమాలు జరుగకుండా సీఫెల్ పేరు మీద విజయవాడలో ఉన్నటువంటి ఒక వెంకటేశ్వర గుడి వారు అనే బ్రాహ్మణులు, వ్యాపారస్థులు ఈ కార్యక్రమాన్ని వాళ్లకు అప్పచెబితే సుమారు పది పదిహేను లక్షల పుస్తకాలు నాన్-డీటైల్స్, గ్రామర్‌తో కలుపుకొని వాళ్లు ప్రింటు చేయడం జరిగింది .

ఉ. 11.50

ఒక్కొక్క పుస్తకం మీద మరీ 80/-రూపాయలు చార్జి చేసినందువల్ల, పిల్లలు గూడా మార్కెట్లో పుస్తకాలు కొనడం లేదు. వారి పరిస్థితి గూడా ఇబ్బందిగా మారి పైగా సుమారు ఆరు, ఏడు కోట్ల రూపాయల ఆదాయం కనీసం మన తెలుగు అకాడ మీకి సంవత్సరానికి వచ్చేటటువంటిది, సంవత్సరానికి రెండు, మూడు కోట్ల రూపాయలైనా ఆ సంస్థ కాపాడుకుంటుదనేది వుంటే, ఆ అవకాశాన్ని కూడా దూరం చేసి ప్రవేటు వ్యక్తులకు అప్పజెప్పడం చాలా విచారకరం . అధ్యక్షా, మరి ఇది ఏదో సీఫిల్ సంస్థ మంచిగా వుంటుందని అంటున్నారు. ఇన్ని సంవత్సరాల నుంచి నడుస్తుంది, ఎప్పుడైనా English I & IIకు సంబంధించిన కోర్సులు అవి. మరి ఈ మధ్య కాలంలో అట్లా రావడం చాలా విచారకరం . మంత్రి గారు ఇకనైనా మన సంస్కృతిని, సాంప్రదాయాన్ని కాపాడుకోవడానికి ఏర్పాటు చేసుకున్న సంస్థ తెలుగు అకాడమి కనుక దానిని కాపాడుకోవడానికి మంత్రి గారు చొరువ

తీసుకుని, ఇక నుండైనా మరి ఇటువంటి ఒక అకాడమీని కాపాడుకోవడానికి వుండే sourceను మరి కాపాడి, ఈ ప్రింటింగ్ వ్యవహారాలు సంస్థకు అప్పజెప్పుతార అని మీ ద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, ప్రధానంగా సీఫిల్ అనేది ప్రవేటు సంస్థ కాదు. సీఫిల్‌కు ఇవ్వడానికి కారణమేమంటే తెలుగు అకాడమీ ద్వారా మొత్తం పుస్తకాల ప్రచురణ జరుగుతున్నప్పటికి కూడా ఇంగ్లీషు పుస్తకాలల్లో చాలా పొరపాట్లు వస్తున్నాయి. దాని ప్రచురణలో గాని, వేరే అంశాల్లో, ప్రింటింగ్‌లో కాని లోపాలు వస్తున్నాయనే representations విద్యార్థుల దగ్గర నుండి, టీచర్ల దగ్గర నుండి వచ్చిన దృష్ట్యా, ఒక professional institutionsకు ఇవ్వాలన్న బావనతోటి, ఒక Deemed Universityగా వుండి , ఈ మధ్య కాలంలో ఒక సెంట్రల్ యూనివర్సిటి క్రింద మారిన సీఫెల్‌కు ఇవ్వడం జరిగింది. CEIFEL is absolutely a professional organisation. చాలా బ్రహ్మాండంగా వాళ్లకు అప్పజెప్పిన తరువాత గొప్ప మార్పు వచ్చింది. అదే కాకుండా ఈ ఇంగ్లీషు పుస్తకాల ధర 2005-06లో 94/- రూపాయలు వుండేది. 2006-07కు వచ్చె సరికి అప్పట్లో text book వేరుగా వుండేది. నాండిటైల్ book వేరుగా వుండేది. గ్రామర్ బుక్ వేరుగా వుండేది. 2005-06లో ఈ మూడు పుస్తకాలు కలుపుకుని 94/- రూపాయలు వుంటే 2006-07లో 91/-రూపాయలకు తగ్గింది 94/- రూపాయల నుండి. 2007-08లో ఇంకా further గా integrated bookగా తయారు చేసి, it has come down to Rs.85/-. క్వాలిటిలో బ్రహ్మాండంగా improvement వుంది. languageలో బ్రహ్మాండమైన improvement వుంది కనుక ఇది ఖచ్చితంగా ఒక reputed institution వారి ద్వారా చేయడం వల్ల, కనుక పిల్లలకు ఒక లబ్ది చేకూరుతుంది. పిల్లలు, they are all happy with the new printing. ఈ రకమైన book ఇప్పుడు integrated దీంట్లో regular prose, Non-detailed , and Grammar మూడు కలిపి ఒక integrated bookగా తయారు చేసినారు. Students are in general happy with this. ఈ మూడు సంవత్సరాలుగా per example, తెలుగు అకాడ మి ప్రచురణలు చేసినపుడు, 2004-05లో వారి టోటల్ అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం 15 కోట్ల 98 లక్షల పై చిలుకు అయితే, దాంట్లో English పుస్తకాల ద్వారా వచ్చింది మూడు కోట్లు. అపుడు తెలుగు అకాడమి చేసినపుడే. 2005-06కు వచ్చినప్పటికి, 13కోట్ల 80 లక్షలైతే, ఇంగ్లీషు వల్ల వచ్చింది 2కోట్ల 75 లక్షలు. 2006-07లో 15 కోట్ల 11 లక్షలైతే, ఇంగ్లీషు వలన వీరు ప్రింట్ చేసింది 3 కోట్ల 25 లక్షలు. 2007-08వ సంవత్సరానికి వచ్చే సరికి తెలుగు అకాడమి యొక్క ప్రింటింగ్ ద్వారా వచ్చిన ఆదాయం 17 కోట్ల 38 లక్షలకు పెరిగితే ఈ సిఫిల్ ద్వారా ప్రింటింగ్ చేసిన ఇంగ్లీషు పుస్తకాలకు తెలుగు అకాడమికి ఏమాత్రము సంబంధం లేదు. అది సుమారుగా 3 కోట్ల రూపాయల వరకు ఉంటుందని ఊహిస్తున్నాము. కనుక దీంట్లో ఏ మాత్రము విద్యార్థులకు బారం కావడం లేదు. విద్యార్థుల బారం తగ్గింది. Quality of the book is very much improved. కనుక దీంట్లో అవకతవకలు అనే సమస్య మనకు సంబంధించిన అంశం కానే కాదు. మనం వారికి జాబ్ ఇన్‌ట్రెస్టు చేస్తాం . వారు చేసి సిలబస్ అంతా అయిన తరువాత మన experts ద్వారా మొత్తం syllabus అంతా finalize అయిన తరువాత మొత్తం draft వ్యవహారం అన్ని చూసుకున్న తరువాత వాళ్లు మార్కెటులోకి విడుదల చేస్తారు. price reasonableగా వున్నదా, లేదా అనేది మనం నిర్ణయం చేస్తాము. దాన్ని బట్టి వాళ్లు పంపుతారు. సిఫిల్ అనేది కేవలం మనం ప్రింట్ చేసి ఇవ్వడమనేది కాదు. total publishing, దాని sales, marketing, everything, they only do. కనుక ప్రభుత్వం మీద

భారం అని కాని, ఇంకొకరి మీద బర్డన్ అని గాని జరుగదు. ఎక్కువ ప్రింట్ చేసుకుంటే ఆయనే నష్టపోతారు. కనుక దీనిలో ఎవ్వరికి ఎటువంటి scope లేదు అనే మాట నేను మనవి చేస్తున్నాను.

**విజయవాడ వద్ద సూపర్ స్పెషాలిటీస్ ఆసుపత్రి ఏర్పాటు**

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం . 7-వి .

శ్రీ కె.ఎస్.లక్ష్మణ రావు

గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) కృష్ణా జిల్లాలో ప్రత్యేకంగా విజయవాడ వద్ద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నెలకొల్పే ప్రతిపాదన ఏదైనా వుందా?

(ఆ) అయితే, దానిని ఎప్పటిలోగా చేపడతారు?

వైద్య విద్య, ఆరోగ్య బీమా శాఖ మంత్రి (శ్రీమతి గల్లా అరుణ కుమారి):

(అ) విజయవాడలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నెలకొల్పవలసిందిగా, విజయవాడ గౌరవ పార్లమెంటు సభ్యులు ఒక విజ్ఞాపనను సమర్పించారు.

(ఆ) ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది.

శ్రీ కె.ఎస్.లక్ష్మణ రావు : అధ్య క్షా, కృష్ణా జిల్లాలోని విజయవాడ, గురించి ఆమెకు తెలుసు, జిల్లాకు కూడా ప్రాధాన్యత గల పట్టణం అనేది కూడా తెలుసు. కాని ఆ జిల్లాలో, ఆ పట్టణంలో ఇంతవరకు సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి అనేది లేకుండా పోవడం విచారక రం . మరి ఈ సందర్భముగా కృష్ణా జిల్లా సమీక్షా కమిటి సమావేశంలో కూడా అక్కడ ఏకగ్రీవంగా తీర్మానం చేయటం జరిగింది. సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి ని నిర్మించాలని, విజయవాడలోని, లేదా జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో గాని. కాని అక్కడ వచ్చిన చర్చ ఏంటంటే స్థలం లేదని చెప్పెసి కాని ఇటీవల విజయవాడ నగరంలో బస్టాండ్‌ను క్రొత్త చోటుకు మార్చారు. పాత బస్టాండు వున్న ప్రాంతానికి సంబంధించిన స్థలంవుంది. దానిపై చర్చ జరిగింది. అందువల్ల తమరి ద్వారా మంత్రి గారికి చేసే విన్నపము ఏంటంటే, ఎప్పటిలోగా ఈ అంశంను గవర్నమెంటు consider చేస్తుందని చెప్పి స్పష్టంగా వారు హామి ఇవ్వాలి అని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినట్లుగా ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని విజయవాడ గౌరవ పార్లమెంటు సభ్యులు శ్రీ లగడపాటి రాజగోపాల్ గారు ప్రభుత్వాన్ని కోరిన మాట నిజమే.

శ్రీ కె.ఎస్ .లక్ష్మణ రావు : జిల్లా కమిటి సమీక్షా సమావేశంలో తీర్మానం చేశారు. ఆయన ఒక్కరే కాదు.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : ఓ.కే.

శ్రీ జల్లి విల్సన్: గతంలోనే ఈ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి అనేది sanction అయింది. దాని కోసం రెండు బిల్డింగ్‌లు కట్టారు. దాని తర్వాత ఆ బిల్డింగ్స్‌ను వేరే కార్యక్రమానికి వాడుతున్నారు. ఆ

సమాధానంలో పార్లమెంటు సభ్యులు చేసిన విజ్ఞాపన అనేది ఇటీవల వచ్చింది. సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి అనేది గతంలోనే sanction అయ్యింది.

మిస్టర్ ఛైర్మన్ : విల్సన్ గారు, you are from Vijayawada. Atleast you have not raised this question. One Guntur member raised this question.

శ్రీ జల్లి విల్సన్ : మరి మంత్రి గారు సమగ్రంగా విషయం తెలుసుకుని చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఐలాపురం. వెంకయ్య : సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి విషయములో కృష్ణా జిల్లాలో అట్టడుగు ప్రజలకు మెరుగైన వైద్య సేవల కోసం హైదరాబాదుకు రావడంతో ఎంతో ఇబ్బంది కల్గుతుంది. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల కొరకు విజయవాడలో సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి నెలకొల్పుటకుగతంలో ముఖ్యమంత్రి గారు అంగీకరించి వున్నారు. విజయవాడలో వేంచేసి వున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి అమ్మ వార్ల funds కూడా అక్కడ వున్నాయి. ఈ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి విషయములో ఏర్పాటుకు ముఖ్యమంత్రి గారు దీనికి అంగీకరించి వున్నారు. ప్రతి జిల్లాలో ఒక విశ్వ విద్యాలయం నెలకోల్పాలని రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వ నిర్ణయించడం ఆనందదాయకం . కృష్ణాజిల్లాలోని మచిలీపట్నంలో వంద సంవత్సరాల క్రితం జాతీయ భావాలతో డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య, కోపల్లె హనుమంతరావు, ముట్నూరి సిద్దారావు వంటి మహానుభావులు ఆంధ్ర జాతీయ కళాశాలను నెలకొల్పారు.

మ.12.00

ఈ కళాశాలను రెండు పర్యాయాలు మహాత్మా గాంధీ గారు సందర్శించారు. బెజవాడ గోపాల రెడ్డి గారు కూడా సందర్శించారు. దీనిని కూడా ప్రభుత్వం తరపున పరిశీలించాలని కోరుతు న్నాను.

శ్రీ సింగం బసవ పున్నయ్య : అధ్యక్షా, ఈ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్సును ప్రతి జిల్లాలో ఏర్పాటు చేస్తామని గవర్నమెంటు పాలసీగా చెప్పారు. నేను అడిగేది, కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి విజయవాడకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు రావాలంటే 200 కిలోమీటర్లు ప్రయాణం చేస్తే గాని రావడానికి సాధ్యం కావడం లేదు. ప్రత్యేకంగా కృష్ణా నది మీద రేపల్లె, అవనిగడ్డల మధ్య బ్రిడ్జి కట్టడం వల్ల డిస్టెన్సు తగ్గి 7-8 నియోజకవర్గాల వారికి రేపల్లె దగ్గరగా ఉంది. కాబట్టి రేపల్లెలో ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కట్టించడానికి ప్రభుత్వం వారు ఏదైనా పరిశీలించగలరా అని ప్రశ్నిస్తున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, విజయవాడ గవర్నమెంటు హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ డిపార్టుమెంటు 2004లో మొదలైంది. ఈ కనస్ట్రక్షను 400 పడకలతో ఆల్‌రెడీ కార్డియాలజీ, న్యూరో సర్జరీ విభాగాలు పని చేస్తున్నాయి. ఈ మధ్యనే ప్రభుత్వం న్యూరాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, ప్లాస్టిక్ సర్జరీ విభాగాలను మొదలు పెట్టడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

బసవ పున్నయ్య గారు రేపల్లె వద్ద పెట్టమంటున్నారు. కొందరు గుంటూరు జిల్లాలో మంగళ గిరి వద్ద పెట్టమంటున్నారు. రకరకాలుగా అడుగుతున్నారు. ఎక్కడైతే ఈ హాస్పిటల్ పెట్టడానికి వీల వుతుందో పరిశీలన చేసి అక్కడ పెట్టే ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

MR. CHAIRMAN: All the Papers included in the Agenda are deemed to have been placed on the Table of the House.

**సభా సమక్షంలో ఉంచిన పత్రములు**

1) "A copy of the 7th Annual Report of the Central Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2006-2007, in compliance with Section 619-A of the Companies Act, 1956."

2) "A copy of the 33rd Annual Report of the Andhra Pradesh Industrial Infrastructure Corporation Limited for the year 2005-2006, in compliance with Section 619-A (3) of the Companies Act, 1956."

MR. CHAIRMAN : The House is adjourned for Tea for 15 minutes.

( At 12.02 Noon, the House was adjourned for fifteen minutes.)

మ. 12.20

(The House Re-Assembled at 12-25 pm with the Hon'ble Chairman in the Chair)

**నియమం 311 క్రింద ప్రస్తావించబడిన అంశము**

ఇటీవల కురిసిన అకాల వర్షాల మూలంగా రైతులకు కలిగిన భారీ నష్టాల గురించి (అనుబంధము).

మ. 12.30

డా. రాయపాటి శ్రీనివాస్ : అధ్యక్షా, ముందుగా మీద్వారా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నా. అనుకోని అకాల వర్షాల మూలకంగా 5,6 జిల్లాలలో తీవ్ర నష్టం సంభవించడం , కేంద్ర ప్రభుత్వం టీము రావడం అన్నది మనం గతంలో అనేక సార్లు చూశాం. నష్టం జరిగిన తర్వాత నెలకో, నెలా పదిహేను రోజులకో లేకపోతే 2 నెలలకో టీము అక్కడికి రావడం జరిగేది. కాని ఇప్పుడు వాటిని అధిగమించడం జరిగింది. అందుకు కారణం ఇప్పుడు ప్రభుత్వం తీసుకున్న చర్యలు, ఈ రోజు ముఖ్యమంత్రి గారు తీసుకున్న చర్యల మూలంగా వీలైనంత త్వరగా ఆల్మోస్ట్ ఒక వారం రోజులలోపే సెంట్రల్ టీమ్ వచ్చి విజిట్ చేసినందుకు ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను.

పంటలకు సంబంధించి గౌరవ మంత్రి వర్యులు నివేదిక ఇచ్చారు. అయితే, ఈ రోజు మొన్న అకాల వర్షాల వల్ల పంట అమ్ముకుని ఆదాయం పొందేటటువంటి పరిస్థితులకు రైతులు వచ్చిన సందర్భంలో, అంటే చివరి దశలో ఈ విధంగా రైతుకు నష్టం వచ్చిన పరిస్థితి వచ్చింది అధ్యక్షా. గుంటూరు జిల్లాలో మిర్చి పంట కోతలు అయిపోయి కళ్లాలలో ఆరబోసిన స్థితిలో ఈ అకాల వర్షాల వల్ల తీవ్రమైన నష్టం వచ్చింది. అదే విధంగా పొలాలలో ఉన్న క్రాప్‌కు కూడా చాలా నష్టం వచ్చింది. అలాగే, ప్యాడీ కూడా పంట చివరి దశలో కోతకు వచ్చి కోత కోసి కుప్పలు వేయడం కంటే ముందు ఉన్నది , పనల మీద ఉన్నటువంటి నష్టం . ప్రకాశం జిల్లాలో పొగాకు పంటకు చాలా తీవ్రమైన నష్టం జరిగింది. అలాగే శెనగ, మినుము వంటి పంటలకు కూడా తీవ్రమైనటువంటి నష్టం జరిగింది.

కాబట్టి రైతాంగాన్ని ఆదుకోవడానికి, తిరిగి వారిలో ఒక స్థైర్యాన్ని కల్పించి మళ్లీ రాబోయే సంవత్సరంలో వ్యవసాయం కొనసాగించడానికి ప్రభుత్వాన్ని చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అలాగే రైతాంగానికి సంబంధించిన ఇన్‌ష్యూరెన్సు ద్వారా రిలీఫ్ వారికి కల్పించాలని ప్రభుత్వాలు గతంలోనూ, ఇప్పుడూ కూడా చాలా కాలంగా అనుకున్నాయి. కాని ఆ విధంగా సమతుల్యంగా వారికి రిలీఫ్ కల్పించబడలేదు. కాబట్టి ప్రభుత్వం దానికి సంబంధించి ఇన్సూ్యరెన్సు కంపెనీలతో ఒక అవగాహనకు వచ్చి , నాచ్యురల్ కలామిటీస్‌లో తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి కావలసిన కార్యక్రమాలను ఇన్సూ్యరెన్సు ద్వారా చేయవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వం ఇచ్చే ఇన్సూ్యరెన్సుకు తోడు, ఇన్సూరెన్సు కంపెనీ ద్వారా సహాయం చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి.జి.వి. కృష్ణా రెడ్డి : అధ్యక్షా, గుంటూరు జిల్లాలోని ఎగువ ప్రాంతాలు అయిన వెల్దుర్తి, దుర్గి, కారంపూడి మండలాలలో గుంటూరు జిల్లాలోకే ఎక్కువగా మిర్చిపంట వేస్తారు. పండిస్తారు. ఈ అకాల వర్షాలలో ఎక్కువగా నష్టపోయిన పంట మిర్చిపంట . మొన్న ఆదివారం నాడు నేను స్వయంగా వెళ్లి చూసి రావడం కూడా జరిగింది. పంటలో దాదాపు 70 శాతం కోసి, కళ్లాలలో ఆరబోయడం జరిగింది. పైన వర్షం వచ్చిన మూలాన , కింద భూమిలో నీరు ఇంకిపోవడం మూలంగా కళ్లాలలో పోసినవి కూడా పంట నష్టం తీవ్రంగా జరిగింది. ఆరబోసిన పంటలో 70 శాతం ఇక్కడ మంత్రి గారు ఇచ్చిన ఆబ్‌స్ట్రాక్ట్‌లో 60 శాతం అని ఇచ్చారు గాని పరిశీలించి చూస్తే 70 శాతం పంట నష్టం అంచనా వేయడం జరిగింది. హార్టీ కల్చర్ అధికారులు , ఎమ్మార్వోలు కూడా వచ్చి చూశారు. మరి దీని గురించి శాసన సభ్యులు డాక్టరు గారు మాట్లాడిన విధంగా ఇంకా కొన్ని జిల్లాలు నష్టానికి గురయినవి ఉన్నాయి. ఇప్పుడు ప్రస్తుతానికి 5 జిల్లాలే గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఇన్సూ్యరెన్సు చేయడం జరిగింది. గుంటూరు జిల్లాలో మాత్రం జిల్లా కేంద్రంగా తీసుకుని చేయడం జరుగుతోంది. నా విన్నపం ఏమిటంటే, గ్రామాన్ని కేంద్రంగా తీసుకుని , మండలంలో ఉన్నటువంటి ముఖ్యమైన పంటలలో ఖరీఫ్ పంట, రబీ పంటను తీసుకుని ఇన్సూ్యరెన్సు చేసినట్లైతే రైతులకు పంట బీమా తగినటువంటి మోతాదులో భద్రత కలుగుతుంది అన్న ఉద్దేశ్యంతో ఈ విషయాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకు రావడం జరిగింది. ఎందుకంటే గ్రామాన్ని యూనిట్‌గా చేస్తున్న జిల్లాలలో ఒకే ఒక పంటను జిల్లా మొత్తానికి ఇన్సూరెన్సు చేస్తున్నారు. జిల్లా మొత్తానికి ఒకే పంటను ఇన్సూరెన్సు చేయడం మూలంగా గుంటూరు జిల్లాను తీసుకుంటే వరి పంట వస్తుంది. మెట్ట ప్రాంత మండలాలలో వరి వేయరు కాబట్టి వారికి ఇలాంటి పరిస్థితులు వచ్చి నష్టపోతే, వారు ఎప్పుడూ నష్టపోతూనే ఉంటారు. కాబట్టి ఈ ఇన్సూ్యరెన్సు తీసుకునేప్పుడు, గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని మండలాన్ని కేంద్రంగా చేస్తూ , మండలంలో వేస్తున్న ముఖ్యమైన పంటలను ఖరీఫ్‌లో ఒక పంట, రబీకి ఒక పంట ఇన్సూ్యరెన్సు చేయాలని కోరుతున్నాను. నష్టపోయిన రైతులకు, మిర్చి రైతులకు వెంటనే తగు విధమైన సహాయాన్ని ప్రకటించడమే కాకుండా మిగిలి పోయినటువంటి 30 శాతం సరుకును కూడా మార్క్‌ఫెడ్ ద్వారా ఖరీదు చేసి, వారికి రిలీఫ్ కలుగ జేసేందుకు దోహదపడవలసిందిగా మంత్రి గారికి విన్నవిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.12.40

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా కోస్టల్ ఏరియాలో అకాల వర్షాలు రావడం వల్ల పెద్ద ఎత్తున పంటలు డ్యామేజ్ అయ్యాయి. ఇప్పుడు చెప్పిన ఈ ఆరు జిల్లాలతోబాటు ఖమ్మం జిల్లాలో భద్రచలంలో, బూర్గంపాడులో కూడా చిల్లీస్, టొబ్యాకో పెద్దఎత్తున డ్యామేజ్ అయ్యింది. 10 వేల యకరాలలో కోసినటువంటి మిర్చి పంటలు, టొబ్యాకో కూడా పెద్దఎత్తున దెబ్బతిన్నది. ఎక్కడ ఏమి దెబ్బతిన్నాసరే, ప్రభుత్వం వెంటనే తన బాధ్యతను విస్మరించకుండా ప్రయత్నం చేస్తునందుకు సంతోషంగా వుంది.

అదే సందర్భంగా, మన దగ్గర రిలీఫ్‌కి సంబంధించినవి ఏమి లేవు. సెంట్రల్ గవర్నమెంట్ తొందరగా చేస్తే బాగా ఉంటుందనే అభిప్రాయంతోనే చెపుతున్నారు. అవసరంవస్తే మనం తీర్మానం చేసైనా సరే మన మంత్రిగారిని మళ్లీ ఫుల్‌గా ఎక్విప్ చేసైనాసరే డిల్లీకి పంపించి. ఇంత పెద్దఎత్తున అకాల వర్షం అంటే, ఫిబ్రవరీ రెండవ వారంలో అరుదుగా వస్తాయి. మనము కూడా చాలాసార్లు డ్యామేజస్ చూశాము, వర్షాల్లో, లేకపోతే వరదలల్లో, తుఫాను వచ్చేది చూశాము. కాని ఈ సీజన్ అయిపోతావున్న సందర్భంగా, పంటచేతికి వచ్చి, రైతు కాస్త అప్పులు సప్పులు తీర్చుకొని, ఇతర కార్యక్రమాలలో నిమజ్జమయ్యే తరుణంలో, చేతిదాకా వచ్చి అందకుండాపోయిట్లు కన్పిస్తావుంది. ముఖ్యంగా, మిర్చి, టొబ్యాకో, ప్యాడీ, గ్రౌండ్‌నట్, బెంగాల్‌గ్రాం, రెడ్‌గ్రాం, పెద్దఎత్తునే నష్టం జరిగింది. అన్ని జిల్లాలకు సంబంధించి ఇన్‌ఫర్మేషన్ లేదు. దయచేసి, రెవెన్యూ మంత్రిగారిని నేను అడిగేది ఇతర ప్రాంతాలలోకూడా కొద్దిగా ఈ డ్యామేజస్, ఈస్టర్న్ ఘాట్స్, తూర్పు కనుమలకి దగ్గరగా వున్న ప్రాంతాలలో, కోస్టల్ ఏరియాకి, తెలంగాణా ప్రాంతాలలో కూడా జరిగినటువంటి నష్టాన్ని, ముఖ్యంగా కమ్మం జిల్లాలో జరిగిన నష్టాం నాకు తెలుసు. నేను వెళ్లివచ్చాను, మా గ్రామంతోసహా మాఊరిలోకూడా 11 సెంటీమీటర్ల వర్షంపడింది. మిర్చీ, టొబ్యాకో పంటలు వేస్తారు, బాగానే డేమేజ్ అయ్యింది.

అందుకని, ఇవి సమగ్రమైన దృక్పధంతోనే అక్కడ నుంచి సమాచారం సేకరించి అవసరమైన అన్ని సహకారాలు ఇవ్వాల్సిందే. మళ్లీ సంవత్సరం వ్యవసాయానికి కావలసిన ఏర్పాట్లను కూడా చేయాలి. అట్లాగే, ఈ డీకలర్ అయిన మిర్చిని అట్లాగే ప్యాడీనీ, ఇతర పంటలను కూడా కొంటానికి ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా, టొబ్యాకో బోర్డుని మరింత బాధ్యతగా ప్రభుత్వం తరపున అడిగి వారితోమాట్లాడి, రైతులకు కావలసిన తక్షణ సహాయంతోబాటు, భవిష్యత్‌లో వారు వ్యవసాయం చేయడానికి వీలుగా, కావలసిన అన్ని చర్యలు తీసుకోవాలి. ఒకే మనస్సుతో మనం ప్రభుత్వాన్ని ఇంకా చేయమని అడిగేదాంట్లో మావంతు కర్తవ్యంగా మేము తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం.

శ్రీ సిద్ధా.రాఘవరావు: అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో అకాల వర్షాల వల్ల, ఒంగోలు, చీరాల, పర్చూరు, నియోజకవర్గాలలో అనేక గ్రామలలో సెనగ, పొగాకు, వరి, అట్లానే, ఒంగోలు నియోజకవర్గంలో కొత్తపట్నం మండలంలో ఉప్పుకొటార్లు కూడా అక్కడ వేలాదిమంది పంటపండించి, దానిమీద జీవనాధారంతో ఉంటూ, ఎకరానికి సుమారు రు.25 వేలు ఖర్చు పెట్టుకొని, అక్కడకూడా చాలా దెబ్బతినడం జరిగింది. లక్షలాది ఎకరాలు దెబ్బతినడంతోబాటు, కొన్ని కోట్లరూపాయల సుమారు రు.750 నుండి రు.800 కోట్ల మధ్య రాష్ట్రం మీద ప్రభావితం చూపిస్తావుంది.

దీని మీద, ఉప్పుకొటార్లకు సంబంధించి కేంద్ర బృందం కూడా ఈ క్రొత్త పట్నం మండలం రావడం జరిగింది. ఉప్పుకొటార్లకు సంబంధించి ఆ రైతులు, ఆ బృందాన్ని కలిసినప్పుడు మీకు సహాయం అందించే దాంట్లో ఇబ్బందికరంగా వుందని చెప్పడం జరిగింది. దానికి కారణం మన ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఉప్పుకొటార్లకి సంబంధించి అన్నీ కూడా ఆ క్రాప్ కూడా ఇండస్ట్రీయల్ ఏరియ క్రింద ఉంది. అదే తమిళనాడులో అయితే, అగ్రికల్చర్‌లో ఉంది కాబటి, వారికి సబ్సిడీస్‌గాని, సహాయ చేయడానికి అవకాశం ఉంటుంది. మీకు చేయడానికి అవకాశం ఉండదని వారు వెలిబుచ్చడంతో, వారు చాలా ఇబ్బందులకు గురికావడం ఆ ఏరియాకు కూడా నిన్న ఉదయం నేను వెళ్లి రావడం జరిగింది.

అందువల్ల, దయవుంచి, తమరి ద్వారా సంబంధిత మంత్రిగారికి మీరు ఉప్పుకొటారాలకు సంబంధించి, తమరు వారికి ఒక అమెడ్‌మెండ్ తీసుకొచ్చి, అక్కడ రైతుసోదరులను ఆదుకోవలసినదిగా కోరుతున్నాము. అట్లాగే, తడిసిన వన్నీ కూడా సెనగాగాని, వరిగాని ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా కొనుగోలు చేయడానికి తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాను. తరువాత, రెన్యుమరేషన్ కూడా రెవెన్యూ డిపార్ట్‌మెంట్ చాలా స్లోగా ముందుకు పోతున్నారు. కొంచెం స్పీడ్‌గా చేయమని సంబంధిత మంత్రిగారికి తమరిద్వారా తెలియపరుస్తున్నాను.

అందువల్ల ఇన్స్యూరెన్స్ కూడా రాబోయే రోజుల్లో అమలు జరిపి, రైతులందరినీ ఆదుకోవలసినదిగా ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరుతున్నాను. రాబోయే రోజుల్లో ఇటువంటి అకాల వర్షాలకి ఇబ్బందులు పడినప్పుడు ప్రభుత్వం అంతా చేయలేము కాబట్టి. ఇన్సూరెన్స్ ఉన్నప్పుడు, ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంటుంది కాబట్టి. అన్నీ పంటలకు కూడా ఇన్సూరెన్స్ సదుపాయం చేసే ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను. తరువాత, ఈరోజు రైతులు చాలా దీనావస్థలో ఇబ్బందులు పడుతూ, అక్కడ ఏరియాలో తిరుగుతున్నప్పుడు, ఈ వారం పది రోజుల నుంచి నేను కూడా ఆ ఏరియాలోనే రోజు పోయిరావడం జరుగుతుంది.

అక్కడ రైతులకు సంబంధించి, వారందరు కూడా భార్య మెడలోని బంగారపు వస్తువులు, బంగారపు తాడు గాని, తీసుకొని వెళ్లి బ్యాంకులో పెట్టుకొని చాలా ఇబ్బందులతో బాధ పడుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, ఆ రైతులకు సహాయం చేయాలని మేము కోరుకుంటూ. అట్లాగే, ఋణాలుగాని, జాతీయ బ్యాంకులో గాని, సహకార బ్యాంకులలో ఋణాలుగాని, ప్రస్తుతం ఏ ఏరియాలో అయితే దెబ్బతిన్నాయే ఆ ఏరియాలో వారికి రుణాలను మాఫీ చేయాలని కూడా మేము కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన మీ అందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ విటపు.బాలసుబ్రమణ్యం : అధ్యక్షా, ఈ ప్రకృతి ఉత్పాతాన్ని 13వ తేది మంత్రులు సందర్శించినప్పుడు నేను కూడా అక్కడ తిరిగాను. మళ్లీ మొన్న ఆదివారం కూడా పోవడం జరిగింది. ఇప్పటికే జయపాగుళూరులో మొన్న శుక్రవారం ఒక రైతు చనిపోయాడు. పంగుళూరు దగ్గర మరొక రైతు చనిపోయాడు. చీరాలలో ఇంకొక రైతు చనిపోవడం జరిగింది. ఇది చాల పెక్యులర్ ప్రకృతి

ఉత్పాతము. ముఖ్యంగా సెనగ రైతులకు సంబందించినంతవరకు ఇది పిడుగుపడినంత ప్రమాదకరమైనది. ఉన్నట్టుండి, కేవలం ఒక వారము రోజుల లోపల మొత్తం పంట చేతికి వచ్చే సందర్భంలో కురిసిన ఈ వర్షం వల్ల. ఇతర ఏ ప్రకృతి వైపరిత్యం సందర్భంలోనైనా మూడవ వంతో, నాలుగవవంతో దక్కుతుందికాని. ఒక్క రూపాయి కూడా దక్కకుండా పోయేవిధంగా మొత్తం సెనగ నాశనమైపోయింది. మంత్రిగారు స్వయంగా దానిని చూశారు. ఇక్కడ రెండు, ముడు పెక్యులియర్ ఇస్యూస్ ఉన్నాయి. వాటిని సభ దృష్టికి, మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను.

ఇందులో జరిగిన ఎక్కువ నష్టము కౌలుదారులది. ఏ కౌలుదారు కూడా రికార్డెడ్‌గా కౌలుదారుగా లేడు. ముఖ్యంగా, సెనగ రైతులు రెండెకరాలు ఉన్నవాళ్లుకూడా, 20 ఎకరాలు, 30 ఎకరాలు కౌలుకుతీసుకొని చేశారు. ఇప్పుడు ఎక్కడా రికార్డెడ్‌గా కౌలుదారుల పేర్లు లేనందువల్ల, ప్రభుత్వం ఏదైనా నష్టపరిహారం ఇచ్చినాకూడా భూమిదారునికి పోయేటట్లుగా ఉందేతప్పా, కౌలుదారుకు పోయేటట్లుగా లేదు. దీని కోసం ప్రత్యేకంగా ఏ పరిస్థితి మీరు చూజ్ చేస్తారు.

ఉదాహరణకి మేము ఒక గ్రామం యూనిట్‌గా గ్రామ సభ పెట్టి, ఆ గ్రామం మొత్తంలో ఎంత పంటవేశారు, ఎవరు కౌలుదారులుగా వేశారనేటువంటిది నమోదు చేసి, ఆరకంగా నష్టపరిహారం ఇస్తే తప్పా. లేకపోతే ఆల్‌రెడీ రూ.10 వేల కౌలుకుతీసుకున్నటువంటి, భూమిదారునికే మళ్లా సహకారం ఇచ్చినట్లు అవుతుంది, లాభంలేదు. గనుక మేము జిల్లాకలెక్టర్‌గారితో మాట్లాడినప్పుడు, కౌలుదారులకి ఇవ్వడానికి మాకు ఏమీ ప్రొవిజన్ లేదని వారు చెప్పారు, ఇది చాలా బాధాకరం.

అట్లాగే, దేవాలయ భూములను రూ.10 వేల వంతున ఆక్షన్ పాడి, చాలామంది కౌలుకి తీసుకున్నారు. అది రికార్డెడ్‌గా మన దగ్గర కౌలుదారులనే పేరుతో వుంది కాబట్టి. ఈ సంవత్సరం ఆ కౌలును మినహాయించడం ద్వారా మళ్లీ వచ్చే సంవత్సరం వేసుకోవడానికి అవకాశం ఇవ్వడం ద్వారా ఏమైనా చేయవచ్చునేమో పరిశీలించమని కోరుతున్నాను.

అట్లాగే, బ్యాంకు ఋణాలు శనగ పేరుతో తీసుకోవడానికి అవకాశం లేక, అంటే తక్కువ ఋణం మాత్రమే వస్తుందనే ఉద్దేశంతో, మిర్చిపేరుతో మరో పేరుతో రైతులు ఋణాలు విపరీతంగా తీసుకోవడం జరిగింది. ఇప్పుడు బ్యాంకు ఋణాల మాఫీ అనే దగ్గరకి వచ్చేటప్పటికీ ఇది అడ్డంగా మారి కూర్చుంది. చేబదుళ్ల రూపంలో లేకపోతే అధికవడ్డీలకి ఇతరుల దగ్గర తీసుకున్న వాళ్లు విపరీతంగా ఉన్నారు. దీనినిజాగ్రత్తగా ట్యాకిల్ చేయకపోతే నష్టం వస్తుంది.

మరొక ముఖ్యమైన అంశం ఈ శనగ పంట మొత్తానికిన్నీ లేబర్‌తో సంబంధంలేదు. కేవలం శనగపంట పీకేటప్పుడు మాత్రమే లేబరు ముందుకు వస్తారు. లేబరు ఈ పది, పదిహేను రోజులో ఒక లెక్క ప్రకారంగా, ఒక వ్యకి రూ.3,400 సంపాదించుకునే అవకాశం ఉంది. లక్షాఇరవైరెండువేల ఎకరాలలో ఈ పంటనష్టపోయినందువల్ల, ఒక్క ప్రకాశం జిల్లాలోనే మొత్తం కూలీలు కొన్ని కోట్ల రూపాయలు నష్టపోయారు. రూ.3,400 ఆ పదిహేను రోజుల్లో సంపాదించుకోవడం అంటే, రెండు నెలల పాటు వారి జీవనభృతి జరగడం అన్నమాట. ఇప్పుడు ఈ పంటనష్టాన్ని లెక్కవేసే

సందర్భంలో, ఈ వ్యవసాయ కూలీలకు సంబంధించిన ప్రస్తావన ఎక్కడా రావడం లేదు. దయఉంచి వారికి 25 కిలోల బియ్యమో లేకపోతే 5 లీటర్ల కిరోసిన్‌లాంటి సహకారము ఇవ్వగలరేమో చూడండి.

శనగకు బీమా లేకపోవడం అనేది ఒక మేజర్ సమస్య. ఋణం లేకపోవడం అనేది ఇంకా పెద్ద సమస్య. ఇక్కడిచ్చిన జవాబులో చివరికి మీరు ఏమి తేల్చారంటే. ఇన్-పుట్ సబ్సిడీ క్రింద రూ.49 కోట్ల ఇచ్చేదానికి అవకాశం ఉందని చెప్పారు. రూ.740 కోట్ల నష్టం జరిగిందని చెప్పి, రూ.49 కోట్ల ఇన్-పుట్ సబ్సిడీ అంటే, ఋణానికి కాదు, కౌలుకు కాదు మొత్తం రూ.18 నుండి రూ.20 వేల వరకు కౌలుదారుడు శనగ పంట వేయడానికి ఖర్చుపెట్టాడు. లక్షల ఎకరాలలో, ఎక్కడెక్కడకో పెళ్లి వేశాడు, ఇప్పుడు వాళ్లకు కేవలం ఇన్-పుట్ సబ్సిడీ మాత్రమే ఇస్తామంటే, అంటే పంట వేయడానికైె ఖర్చు రూ.6 వేలో, రూ.7 వేలో లెక్కేస్తున్నారు.

మ.12.50

అందులో నుంచి మీరు ఇచ్చేటటువంటిది రూ.1200/- లకు మించి లేదు . దీని వల్ల వాళ్లకు ఒరిగేది ఏమీ లేదు . దీన్ని మీరు పరిశీలించాలని చెప్పి కోరుతున్నాను . అట్లాగే ప్రధానమైన అంశము ఈ డ్రైన్సు లేకపోవడము వల్ల ముఖ్యంగా పొంగులూరు ఏరియాలో ఉండేటటువంటి వాగులు, ఏర్లు భయంకరంగా ఒకటే సారి నీళ్లు వచ్చి పడిపోయి పంటలు మొత్తం పోయాయి. కేవలం దాని కోసం గ్రామీణ ఉపాధి పథకంలోనైనా సరే ఆ యొక్క డ్రైన్ కనుక బాగు చేయించినట్లయితే next year ఆ సమస్య ఉండదని కలెక్టరు గారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది . వీటన్నింటికీ దయయుంచి జవాబు చెప్పండి. ముఖ్యంగా కౌలు దారులకు కౌలుతో సహ జరిగినటువంటి నష్టానికి మీరు ఏ రకమైన ఆర్థిక సహకారం అందించగలరో స్పష్టంగా తెలియజేయమని మీ పక్షాన కోరుతున్నాను .

శ్రీ జి.వి.శేషు:- అధ్యక్షా, ఇటీవల ప్రకాశం జిల్లాలో అకాల వర్షాల వలన బాగా నష్టపోయిన జిల్లా ప్రకాశం జిల్లా . మన ముఖ్యమంత్రిగారు ఈ వార్త వినడంతోనే ముగ్గురు మంత్రులను పంపించి సర్వే చేయించడానికి పిచ్చేసినారు . సెంట్రల్ టీం వచ్చినారు, వారి వెంట నేను తిరిగాను. ఆయొక్క రైతుల కన్నీళ్లు చూడడం చాలా బాధాకరమైనటువంటిది . దాదాపు జిల్లాలో 3 లక్షల 50 వేల ఎకరాలు పంట నష్టం జరిగింది. పదహారు రకాలైనటువంటి పంటలు బాగా నష్టపోయిన పరిస్థితులు ఉన్నాయి . రెవెన్యూ డిపార్టుమెంటులో జాప్యం ఏం జరగడం లేదు. కలెక్టరుగారు 150 టీములను తయారు చేసి జిల్లాలో పంపించి సర్వే చేయించడం జరుగుతుంది. జిల్లాలో 56 మండలాలు ఉంటే, 40 మండలాలు అంతకంటే ఎక్కువ మండలాలలోనే పంట తీవ్రంగా నష్టపోయినటువంటి పరిస్థితి ఉంది. కౌలుదారు విషయానికి వచ్చేసరికి ఒక్కొక్క ఎకరాకు 20 వేల రూపాయలు సెనగలు పండించేటటువంటి దాంట్లో ఖర్చు చేయడం జరుగుతుంది . కౌలు పది వేలకు తీసుకుంటే దాని మీద పెట్టే ఎక్స్‌పెండీచర్ ఇంకొక పదివేలు . మొత్తం ఇరవై వేలుగా వాళ్లు భరించవలసినటువంటి పరిస్థితి ఏర్పడుతుంది . అది కూడా వాళ్ల దగ్గర లేక వడ్డీకి తీసుకొచ్చినటువంటిది . వడ్డీ కూడానూ they are sucking the blood of these people. వడ్డీ కూడా రెండేసి రూపాయలు కట్టాలంటే చాలా కష్టమైన పరిస్థితులు . దీని మీద ధర్మ వడ్డీ తీసుకుంటే మంచిదే. వారు ధర్మ వడ్డీ తీసుకోరు . వాళ్లు ఎక్కువ డబ్బు అడుగుతారు . కాబట్టి ముఖ్యమంత్రిగారు దీని మీద స్పందించి మాజిల్లాకు ముగ్గురు మంత్రులను పంపించి చాలా

న్యాయం చేశారు. కరెక్టు రెమ్యూనరేషన్ ఇవ్వడం జరుగుతోంది. అయితే మేం కోరేంది ఏమిటంటే ఇతర జిల్లాల కంటే మా జిల్లాలో ఎక్కువ పంట నష్టం జరిగింది. ఈ వరుణుడు నాలుగు రోజులు కరుణించినట్లయితే ధాన్యం అంతా ఇంటికి చేరేది. మరి అలాంటి విపత్తు సంభవించినటువంటి జిల్లా మాది. ముగ్గురు మంత్రులు కూడానూ ముఖ్యమంత్రిగారికి రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కౌలుదారు రైతులకు మేలు చేయాలని తర్వాత మనోహర్ గారికి చెప్పాము పొగాకు నాశనం అయిపోయింది. మూడాకు కూడా పనికి రాని పరిస్థితిలో పొగాకు పంట నష్టం జరిగింది. ధర్మాన ప్రసాదరావు గారు కాడా వాటిని చూసి ఉండవచ్చును. మొత్తం మీద మా జిల్లాకు తీరని నష్టం జరిగింది కాబట్టి ఇటుక బట్టీలు కూడా దెబ్బ తిన్నాయి, సాల్ట్ విషయంలో సెంట్రల్ టీంకి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. వీటన్నింటి మీద సమీక్ష చేసి రైతులను ఆదుకోవాలి, కొద్దిపాటి సహాయంతో ఆదుకుంటే ఫలితం లేదు. పది సంవత్సరాలకు కూడా కోలుకోలేనటువంటి దెబ్బ రైతులకు తగిలింది. కాబట్టి దీన్ని మంత్రులు దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రిగారిని ఎక్కువ నష్టపరిహారం రైతులకు అందజేయాల్సిందిగా సిపార్సు చేయాలని మీ ద్వారా నేను మంత్రులకు విన్నపిస్తున్నాను.

శ్రీ పి.సుబ్బారెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు ఆయా జిల్లాలకు సంబంధించిన వాళ్లే మాట్లాడాలని ఏమైనా నిర్ణయం ఉంటే, చెబితే ఆ నిర్ణయం ప్రకారమే నడుచుకుంటాం. ఇందులో ప్రధానమైనటువంటి నేను స్కూల్సుకు సంబంధించి చెప్పదల్చుకున్నాను. ఎక్కడైనా గానీ మొత్తం మంత్రిగారు ఇచ్చిన రిపోర్టులో పాఠశాలలకు ఏ ఏ పాఠశాలకు ఎంత నష్టం జరిగింది అనేది ఇందులో లేదు అది ఒకటి . స్కూలు పిల్లలకు ఫీజుల రాయితీల విషయం ఏమైనా ప్రభుత్వం ఆలోచన చేస్తున్న విషయం రెండవది. ఇంత భారీగా పంట నష్టం జరిగింది. మిర్చీ మరియు రకరకాలైనటువంటి పంటలు కుళ్లిపోయిన నేపథ్యంలో దుర్గంధపూర్తితమైన పరిస్థితి వస్తుంది కాబట్టి మెడికల్ క్యాంపుల నిర్వహణ అక్కడ ఏమైనా జరిగిందా అనేది మూడవ పాయింట్. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని అన్ని పంటలకూ భీమా సౌకర్యం వర్తింపజేసినప్పుడు కొంత ప్రభుత్వం మీద వెసులు బాటు వచ్చే పరిస్థితి ఉంటుంది అది నాలుగవది . ఇక అయిదవ విషయం. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎంత వరకు సహాయాన్ని అందించింది. కేంద్ర ప్రభుత్వం నుంచి మనం ఎంత ఆశిస్తున్నాం. దయచేసి ఈ విషయాలు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి :- అధ్యక్షా, ఈ లిస్టులో చూస్తే వరంగల్ పేరు ఎక్కడా లేదు. మరి ఇదే ఫైనలా ఇంకేమైనా మంత్రిగారి దగ్గర ఉందా? ఎందుకంటే వరంగల్ లో నర్సంపేట్ సబ్ డివిజన్‌లో కానీ, ములుగు సబ్ డివిజన్ లో కానీ మిర్చీ పంట బాగా వేస్తారు. మిర్చీ పంట బాగా నష్టపోయింది. అదే విధంగా మామిడి కూడా పూత మొత్తం రాలిపోయింది ఇందులో వరంగళ్ పేరు లేదు మరి ఇదే ఫైనలా? మరి వారు మాట్లాడినప్పుడు ఈ విషయాలు చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ ఐలాపురం వెంకయ్య :- అధ్యక్షా, ఈ అయిదు, ఆరు జిల్లాలలో కూడా ఇటుకరాయి వ్యాపారం చేయడం తమరికి తెలిసిన విషయమే . ఇటుక రాయి అంటూ ఈ వర్షానికి ఎక్కడా మిగలలేని పరిస్థితి ఏర్పడింది . అది ఏ రకంగానూ వారు కోలుకోలేని పరిస్థితి ఉంది. తమరి ద్వారా మినిస్టరు గారు వారికి ఏదైనా సహాయం చేయాలని కోరుతున్నాను .

శ్రీ యం .వి.యస్ శర్మ :- అధ్యక్షా, మంత్రిగారి ద్వారా వచ్చిన నివేదికలో మామిడి తోటలకు సంబంధించి 41,579 హెక్టార్లు నష్టం కలిగినట్లుంది . కానీ అదంతా 50 శాతానికి లోబడి ఉన్నట్లుగానే చూపించడం ద్వారా వాళ్లకు రిలీఫ్ ఒక్క రూపాయి కూడా రాదు అని ఈ యొక్క నివేదికను బట్టి ఉంది . నిజానికి మామిడి చాలా విస్తారమైన ప్రాంతంలో ఉత్తరాంధ్రలో ఉంది . వర్షాలకు పూత మొత్తం పోయింది అధ్యక్షా . దానివల్ల పెద్దగా దిగుబడి రాదు . నష్టం 90 శాతం పైబడే ఉంటుంది . దీన్ని సవరించే దానికి వీలుగా తగిన చర్యలు ఏమైనా మంత్రిగారు చేపడుతారా అని అడుగుతున్నాను .

మ.1.00

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు : అధ్యక్షా, గుంటూరు జిల్లా పెద్దలు, రాయపాటి వారు చెప్పారు . ప్రకాశం జిల్లా గురించి చెప్పారు సంతోషం . కాని, కృష్ణా జిల్లాకు సంబంధించి మొన్న ఆదివారం నేను బి. వేదవ్యాస్ గారితో కలిసి వెళ్లి రెండు,మూడు మండలాలకు వెళ్లాను. ముఖ్యంగా మచిలీపట్నం దగ్గర గూడూరు, పెడన మండలాల్లో మినుము బాగా దెబ్బ తినింది. అలాగే నూజివీడు చుట్టు ప్రక్కల మామిడి పూత రాలి పోయి, మామిడికాయలు రాలిపోయి మొన్న అకాల వర్షాలకు పంట డామేజీ అయింది. కాబట్టి కృష్ణా జిల్లాను కూడా నష్ట పరిహారం చెల్లింపు విషయములో పరిగణనలోకి తీసుకోవాలని రెవిన్యూ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బి. చెంగల రాయుడు : అధ్యక్షా, ఈ అకాల వర్షాలు వచ్చినపుడు immediate గా action తీసుకుని మన రెవిన్యూ శాఖ మంత్రిగారు, వ్యవసాయశాఖామాత్యులు మొత్తం ముగ్గురు మంత్రులు తిరిగి కేంద్ర టీమును కూడా రాష్ట్రానికి రప్పించి ఎక్కువ నిధులు వాళ్ల దగ్గరి నుండి సేకరించే ప్రయత్నాలు చేస్తున్నారు కాబట్టి, ఈ విషయములో మన ముఖ్య మంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారికి, వారి ప్రభుత్వమునకు మొట్టమొదటిసారిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఆరు జిల్లాల మటుకే మన రెవిన్యూ మంత్రిగారు వెళ్లటం జరిగింది. అలాగే నాగేశ్వరరావు గారు, వెంకటరామి రెడ్డి గారు చెప్పినట్టు ఇంకా వరంగల్, ఖమ్మం జిల్లాలతో పాటు, కడప జిల్లాలోనూ, కరీంనగర్ జిల్లాలోనూ, నల్లగొండ జిల్లాలోనూ వున్నటువంటి మామిడి పంట పూర్తిగా దెబ్బ తినింది. ఎక్కడ కూడా ఇది identify చేసినట్టుగా లేదు. మీద్వారా మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను. ఇది వర్షం డైరెక్టుగా ప్రకాశం జిల్లాలోనూ, కృష్ణా జిల్లాలోనూ డైరెక్టుగా poison అయితే, మా జిల్లాలో వుండే మామిడితోటలకు solw poison గా పనిచేసి flowering అంతా మాడిపోయింది. ఈ రోజు ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు కూడా మామిడిపండ్లు చిత్తూరు జిల్లా నుండి, కడప జిల్లా నుండి, కరీంనగర్ జిల్లా నుండి, ప్రకాశం, నెల్లూరు జిల్లాల నుండి వెళ్తుంటాయి. rains నవంబర్, డిశెంబర్ నెలల్లో వచ్చినందువల్ల flowering లేటుగా వచ్చింది. ఫిబ్రవరి అంటే ఈ మాసంలో వచ్చినప్పటి వర్షం మామిడి పంటకు మంచిదే. ఎందుకంటే మామిడిపండు సైజు పెరగడానికి ఉపయోగపడుతుంది. కాని late flowering అయిన దాని వల్ల పుష్పం వికసించుకోక ముందుగానే ఈ వర్షం పడి వుంటే ఇంత హానీ జరుగేదికాదు. బాగా వికసించుకుని పిందె పడేటప్పుడు, ఈ వర్షం పడినందువల్ల ఈ flowering అంతా మాడిపోయింది. మాడిపోయుంది. రాలిపోవటం వేరు, మాడిపోవటం వేరు. దీనికి ఒక్కొక్క ఎకరానికి తక్కువైతే కూడా రెండు వేల రూపాయల వరకు కెమికల్స్ (Pesticides) ను ఉపయోగించడం జరిగింది. ఈ పంటకు ఇప్పటివరకు ఎకరాకు ఐదు వేల రూపాయలు ఖర్చు అయ్యింటుందనేది మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. పోతే ఇప్పుడు మామిడి

చెట్టుకు బంక కారు తున్నది. ఎక్కడి flowering మాడిపోయిందో అక్కడి నుండి బంక కారుతున్నది. దానిని కంట్రోలు చేయడానికి మళ్లీ మందులు కొట్టాల్సి వస్తుంది. ఈ input subsidy వాళ్లకు ఇవ్వడానికి అవకాశం వుందా, తప్పని సరిగా వాళ్లకు ఇవ్వమని మీ ద్వారా వారికి మనవి చేసుకుంటున్నాను. రెండవది ఈ flowering time లో వర్షం పడినా కూడా flowering withstand కావడానికి ఏదైనా technology వుందా. ఆ technology ని ఏమన్న ఈ రైతులకు తీసుకుని వస్తారా. ఈ పంటలకన్నిటికి, ఇప్పుడు కరీంనగర్ జిల్లాకు, కడప జిల్లాకు మంచి లింకు. ఇతర దేశాలకు ఎక్కువగా మామిడిపండ్లు హైదరాబాదు నుండి, చెన్నై నుండి వెళుతూ వుంటాయి. ఈ export చేయడానికి, ఆ టైమ్‌లో పడిన వర్షాల కారణంగా ఎక్కువగా పంట దెబ్బతినడం మూలానా, అవకాశాలు లేకుండా పోయినాయి. మన రాష్ట్రమునుండి, ఇటు వ్యాపారస్తుడు కూడా దెబ్బతిన్నాడు. మనం before last year నుండే తిరుపతి Air Port నుండి కూడా ఈ మామిడిపండ్లను జపాన్ దేశానికి పంపించడం జరిగింది. ఈ సంవత్సరం flowering దెబ్బతిన్న కారణంగా పంట వచ్చే అవకాశం లేదు. మామిడిపంటతోపాటు, తమలపాకు పంట కూడా దెబ్బతినింది. ముఖ్యంగా కడప జిల్లా, కోడూరు, రాజంపేట ఏరియాలో, ఈ రెండు పంటలకు సంబంధించిన రైతులను ఆదుకోకపోతే వారికి వేరే గత్యంతరం లేక తోటలకు కొట్టె మందు వాళ్లకే కొట్టాల్సివస్తుంది. మందు అంటే ఇక్కడ పురుగుమందు అధ్యక్షా . కొందరు మందు అంటే నవ్వుకుంటున్నారు. ఒక టెంకాయ పడిపోతే 60,000/- రూపాయలు నష్ట పరిహారం చెల్లించమని ప్రతిపక్షం లో వున్నప్పుడు వారు చెప్పారు. నేను అలా చెప్పడం లేదు. input ఎంతైతే ఖర్చు పెట్టారో, ఎరువులకు, పురుగుమందులకు ఎంతెంత ఖర్చు పెట్టారో, ఆ ఖర్చు నైనా సరే ప్రభుత్వం ద్వారా ఆ రైతులకు చెల్లించి వారిని ఈ ఆపదలో ఆదుకోవాలని చెప్పేసి మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

డాక్టర్ యం .వి.రావు : అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతున్నాను. చాలా విచారకరమైనటువంటి విషయమేమంటే అకాల వర్షాలు వచ్చి మన రైతులకు చాలా నష్టాలు జరిగినాయి. మన ఆంధ్ర రాష్ట్రం ఎన్నో పంటలన్నిటికి నెంబరు 1 position లో వున్నది. మన జానారెడ్డి గారు గతంలో వ్యవసాయశాఖ మంత్రిగా వున్నప్పుడు మేము క్రొత్త పంటలను introduce చేశాము. అప్పుడు, ఇప్పుడు అంధ్ర ప్రదేశ్ భారత దేశంలో నెంబరు 1 అయ్యింది శనగపంటలో. వీళ్లందరికి నష్టం కల్గిందంటే, పంటకు నష్టపరిహారాల నిమిత్తం insurance చేయనిమూలానా అని గౌరవ సభ్యులు చెప్పారు. కానీ, ఇప్పుడు ఈ calamity ని ఒక opportunity క్రిందకు ఎట్లా convert చేసుకోగలమనేదానిగురించి కూడా మనం ఆలోచించాలి. ఎందుకంటే నష్టం జరిగింది. జరిగిన దానికి మనం ఇప్పుడు ఏమి చేయలేము. except compensation ఇవ్వడం తప్ప. కాని ఇప్పుడు రైతులకు ఏదైనా alternative పంటలు తక్కువ కాలంలో వచ్చేవి ఏమైనా వున్నాయా, రెండు, మూడు నెలల్లో పండే పంటలనేవి చూడాలి. దాని కోసం వెంటనే ఒక Agricultural team, University నుంచి గాని, Central Government IEAR నుండి గాని వెంటనే పంపి ఆ technical guidance వెంటనే ఇప్పించాలని, ఆ విత్తనాలు సరఫరా చేయించాలని నేను వారిని కోరుతున్నాను. రెండవది pesticides usage లో మన వ్యవసాయ శాఖ మంత్రి గారుచెప్పినట్లు విచక్షణ లేకుండా మన ఆంధ్ర ప్రదేశ్ రైతులు చాలా ఎక్కువగా వాడుతున్నారు . మామిడిపండ్ల పంట దిగుబడి భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ నెంబరు 1. ఈ పంటను ఎగుమతి చేయవల్సిన అవకాశం చాలా వుంది, కాని చాలా దేశాలు ఈ అధిక pesticides residues వల్ల మన మామిడిపండ్లను

తీసుకోవడం లేదు. ఊరికే blind గా pesticides వాడితే చాల నష్టం అవుతుంది. నేను Indian Institute of Horticulture Research నుండి ఒక expert team ను మామిడిపంట గురించి పిలిపిద్దాము. వాళ్లందరూ రాష్ట్రంలో తిరిగి పోయిన మామిడి పూత మరల తిరిగి రావడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి సలహాలు ఇస్తారు. శ్రీ పాలడుగు వెంకటరావు గారు మొన్న ఈ సమస్య గురించి నాకు చెప్పారు. కొబ్బరి తోటలు నూజివీడు తాలుకాలోనూ బాగా దెబ్బతిన్నాయి, కొబ్బరి పువ్వు కుళ్లి పోతున్నది, మాకు ఏమి తెలియడం లేదంటే వెంటనే CPERI డైరెక్టరు గారితో మాట్లాడడం జరిగింది. కేరళలో వున్న మా Institute నుండి, వారు, మీరు ఎప్పుడు పంపమంటే అప్పుడు పంపుతామని, టీము రెడీగా వుందని తెలిపారు. అంటే technical teams వచ్చి కొంచెం సలహాలు ఇస్తు వుంటే మనం కొంచెం మన పంటలను సరి compensate చేసుకోవడానికి వీలుగా వుంటుంది. మీ నష్టపరిహారాలు, compensation, insurance తరువాత health cover చాలా important. ప్రజలలో ఏమైనా వ్యాధులు రాకుండా వ్యాక్సినేషన్స్ మరియు పశుసంపదను కాపాడుట కూడా చాలా ముఖ్యం. పశు సంపదకు వ్యాక్సినేషన్స్, క్లీన్ డ్రింకింగ్ వాటర్‌కు ఏమైనా alternative arrangements వున్నాయా. ఇటువంటివి constructive sideలలో కూడా మనం వెళ్లవల్సిన అవసరం వుంది కాబట్టి దయచేసి Agriculture, Animal Husbandry, Fisheries Departments వారిని, mango experts ను పిలిపించి వెంటనే రైతులకు సరైన సలహాలు ఇప్పించమని నేను కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు, : అధ్యక్షా, ఇది untimely rains మీద మీరు allow చేసిన ఈ 311 rule క్రింద జరిగిన discussion లో చాలా మంది గౌరవ సభ్యులు వారి ఆవేదన వ్యక్తం చేశారు. వారు అనేక అభిప్రాయాలు వ్యక్తం చేశారు. వీరిలో డాక్టర్ ఆర్ .శ్రీనివాస్‌గారు, అలాగే కృష్ణారెడ్డి గారు, రా ఘవరావు గారు, చెంగల రాయుడు గారు, జి.వి.శేషు గారు, పువ్వాడ నాగేశ్వర రావు గారు, డాక్టర్ యం .వి. రావు గారు, వెంకట రమణ గారు, లక్షణ రావు గారు, సుబ్బా రెడ్డి గారు, బాల సుబ్రమణ్యం గారు తదితర సభ్యులు వారు అనేకమైనటువంటి అభిప్రాయాలు వ్యక్తం చేశారు. నేడు జరిగినటువంటి నష్టం, రైతుల పట్ల వారు చేసిన ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకున్నదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ప్రపంచంలో ఎక్కడ ఇలాంటి calamities జరిగినా మనకు క నిపిస్తుంది ఏమిటంటే అక్కడ వున్నటు వంటి ప్రభుత్వాలు గాని, వివిధ సంస్థలుగాని, నష్టాన్ని పూర్తిగా compensate చేసినటువంటి సందర్భాలు లేవు. ఇంతకు ముందు వున్న రాష్ట్ర ప్రభుత్వాలు గాని లేవు. ఇది దురదృష్టం. నిజానికి ఇందులో రైతులకు సంబంధించి జరిగిన నష్టం అయితే మరీ ఇబ్బందిగా వుంది. అప్పులు చేసినటువంటి వారు మళ్లీ కోలుకోలేని పరిస్థితి వుంది.

మ.1.10

ప్రకాశం జిల్లాకు వెళ్లినపుడు, సభ్యులు కూడా చెప్పారు, కొంతమంది రైతులు ఈ సీజనులో 100 ఎకరాలు కూడా లీజుకు తీసుకుని ఎకరానికి రూ.6,000 నుంచి రూ.10,000 చెల్లించి ఎకరానికి రూ.10,000 పెట్టుబడి పెట్టి, బెంగాల్‌గ్రామ్ వంటి షార్టు డ్యూరేషన్ పంటలు వేసిన పరిస్థితి వుంది. నేను వెళ్లిన ఒక గ్రామంలో 100 ఎకరాలను లీజుకు తీసుకుని, వ్యవసాయం చేసే కుటుంబాలు 10కి మించి ఉన్నాయి. సభ్యులు చెప్పినట్లు అటువంటి కుటుంబాల వారు ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడతారో నని సభ్యులు చెప్పినపుడు నాకు చాల బాధ కలిగింది. ఈ సభ ద్వారా రైతాంగానికి విజ్ఞప్తి చేసేది ఏమిటంటే ముందు ధైర్యంగా వుండాలని కోరుతున్నాను. కొందరు రైతుల పరిస్థితి అగమ్యగోచ

రంగా వుందని సభ్యులు, అక్కడ వున్న పెద్దలు వ్యక్తం చేసినపుడు చాల బాధ కలిగింది. గతానికి, ఇప్ప టికి తేడా స్పష్టంగా కనిపిస్తోంది. కమర్షియల్ క్రాప్స్ మీద పెట్టిన పెట్టుబడి విపరీతంగా వుంది. పూర్వం మాదిరి కొద్ది పెట్టుబడి పెట్టే పరిస్థితి లేదు. ఇలాంటి సందర్భాలలో పెట్టుబడి చాలా పెట్టిన పుడు నష్టం కూడా చాలా పెద్దగా వుంటోంది. ఇటువంటి అభిప్రాయాలతో సంపూర్ణంగా ఏకీభవిస్తు న్నాను. ప్రభుత్వం ఏ మేరకు చేయగలదో, what best ఏమి చేయగలమన్నది మీ అభిప్రాయాలను పరిగణన లోకి తీసుకుని చేయడం జరుగుతుంది. ఇమీడియెట్‌గా ఇచ్చే రిలీఫ్‌ని, రెస్క్యూ ఆపరేషన్‌ని ఇట్లాంటి హెచ్చరికలను డిసాస్టర్ మేనేజ్‌మెంటు చూస్తుంది. దాని తర్వాత జరిగిన యాక్టివిటీస్‌లో సంబంధిత డిపార్టుమెంట్సు పార్టిసిపేట్ చేస్తాయి. డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్, ఆర్ అండ్ బి, ఇరిగే షన్ వాళ్లు చూసుకుంటారు. నేను ఈ సంఘటన జరిగినపుడు సిస్టమేటిక్‌గా హెచ్చరికలు చేయడం జరిగింది. ఇటువంటి సందర్భాలలో తప్పించుకోడానికి అవకాశం లేదు. ఇతర డ్యామేజీల కంటే వ్యవ సాయానికి ఎక్కువ డ్యామేజి జరిగింది. మెడికల్ టీమ్సు ఫార్మ్ చేశాము. చనిపోయిన కుటుంబాల వారికి అసిస్టెన్సు ఇస్తున్నాము.

వ్యవసాయానికి సంబంధించి ఒక ఇబ్బంది స్పష్టంగా కనిపిస్తోంది. సభ్యులు కూడా ఇపుడు ఒకరు చెప్పారు. భూమి ఒకరి పేరు మీద ఉంటుంది. సాగు, కౌలు చేసేది వేరొకరు. కేవలం ఈ పంటకు మాత్రమే సందర్భం కూడా ఉంటుంది. లాస్ట్ టైం కూడా ఇటువంటి ప్రమాదం వచ్చింది. మన రాష్ట్రంలో వున్న చట్టాల ప్రభావం వల్ల రైతు సాగు నమోదు చేయడానికి ఇష్టపడటం లేదు. నమోదు చేసుకోనంటే కౌలు తొలగించే పరిస్థితి. గ్రామీణ ప్రాంతాలలో వుండే లక్షలాది ఎకరాల భూమి నమోదు చేసుకోకుండా వుండే సంప్రదాయం వుంది. ప్రభుత్వం ఏం చేస్తుంది? ప్రభుత్వం కఠినంగా చేస్తామని అంటే సాగు చేసుకోడానికి భూమి లేకుండా వుండే పరిస్థితి. అందుచేత చూసీ చూడనట్లు ఈ కార్యక్రమం ఈ రాష్ట్రంలో కొన్ని దశాబ్దాలుగా సాగుతోంది. కౌలుదారీ చట్టం కొంత ప్రొటెక్టు చేసే అవకాశం వున్నప్పటికీ తీరా ఇప్పుడు రిలీఫ్ అందించవలసి వచ్చినపుడు పెద్ద సమస్యగా మారింది. ఎవ రికి ఇవ్వాలి? క్రింది స్థాయిలో ఎలవ్ చేస్తే సవ్యంగా జరుగుతాయా? బాల సుబ్రహ్మణ్యం గారు చెప్పారనుకుంటా, ఈ సందర్భం వచ్చినపుడు ఇబ్బంది వుంది. రిలీఫ్‌ను ఒరిజినల్ ఓనర్‌కు ఇస్తే నిజా నికి నష్టపోయింది ఆయన కాదు. ముఖ్యమంత్రి గారు కూడ చాలా డీటెయిల్డుగా స్టడీ చేశారు. దీనికి అవకాశం, మార్గం వుందేమో చూడమని, ఉన్నతాధికారులకు చెప్పారు. అలాగే ఇన్సూరెన్సు కూడా చాలా ముఖ్యమయినది. ఇన్సూరెన్సుకి ప్రాక్టికల్ ప్రాబ్లెమ్సు ఎలా వస్తున్నాయంటే కొంతమంది ఫైనాన్సు తీసుకుని, వేసిన పంట కాకుండా వేరే పంట మీద తీసుకుంటున్నారు. వేసిన పంట మీద అధిక మొత్తం అప్పు తీసుకోవాలనే ఆతృతతో వేరే పంటను నమోదు చేయించి, అప్పు తీసుకున్నారు. ఇన్సూరెన్సు సంస్థలు దీనిని ఏ మేరకు ఆమోదిస్తాయో చూడాలి. దేశంలో ఇంకో మాట కూడా వినిపి స్తోంది. రైతులు పంటను నష్టపోయినపుడు ఆ నష్టాన్ని ఆదుకునే పరిస్థితిలో ఇన్సూరెన్సు కంపెనీలు లేవని ఒక డిబేటు నడుస్తోంది చాలా కాలంగా. దీనిని మార్చాలని, గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవా లని, మండలాన్ని జిల్లాని కాదని. ఆ నేపథ్యంలోనే కొన్ని మార్పులు వచ్చాయి. మన రాష్ట్రంలో 5 జిల్లా లలో 2000 వ సంవత్సరంలో ఖరీఫ్ విషయంలో పట్టుపట్టడం వల్ల ప్రకాశం, కడప, అనంతపురం, మహబూబునగర్, కరీంనగర్ జిల్లాలలో గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని కొన్ని పంటలకు చెల్లించడం జరిగింది, చూద్దామని. రెడ్‌గ్రామ్ ప్రకాశం జిల్లాలో, గ్రౌండ్‌నట్ కడపలోను, అనంతపురంలోను, కేరట్ మహబూబునగరు జిల్లాలో, మెయిజ్ కరీంనగరులో చేయడం జరిగింది. అలాగే 2006 లో మరొక 5

జిల్లాలు ఉభయగోదావరి జిల్లాలో ప్యాడీ, కర్నూలులో గ్రౌండ్‌నట్, మెదక్‌లో మెయిజ్, విజయనగరంలో ప్యాడీ చేయించడం జరిగింది. ఈ సంవత్సరం 2008 లో విలేజ్ స్కీమును అన్ని జిల్లాలలో ఇంప్లి మెంటు చేయాలనే డెసిషన్‌ను తీసుకోవడం జరిగింది. దీనికి పెద్ద ఎత్తున కృషి చేస్తున్నాము. చాలా కాలంగా యాజిటేట్ చేస్తున్న రైతులకు దీని వల్ల కొంత ప్రయోజనం జరగవచ్చు. మండలాన్ని యూని ట్‌గా తీసుకోవడం వల్ల చాలా ప్రాంతాలు రావడం లేదని రైతు సంఘాలు ఇన్సూరెన్సు చేసుకోడానికి కూడా ఇష్టపడటం లేదు. ప్రీమియం చెల్లించిన తర్వాత నష్టపరిహారం రావడం లేదని అంటున్నారు. అ సమస్య దీనితో పరిష్కారం అవుతుందని అనుకుంటున్నాము. ఇది భవిష్యత్తుకు సంబంధించినది. ప్రకాశం జిల్లాకు సంబంధించి బెంగాల్ గ్రామ్‌కు ఈసారి ఇది కవర్ అయింది. అందువల్ల ముఖ్య మంత్రి గారు ఇన్సూరెన్సు కంపెనీలతో, ఉన్నతాధికారులతో సమావేశం పెట్టారు. లిబరల్‌గా చేయగలి గిందంతా చేయడానికి వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

రెండవది, డిస్‌కలర్డ్ కొనాలని ఒక ప్రతిపాదన వచ్చింది. ఇప్పటికే ఎఫ్‌సిఐకి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అధికారులు ఆ ప్రాంతాలు తిరుగుతున్నారు. ఏ మేరకు డిస్‌కలర్ అయింది, ఏ మేరకు ఎగ్జంప్షన్ ఇవ్వాలనే దాని మీద చర్చలు జరుగుతున్నాయి. రంగుపోయిన ధాన్యాన్ని కూడా కొనుక్కునే అవకాశం వస్తుంది. నేఫెడ్‌ని ఇంటర్‌వీన్ కావాలని కోరుతున్నాం. దాని ద్వారా మొక్క మొలిచిన సెన గ గింజలను క్వాలిటీ తగ్గిన వాటిని ధర తగ్గించి కొనడానికి ఇప్పటికే వ్యవసాయ శాఖ నెగోసియేషన్సు చేస్తోంది. ప్రిన్సిపల్ సెక్రటరీ గారు ఆ పని లోనే ఉన్నారు. కమిషనరు గారు కూడా చూస్తున్నారు. కొంత రిలీఫ్ వస్తుందని అనుకుంటున్నాము. టొబాకో బోర్డును ఇంటర్‌వీన్ కమ్మని కోరాము. ఉన్నతా ధికారులు వచ్చారు, బోర్డు డిస్‌కషన్ చేస్తోంది. టొబాకోను కొంతవరకూ వాళ్ల నుంచి చేయాలని ఆలో చిస్తున్నాము. డిసాస్టర్స్ మేనేజ్‌మెంటు ఇన్‌పుట్ సబ్సిడీ నష్టపరిహారం ఇచ్చే విషయంలో రాష్ట్రంలోని ప్రజలందరకూ విజ్ఞప్తి చేస్తున్నాను. నష్టపరిహారం ఇచ్చే సందర్భం స్వాతంత్ర్యం వచ్చేక ఎప్పుడూ రాలేదు. మనం ఇస్తున్నది కేవలం ఇన్‌పుట్ సబ్సిడీ. తర్వాతి పంటకు కొంత ప్రోత్సాహాన్ని ఇచ్చి, నిల బెట్టే పరిస్థితి. నిజానికి నష్ట పరిహారం ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని మనవి చేస్తున్నాను. మన దేశంలో ఎలా వుందంటే, ఒక ఆర్థిక సంవత్సరానికి కెలామిటీస్‌ను మేనేజ్ చేసుకోడానికి ఒక ఫిక్స్‌డ్ ఎమౌంటు ఇస్తారు. ఆ ఎమౌంటులోనే మనం మీట్ కావలసి ఉంటుంది. దేశంలో గుజరాత్ తర్వాత అతి పెద్ద సముద్ర తీరం కలిగిన రాష్ట్రం మనది. సుమారు 1070 కిలోమీటర్లు ఉంది. పెద్ద ఎత్తున సైక్లోన్సు వచ్చే పరిస్థితి. వంద సంవత్సరాలు తీసుకుంటే, అందులో 70 నుంచి 80 వరకూ సైక్లో న్సును మన ఫేస్ చేశాము. పైగా వర్షాలు. విపరీతమైన వర్షాలు వల్ల నదులు, వాగులు పొంగే పరిస్థితి. డిసాస్టర్స్ మేనేజ్‌మెంటులో పెద్ద ఎత్తున సహకారం అందించడానికి స్కోపు తక్కువ, గడచిన 60 సంవ త్సరాలు చూసుకుంటే. అందుకే ముఖ్యమంత్రి గారు ప్రధానమంత్రి గారితోను, వ్యవసాయ శాఖా మంత్రి గారితో మాట్లాడటం జరిగింది. కేంద్రంలో హోం మంత్రి గారితో మాట్లాడటం జరిగింది. మనం ఏమి కోరుతున్నామంటే, నోట్‌లో కూడా నేను ఇచ్చాను. ప్యాకేజి ఏదైనా ఇవ్వమని అడుగు తున్నాం. మీతో అంగీకరిస్తున్నాం. ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తే నామినల్ మొత్తం అని మీరన్నారు. నామినల్ కానపుడు పెద్ద మొత్తం ఇవ్వాలంటే, కేంద్ర ప్రభుత్వం ఇంటర్‌వీన్ కావాలి. అందుకే ముఖ్యమంత్రి గారు మాట్లాడేరు. ఢిల్లీ వెళ్లినపుడు కూడా మాట్లాడటం జరిగింది.

మ.1.20

సెంట్రల్ టీమ్‌ని పంపించారు. నెగోషియేట్ చేస్తున్నారు. సెంట్రల్ కాంటింజన్సీ కలామిటీ ఫండ్ నుండి కొంత డబ్బు అడుగుతున్నాము. అది వస్తే రిలీఫ్ వస్తుంది. ఇన్స్యూరెన్స్ కంపెనీలు, ఎఫ్.సి.ఐ., న్యాఫెడ్, పొగాకుబోర్డు వంటి వాటిని ఇంటర్వీన్ కావాలని కోరుతున్నాము. దీని వల్ల మెరుగైన ఫలితాలు వస్తాయి. రెండవది డ్రెయిన్స్‌కి సంబంధించింది. డెల్టా ప్రాంతంలో, ఈస్ట్ వెస్ట్ కృష్ణా గుంటూరు ప్రకాశం ప్రాంతాల్లో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆధునికీకరణ మనం చేయలేదు. ఓగ్ని లో మనకు ఉన్న అనుభవం కూడా అదే. కేవలం 20 ఎమ్.ఎమ్. వర్షం పడితే కూడా డిశ్చార్జ్ చేసే కెపాసిటీ లేదు. వంద శాతం వర్షపాతం పడితే డిస్‌ఛార్జ్ చేసే కెపాసిటీ లేదు. ఒకవేళ ఆటుపోట్లు హై టైడ్, లో టైడ్‌ల ప్రభావం రిసీడ్ అయ్యేదానిమీద కూడా నష్టపోయాము. వర్షం పడే దాని కంటేనూ, స్టాగినేషన్ వల్ల ఇబ్బందులు వస్తున్నాయి. ముఖ్యమంత్రి గారు పెద్దఎత్తున ఐదు కోట్ల రూపాయలు ప్రకటించడం జరిగింది. చాలా మంది అపహాస్యం చేశారు. ఏమిటి, ముఖ్యమంత్రిగారు ఎక్కడకి వెళితే అక్కడ ఇలా ప్రకటించేస్తున్నారు, ఇవి జరిగేవేనా అన్నారు. నేను టెండర్లు పిలిచి చేశాను. మా ప్రాంతములో గోదావరి కరకట్లకు అలాగే అనౌన్స్ చేసినప్పుడు, ముఖ్యమంత్రి గారు వచ్చారు. దీని వల్ల ప్రయోజనం ఏమిటని అన్నారు. ఆయన తీసుకొన్న డెసిషన్ వల్ల గోదావరి, వంశధార, నాగావళిలపై సుమారు రు. 310 కోట్లు, నాగావళి వంశధారలపై, రూ.700 కోట్లు గోదావరి కరకట్లు సాంక్షన్ చేసి, టెండర్లు పిలిచి పనులు జరుగుతున్న కార్యక్రమాలు తీసుకొన్నారు. ఒకవైపు శాశ్వతంగానే చేస్తూ, ఈ సంస్థల తాలుగా ప్రయత్నాలు, మెరుగైనప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎవరికి ఎంత ఇవ్వాలి, కేంద్ర ప్రభుత్వం డెసిషన్ వచ్చిన తరువాత ఇన్‌పుట్ సబ్సిడీతో కలిపి ఇవ్వగలమా, లేక ఇన్‌పుట్ సబ్సిడీ మాత్రమే ఇవ్వగలమా, ఇన్‌పుట్ సబ్సిడీ కూడా దేశమంతా రెండు సార్లు ఈ ప్రభుత్వ హయాంలో 25% చొప్పున ఇన్‌క్రీజ్ చేయడం జరిగింది. ఇన్‌పుట్ సబ్సిడీ ప్రతి పంటకు తీసుకొంటే, మన ముఖ్యమంత్రిగారు 20% ఇన్‌క్రీజ్ చేశారు. ఇతర రాష్ట్రాల కంటే సిఆర్‌ఎఫ్ నార్మ్స్‌కి అదనంగా కలిపిన రాష్ట్రం మనది అని తెలియజేస్తున్నాను. అయినప్పటికి రైతులు ఒడ్డున పడతారని అనుకోవడం లేదు. ప్రభుత్వం కూడా నమ్మడం లేదు. నష్టపరిహారం చెల్లించడం ఎక్కడా లేదు. ప్రభుత్వానికి సాధ్యం కాదు కూడా. కూలీలకు పని లేదని వారు చెప్పారు. అది ఇన్‌డైరెక్టుగా నష్టమే. అది లెక్కిస్తే చాలా పెద్దగా ఉంటుంది. అటువంటి కూలీలకు ఇప్పుడు ఒక పథకం ఉంది. వారికి కూలీ దొరుకుతోంది. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. క్రింద టేకప్ చెయడం జరుగుతోంది. ఫైనాన్స్ మినిస్టర్ గారు కూడా ఆ ప్రాంతాలకు వెళ్లారు. వెంకటరమణ గారు, సుబ్బారెడ్డి గారు కొన్ని ప్రాంతాలకు సంబంధించి ప్రస్తావించారు. జిల్లా కలెక్టర్స్‌కి సంబంధించి ప్రాధమిక నివేదికలు వచ్చాయి. ఇంకా ఫైనల్ నివేదికలు రావాలి. మీ మీ ప్రాంతంలోని జిల్లా కలక్టర్స్‌ని ప్రభుత్వం కోరుతుంది. మీరు కూడా ఉన్నాయో లేవో చెక్ చెయండి. ఒక ప్రాంతాన్ని విడిచి పెట్టి చేయాలని అనుకోవడం లేదు. అందరు రైతులకు అందించడానికి డీటేల్డ్ ఎన్యుమరేషన్ చేయాలని ఆదేశించడం జరిగింది. జిల్లాల నుండి వచ్చిన నివేదికల ప్రకారం, స్కూల్స్‌కి సంబంధించి ఎక్కడా నివేదికలు రాలేదు. డ్యామేజ్ అయినట్లు వస్తే దానికి వేరే డిపార్ట్‌మెంట్ ఉంది. టేకప్ చేయవచ్చు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మామిడి పూత రాలిపోకుండా టెక్నాలజీ ఉందన్న దాని గురించి చెప్పారు. అవి నాకు సంబంధించిన విషయాలు కావు. వ్యవసాయశాఖ మంత్రి గార్కి సంబంధించినవి. అటువంటి టెక్నాలజీ అవేలబుల్‌గా లేదని కొందరు అంటున్నారు. అదేదైనా ఉంటే అడాప్ట్ చెసుకోడానికి అభ్యంతరం ఉండదు. మీరన్నట్లు మెడికల్ టీమ్స్ పంపించాము. దీని

తరువాత వచ్చిన పరిణామాలకు సంబంధించి అలర్ట్‌గా ఆఫీసర్స్‌ని పట్టించడం జరిగింది. అన్ని రకాల జాగ్రత్తలు ఆయా శాఖలు తీసుకొంటున్నాయి. భయపడాల్సిన అవసరం లేదని మనవి చేస్తున్నాను.

ప్రతి రైతుకి ఏమి ఇస్తామనేది వెంటనే నిర్ణయించవద్దని అనుకొంటున్నాము. కేంద్ర ప్రభుత్వం తాలూక ప్రతిస్పందన చూసిన తరువాత, మన ప్రభుత్వం ఇచ్చేది ఎలాగూ ఉంటుంది. సి.ఆర్.ఎఫ్., ఇన్‌పుట్ సబ్సిడీ ఎలాగూ ఉంది. అది కాకుండా అదనంగా ఇవ్వడానికి ఏమాత్రం అవకాశం ఉందో చూద్దాము. గత సంవత్సరం కంటే, ముందు, గత సంవత్సరం వచ్చిన కలామటీస్ రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తున్న సి.ఆర్.ఎఫ్. అదనముగానే ప్రభుత్వం జోడించి ఇవ్వాల్సి వస్తుంది. ఈ రాష్ట్రానికి కేటాయించిన సిఆర్ఎఫ్ ఫండ్ ఇప్పటికే మైనస్ బ్యాలెన్స్‌లో ఉంది. అయినా ప్రభుత్వం దీనిని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి పెట్టాల్సిన అంత డబ్బు సిఆర్ఎఫ్ నార్మ్స్ ప్రకారంగా ఇవ్వాల్సి వస్తుంది. కేంద్ర ప్రభుత్వ అభిప్రాయం తెలుసుకొన్న తరువాత సమగ్రంగా చేయడానికి ప్రయత్నం చేస్తాము. గౌరవ సభ్యులందరూ వ్యక్తం చేసిన అభిప్రాయాలు, ప్రభుత్వం తీసుకోవాల్సిన అన్ని అంశాలు, మేలు చేయాల్సిన అంశాలపై బాధ్యతతో శ్రద్ధ వహించి పరిశీలిస్తుందని తెలియజేస్తున్నాను.

శ్రీ డి. రామిరెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెప్పారు. చాల సంతోషం. ఇటుకబట్టిలకు సంబంధించిన ప్రస్తావన రాలేదు. వారి పిల్లలకు సంబంధించిన అంశం కూడా ప్రస్తావనకు రాలేదు. ఇటీవల కొన్ని గ్రామాలను చూసివచ్చినప్పుడు, ఇది రాజకీయాల సీజను కాబట్టి, ఎన్యుమరేషన్ ఏమి జరుగుతోందో, ఎవరిని ఎన్యుమరేట్ చేస్తున్నారో, ఎవర్ని వదిలిపెడుతున్నారో అంతా గందరగోళమయ్యే పరిస్థితి ఉంది. ట్రాన్స్‌పరెంట్‌గా ఏ గ్రామంలో ఎవరు నష్టపోయారన్న జాబితాలను పంచాయితీ బోర్డులో పెడతారా? ఇది రాజకీయం చేసి కాంగ్రెస్ వారే ఎక్కువగా తీసుకొన్నారని, తెలుగుదేశం వారు ఎక్కువగా తీసుకొన్నారని చాలా రాజకీయాలు జరుగుతాయి.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఇంకా చాలా బిజినెస్ ఉంది. ఇది ఇక్కడితో కంక్లూడ్ చేస్తే బాగుంటుంది.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా ఇటుక బట్టీల గురించి చెప్పారు. దాన్ని వెరిఫై చేస్తాము. మా సి.ఆర్.ఎఫ్. కమ్యునికేషన్ లిస్ట్‌లొ ఉందా, లేదా చూసి పరిశీలించడం జరుగుతుంది. బాతు పిల్లల గురించి అన్నారు. అది ఉంటే ఉండవచ్చు. కోళ్లు బాతులు వంటివి ఉంటే అవి పరిశీలిస్తాము. రూ. 500లే కాబట్టి పెద్ద భారమేమీ కాదు.

(అంతరాయం)

ముఖ్యమంత్రి గారి నోటీస్‌లో ఉంది. ఉన్నత స్థాయి అధికారులతో ఈ విషయం చర్చకు వచ్చింది. రెమెడి ఆలోచించమని చెప్పారు. జాబితాల గురించి అడిగారు. ఇది ట్రాన్స్‌పరెంట్‌గా చేయాల్సిన అవసరం ఉంది. జిల్లా కలెక్టర్స్‌కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎన్యుమరేషన్‌లో జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పాము. మళ్లీ అదేశాలు ఇస్తాము. గ్రామ పంచాయితీలకు ఇవి ఇవ్వడంలో ఎటువంటి అభ్యంతరం లేదు. ఇవి అందుబాటులొ ఉండేట్లు చేస్తాము.

శ్రీ ఎన్. రాజలింగం : అధ్యక్ష, 16వతేదీన పాపికొండలకు.....

మిస్టర్ ఛైర్మన్ : ఇప్పుడు సమయం మ. 1.30 ని.లు స్పెషల్ మెన్షన్ ఇప్పుడా. ఎప్పుడు ఏదివడితే అది మాట్లాడతారా.

గవర్నరు ప్రసంగంపై చర్చ

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, అత్యంత ప్రతిష్టాత్మకమైన రాష్ట్ర ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్‌గారు చేసిన ప్రసంగంపై నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్ర గవర్నర్ ప్రసంగంపైన, గౌరవ అధికార పక్ష సభ్యులు చేసిన ప్రసంగాన్ని బట్టి చూస్తే, ఈ రాష్ట్రం సకల సిరి సంపదలతో, శాంతి సౌభాగ్యాలతో, సస్యశ్యామలంగా ఉంది. ఏ మాత్రం చీకు చింత లేకుండా, అనందంగా ఉందని వారు చెప్పడం జరిగింది. వాస్తవంగా పరిశీలిస్తే, కొన్ని విషయాలు స్పష్టంగా, నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా చెపితే, ఆ వాస్తవాలకు విరుద్ధంగా ఉంది. యధార్ధ పరిస్థితికి తేడాగా ఉంది. కలకు, నిజానికి ఉన్నంత తేడా ఉందని తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు, చెప్పిన అసత్యం చప్పుకోకుండా, ఇచ్చిన వాగ్దానం ఇవ్వకుండా, అనేక రకాలైన తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మోసగించింది.

మ. 1.30

ప్రజలను మోసపుచ్చి, మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చి 4 సంవత్సరాలు అయింది. ఈ 4 సంవత్సరాలలో ఈ రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా వ్యవహారాలు చూస్తూ ఉంటే ఈ ప్రభుత్వం ఉత్తుత్తి మాటల ప్రభుత్వమే గాని, వాగ్దానాల ప్రభుత్వమే గాని, హామీల ప్రభుత్వమే గాని ఏ మాత్రం చేతల ప్రభుత్వం కాదని చెప్పి స్పష్టం అవుతున్నది అధ్యక్షా.

( శ్రీమతి సిహెచ్. గంగా భవాని నుంచి అంతరాయం )

అమ్మా మళ్లా ముఖ్యమంత్రి గారు చూస్తారు. మీరు గంటసేపు మాట్లాడారు. నా అభిప్రాయాన్ని చెప్పే నా అవకాశాన్ని, నా హక్కును కాపాడండి.

( శ్రీమతి సిహెచ్. గంగా భవాని నుండి అంతరాయం )

నిజాలను చెప్పడాన్ని మీరు కాలరాయకండి. నిజాలే చెబుతాను తల్లీ . ఒక్కటి కూడా అబద్దం చెప్పను. చెప్పవలసిన అవసరం నాకు లేదు. నా తప్పు ఉంటే దానిని ఖండించండి. మంత్రులు ఉన్నారు. ముఖ్యమంత్రి ఉన్నారు. ప్రభుత్వం మీ చేతిలో ఉంది. మీ భావాలు మీరు స్వేచ్ఛగా వెల్లడించండి.

(అంతరాయం )

శ్రీమతి సిహెచ్. గంగా భవాని: మీ మనస్సాక్షి ఒప్పుకుంటుందా?

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, ఒక సామెత ఉందండీ. ఏరు దాటే వరకూ బోటు మల్లప్ప. ఏరు దాటిన తర్వాత బోడి మల్లప్ప అన్న సామెతలా, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఒక విధంగా వ్యవహరించింది. ఎన్నికల తర్వాత మరో ఒక విధంగా వ్యవహరించింది అని తెలియజేస్తున్నాను. మామూలుగా భారతంలో 18 పర్వాలుంటాయి అధ్యక్షా. కానీ ఈ రాష్ట్రానికి అవి పనికి రాలేదు.

(అంతరాయం )

అధ్యక్షా, మేం ప్రతిపక్షంలో ఉన్నాము. రాష్ట్రంలో వాళ్లకూ మాకు 4 శాతం ఓట్లు మాత్రమే తక్కువ. వాళ్లకు ఇచ్చే టైంలో మాకు 4 శాతం తగ్గించి టైం ఇవ్వండి అధ్యక్షా. మా తట్టు మాట్లాడటానికి తక్కువ మంది ఉన్నారు. మా భావాలూ, అభిప్రాయాలను వెల్లడించడానికి అవకాశం ఇవ్వాలి అధ్యక్షా. నేను ఈ ప్రభుత్వం వైఫల్యాలూ, అవినీతిని గురించి చెప్పాలంటే 36 పర్వాలూ చాలావు అధ్యక్షా. కాకపోతే తమరు ఇచ్చిన సమయాన్ని ఎక్కువ తీసుకోకుండా ముక్కాలు గంటలో అన్ని విషయాలూ స్పష్టంగా చెప్పదలచుకున్నాను.

ముందుగా బిసి సంక్షేమాన్ని గురించి మాట్లాడుతాను అధ్యక్షా. సంక్షేమం అన్నది, ఆర్థికంగా, సమాజికంగా, రాజకియంగా, విద్యా, వైద్య పరంగా పూర్తిగా అన్ని రంగాలలో పూర్తిగా నిర్లక్ష్యం చేయబడింది. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఎస్సి, ఎస్టి, బి.సి, మహిళలు అందరి సంక్షేమాన్ని పూర్తిగా ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. 2007-08 సంవత్సరాలలో ఈ రాష్ట్ర వార్షిక బడ్జెటు రూ. 81 వేల కోట్లు అయితే, మొత్తం ఈ రాష్ట్రంలో ఉంటున్న 24 శాతం అన్ని వర్గాల వారికి 3 వేల 96 కోట్లు మాత్రమే కేటాయించారు . అంటే మొత్తం బడ్జెటులో 3. 82 శాతం మాత్రమే. 2008-09 తోపోలిస్తే, రూ. 3 వేల 982 కోట్లు అంటే దాదాపు 3.39 శాతం .......

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఇది ,గవర్నరు గారు చెప్పిన బడ్జెటు ప్రసంగానికి దన్యవాదాలు తెలిపే ప్రసంగమా లేక గవర్నరు గారికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమమా? ఎందుకంటే ఈ అంకెలు వింటూ వుంటే నాకు కొంత కన్ఫ్యూజన్గా ఉంది.

( ట్రెజరీ బెంచ్ల నుంచి అంతరాయం )

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, అందరికీ అర్థమయ్యే రీతిలో, చక్కగా , ప్రజా రంజకంగా, జనరంజకంగా, అందరికీ తెలిసే విధంగా చెబుతాం, ఓపిక పట్టండి. గత 3 బడ్జెట్సులో సాంఘిక సంక్షేమ శాఖకు రూ. 1114 కోట్లు, గిరిజన సంక్షేమ శాఖకు 5 వేల 545 కోట్లు కేటాయించారు. అంటే , దీని మూలంగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి పేదలకు సహాయం చేయాలనే ఉద్దేశ్యంగాని, ఆలోచన గాని, తపనకానీ, లక్ష్యం కానీ, అభిప్రాయం కానీ, టార్గెట్ కానీ ఏ కోశానా కనపడటం లేదు అని తెలుస్తోంది అధ్యక్షా.

( అంతరాయం )

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : అధ్యక్షా, వారు టీచరుగా పనిచేశారు. వారికి చాలా భాషా పరిజ్ఞానం ఉంది. ఒక పదాన్ని 5 సార్లు చెబుతున్నారు. అలా చేస్తే వారికి ఇచ్చిన సమయమే వృధా అవుతుందని, వారికి సమయం సరిపోదని చెబుతున్నామండీ.

మిష్టర్ ఛైర్మన్ : మీ ఇంట్రస్ట్కే చెబుతున్నారు.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, గతంలో కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ ధన బలమో, ఏ కుల బలమో, ఏ కండ బలమో ఉన్న అగ్రకులాల వారు అధికార పదవి అనుభవించారు. ఆంధ్రుల ఆత్మబలాన్ని , ఆత్మ గౌరవాన్ని, ఆత్మ విశ్వాసాన్ని, ఆత్మాభిమానాన్ని యావద్భారత దేశానికి చాటి చెప్పిన మానవతా వాది మా నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు (అంతరాయం) కుల మత, వర్గ, వర్ణ వివక్షత, విచక్షణ లేకుండా, ఎస్సి, ఎస్టి, బిసి, మైనారటీలు

అన్ని వర్గాల వారూ, ఎంపిటిసిల నుంచి ముఖ్యమంత్రి వరకూ అన్ని విధాలుగా అనుభవిస్తున్నారంటే, ఒక స్ఫూర్తిని, ఒక అవగాహనను, ఒక ఆలోచనను కలుగజేసిన ఘనత యావద్భారత దేశంలోనూ ఒక్క తెలుగు దేశం పార్టీకే చెందుతుందని ఈ సభా ముఖంగా నేను మనవి చేస్తున్నాను అధ్యక్షా.

(అంతరాయం )

మిష్టర్ ఛైర్మన్ : మీకు సబ్జెక్టు లేదు. ఏమీ లేదు. అందరూ మాట్లాడేశారు.

(అంతరాయం )

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, దయచేసి సభను ఆర్డరులో ఉంచండి. 2005-06 యొక్క రికార్డులో 6 లక్షల 25 వేల మంది విద్యార్థులకు దాదాపు రూ. 210 కోట్ల స్కాలర్‌షిప్స్ ఇవ్వలేదు. అక్కడ విద్యార్థులు ఫీజులు కట్టలేక అర్థాంతరంగా మధ్యలో చదువులు ఆపుకున్నారు. కొంత మంది ఆస్తులు అమ్ముకుని ఫీజులు కట్టుకున్నారు. కొందరు రాత్రిళ్లు రిక్షాలు తొక్కి ఫీజులు కట్టుకున్నారు. ఈ ముఖ్యమంత్రి గారు అందరికీ స్కాలర్‌షిప్స్ ఇస్తామని చెప్పారు. కానీ 4 ఏళ్లయినా ఇవ్వలేదు. కనీసం వచ్చే సంవత్సరం అయినా ఇవ్వాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాము.

CHAIRMAN : Now, the House is adjourned to meet again at 10-00 AM tomorrow.

**(The House then adjourned at 1-37 PM to meet again at 10.00 am on Wednesday, the 20th of February, 2008)**

- - - - -